శ్రీమత్పరదేవతాయై నమః.

# గుంటూరిసీమ, ఉత్తరరంగము.

ఇది

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే,

రచింపఁబడి,

బ్రహ్మశ్రీ మల్లంపల్లి భైరవమూర్తి గారిచే

స్వకీయమగు

భైరవముద్రాక్షరశాలయందు.

ముద్రింపించి ప్రచురింపఁబడియె.


మొదటికూర్పు, కాపీలు 1000.

వెల రు ~~1—0—0.~~ 1-80

కాపీరైటురిజిష్టర్డు.

1914.

బందరు.



తిరుపతి వేంకటేశ్వరులు,

శతావధానులు.

# ఉపోద్ఘాతము.

చదువరులారా!

విపుల మగుపూర్వరంగపీఠికయు, వేమవరాగ్రహారశతావధానపీఠికయుఁ జదివియున్నమీకుఁ బ్రకృతవివాదమునకు సంబంధించిన సోదరులయుఁ దదభిమానులయుఁ గుకల్పనలు చాలవఱకు బోధించియుండెను. ఈ పత్రికలలోని శ్రీసోదరుల తప్పుడు రిజస్టరుత్తరముకూడఁ బ్రైవేటుగానున్నను బలపఱుచునట్టిదయే, అదియట్లుండె, ఈక్రింది యుత్తరమును దిలకింపుఁడు.

నెకరికల్లుపోష్టు, నర్సారావుపేటతాలూకా 6-12-13, కుంకులగుంట.

...నేను ఏతగుపాటియో కావ్యపరిచితిగలవాడను సుకవిపాదపద్మ విధేయుఁడనమాణవుఁడు...నన్ను నేసహాలాభము నభిలషించియో యేయోగ్యతలేనియోగ్యులలో తమరాశిలోఁ జేర్చికొనుటకు అక్టోబరునెలలోఁ బ్రచురించిన సువర్ణలేఖలో తమ్మును దమయవధానసిందను గూర్చి వ్రాసినయువాచోపన్యాసములో నన్నుదస్కతుదారునిగా జేర్చి "పోర్జరీ"యనియేని చెరవఁ బ్రకటించియున్నారు ఆసాహసచారిత్ర్యములు వారికేతగును నిజముపకు నేనింతవరకు తమపుస్తకములలోని ఫోటోలనుజూచిన భాగ్యవంతుఁడనేకాని తమసాక్షాద్దర్శనము చేసినధన్యుఁడను కాను ఇట్టిస్థితిలో అవధాన మెప్పుడుచూచితినో యీయసత్యవాదియుపన్యాసమెప్పుడు వ్రాసితినో పరమాత్మునకెఱుకయగు, ఈజాల్లపుజ్ఞలు తాము యెఱింగియేయున్నను కాలౌచిత్యమునుబట్టి తమకునేసిట్లనపరాధినని విశదపరచికొనుటయుక్తమని వ్రాసికొంటిని, తమయనుగ్రహపూర్వకప్రజాబు వచ్చువరకు నిరీక్షించుచుందును.

క॥ టక్కరులల్లెడి టక్కులు, టక్కున గ్రహియించునాకడంకయుఁదమకే
చిక్కెను వెంకటకవివర!, యిక్కలికాలంబునం దనేకవిధాలన్.

చిత్తగింపుడు. వఠెం, నృసింహయ్య,

ఇట్టితప్పులు సృష్టిసేయఁగల మహానుభావులు చేతులోఁ గలసోదరులకు నై
రు దీటు గాఁగలరే, పైయుత్తరములవలన వారివక్షమున నుండువారితత్త్వము
నుంత తెలిసియుండును గానఁ దాదృశులు * ప్రల్లవములను నిత్యమును బ్రకటించుచు

(*హితకారిణి చేయు నధికప్రసంగముది జ్ఞాతిప్రము.)

'ఓటిలో వెంకటగిరియా?, తిరుపతికరియా?, 'వెఱ్ఱివెంకటాయ'' నిజము
గా శ్రీతిరుపతి వెంకటేశ్వరుల ప్రజ్ఞావిశేషమూనకుపమింపఁదగినది యొక్క-పేంది
ఐంతే, గంగిరెద్దులయాటలోఁ గోనంకిదాసుఁడు అనువేషధారి అమ్మల్లారా నాదీ
పెండ్లి, అయ్యల్లారా నాదీపెండ్లి, అన్నల్లారా నాదీపెండ్లి, అనికేకలు వేయునట్లుగా మే
ము శతావధానులమని ప్రకటించుకొనుట మిగులఁ బరిహాసపాత్రముగా నున్నది,
''వారిపూర్వక్రియలఁ దెలుపు గుంటూరిసీమపూర్వరంగము... ఉత్తరక్రియల నెఱిఁ
గించు గుంటూరిసీమ, ఉత్తరరంగము, 'వీరిపండాలపుబని నేలచేయవలెను, చిల్ల
కుల అవ్వయశాస్త్రులుఁటే?... మనోరంజనిమీద మామిడికేసు,, . తురకదానవరికి ఈ
తమజ్జిగన్నట్లు, అవ్వయ్యశాస్త్రులురక తెలుగుకు ,,వెఱ్ఱకవ్యాపా, ...తిరుపతివేంక
టేశ్వర్లమూకంలో యితడోదారింగుదారుడఁ,- వీవాట్లు తినకు ''వేశ్యవిధమున...
తిరునిందలగుటచాలశోచనీయముగానున్నది, నిరోగశిఖామణులవియు...యు...
యుఁ దెబాగడుచుంటిరి... గంగిరెద్దులవాండ్రు...పైన...,యిచ్చిన ఎట్టిబుధయుఁ
డైనను వానిని మహారాజు...అని పొగడుచుండురు, అట్టిమతమునే తమకవలం
బించుట చాలశోచనీయము,, 'ప్రాతలంజలువీరమాతలైరి, ''తిరుపతివేంకటేశ్వరు
లు... వేశ్యమాత కవ్వరూ చెల్లెలోయైన ప్రజ్ఞచేసిరసించుచు... యనుమూలురైన
వారిని బెద్దఁబొగడుచు 'గంజాయిపోతురా, సారాయిపోతురా. బాపనోండ్లందర్లో పె
ద్దోడుకాగలేద,, అనుపాటుపాడుచున్నారు ''ఛీ, ఛీ, యనిపరనింప శోచనీయస్థితి
లోనున్న యధినవసరస్వతిని,, ఆయన (విద్యారిసుబ్బయ్యగారు) తి|| వెం|| ల,నె
క్కించి యన్యోన్యమహిమమ్ములంబూనిచి పావపుబండిదోలుచున్న మహానుభావుఁడు,
అయ్యా! గంగరాజుగారు శ్రీగంగరాజుగారూ, ఓహో! గంగరాజుగారూ??? మరిగిన
కాలుసుమాని పెట్టుకొని 'మీకుఁ దూరనీము,, సలాములు చేయుచున్నాను క|| మస్తాను
నామకుండ...మహామహానుభావుఁడగా'' 'గానిస్వయంపాకివానిసర్వశూన్యశతకము,'
☞ ఇట్టితప్పుమకూఁతలు కుప్పతెప్పలు, ఈన్యాయంపాకివాఁ,, డెవరో

యుక్తాయుక్తజ్ఞానము నకలకు నెట్టి పాటుపడుచున్న 'హితకారిణీ' మనోరంజనుల,యందలి శర్వతప్రియము లగుదబ్బలు నించుదాహరించి ఖండించుటకు మి రేనమ్మతింపరు, లోకులహృదయమునం దని రేఁగెడున నెక్కువ యున్నవో గుం తెల్పుటవలన నావత్రికాద్వయమునకుఁ గొండొక వివేక మబ్బుచున్నని యెంచి దిఙ్మాత్ర మందులకు సాధకములగు నంశములు గొన్ని యుదాహరించెదము.

12th August 13.

(1)...... మఱియు హితకారిణి,మనోరంజని,యీ రెండుపత్రికలు మీా కపయశస్సును కలిగించుటకై కంకణముఁగట్టికొన్నట్లు దోచుచున్నది. జూలైనెలలో వెలువడిన మనోరంజనిలో పత్రికాధిపతిగారు తమ గుంటూరిసీమ గ్రంథమునంతను, విమర్శించుచుని వ్రాసియున్నారు. చూచుకొనెదముగాక "యతో ధర్మస్తతో జయః" చూడఁజూడఁగొండలు

---

యెలుఁగుదురా! స్వయంపాకుల లక్ష్మీనారాయణశాస్త్రికివచ్చినపాట్లివి.

(మనోరంజనిచే యునధికప్రసంగముదిఙ్మాత్రము.)

ఓ తెండుగండికవులారా! జైలులనరయుఁడయ్య, శరణంబునకు దావసై పుఁడయ్య,ఒడలెరుఁగనిసిన మిప్పుడుండఁదగునె, ఛీఛీ!యనివ జ్ఞాతిశయులేనగింపఁగ నేతాపున నటయటన్ననికి నేగకుఁడీ, 'వారు (తిరుపతి వెంకటకవులు) వ్యర్థముగామాపైమిడుకుదురు, నీయింజారులో నాపైజారన్నట్లు వారిపుస్తకములో వీరిపద్యమెట్లో,, "వారి (తిరుపతివేంకటేశ్వరుల) యీతలవంపుచైదముల,, "అమ్మదగ్గఱఁగ్రిందఁ దొంగున్ననేమి అయ్యదగ్గఱనేలఁ దొంగున్ననేమి,, "శ్రీమగతనము నాశించియెగదీ తమలోనొకరు మీసముంచికొనిరి,, "హాగా, కంచు చూచి పాతరాజావనకొన్నాను, పేరాొజావఁటోయ్- యీ(రాజా, "ఛీ? వహ్వా! యెంతబిడ్డ ఈబిడ్డెనువీరు (తి॥ వెం॥కవులు)మాయింటిపొరుగుబుచ్చమ్మకడనేర్చుకొని యుండవలెను మాచిన్నవాఁడు మాపొరుగునసుకన్రొబ్బహ్మణుఁడు నివసించెడివాఁడు' ఆయనభార్య బుచ్చెమ్మ కొంచెంగైయాటకత్తె...,, "పండితరాయలు తిట్టెఁగాని తమతెలియ తులు తిట్టినన్నులు తిని......"

ఇట్టివెన్నో కలవు, పాకముముదురుచున్నది, ఇందు మొదటివేవో

మీ అమూల్యమగు కాలమును వ్యర్థపుచ్చఁజేయుటకై పూనినట్లున్నది.
ఇంతకునిదికలి కాలమహిమ...,,  ఎ, యస్, రామకృష్ణులు,

5489 Regimental Bazaar
Secunderabad Deccan

---

అమరావతి 10-2-14.

„హితకారిణి,, యనుపేరుతో బ్రచురింపబడుచుండు వారపత్రికలో యిప్పటిక్ని వారమునుంచి అనగా ది 14 - 12-13 తారీఖుపత్రికలో యున్నూ, ది 1-2-14 తారీఖుపత్రికలో యున్నూ పాతగోడకుపూత చక్కన, అను హెడ్డింగుపెట్టి వ్రాయుచుండు అనామధేయపువ్రాతలను తమరుపత్రికాముఖమున చూచియేయుందురు. యిట్టియప్రస్తుత ప్రసంగమును జరుపుచుండుఘనుండెవడో సశేష,మని వ్రాయుచుండుటచే దెలియకుండానున్నది. యింతమాత్రపుకారుకూతలు వ్రాసినంతనే... యిట్టి తప్పుడువ్రాతలు వ్రాయుచుండు మహానుభావుడెవడో తమకు తెలిసినయెడల తెలుపవేడెద. జానపాటి వెంకటప్పయ్యవ్రాలు

---

యేలూరు, 6-8-13

...మనోరంజని యనుపేర వచ్చుచున్నది. చూచితిరా?.

మై, కృష్ణమూర్తి.

---

జానపాడు 7-9-13.

...,,హితకారిణి మీరు చూచుటలేదా, వాగుడెక్కువయినదే.

జా॥ పట్టాభిరామశాస్త్రి.

---

కొన్ని తప్పుడక్షరమని పత్రికాప్రవర్తకుని స్వహస్తలిఖితములు సుడీ ఇతఁడుగూడ నొకసత్య నివేదకుఁడే, ఇతఁడును పినుగ్యనకర్తయే, ఇతఁడనమానిసియే!!! ఔరా! కాలమహిమ, శాంతంపాపమ్

లోకుల యభిమానయసములఁ గట్టించి తోఁటిపత్రికల సుదర్శని మొదలయిన
వీరలపోకడల నెట్లు నిరసించుచున్నదో మా పుటకాడఁ బ్రస్తుతము చూపఁబడెను.
(1914 సం॥ జనేవరి 1వ తేది సుదర్శని పత్రికనుండి)

## విజ్ఞప్తి

ఆర్యులారా! దేశము చేసుకొన్న పాపము చొప్పున నిపుడిచ్చుటఁ జూచినను 'మనోదండి' కవులు మిక్కుటమయి గురుకులవాస పారవశనాది వృథా శ్రమము లక్కఱ లేకుండనే సులక్షణసార నామక గ్రంథమాత్ర శరణ్యులయి తగుదుమని ముందునకు వచ్చుచున్నారు. తమ రాదుకొను మాటలనే గణములను పరిస్తరించుకొని యుండి మిడ్చి పద్యముగా పొదువు వెట్టినవాఁడెల్ల కవియగుచున్నాఁడు. ఇందంతగాఁ దప్పులేదు కాని తానాస్థితిలోనే యుండి తనతోడి బాలిశుల తోడనే సల్లాపములాడికొనక విశేషించి పెద్దకుండల కెనల్లు పెట్టఁజూచుచు భాషావ్యవసాయమున గడిదేరిన నెట్టిపండితకవులనేనియుఁ బూచికపుల్లలవలెఁ దీసివేయుచు నోడలెఱుంగని సివము లాడుచున్నారు! ఇందుకుఁగారణ మిప్పుడీ తెగ యెక్కువగుటయు నా తెగ తక్కువగుటయే! వినీత వాణి కిప్పుడు కాలదోషముపట్టినది. ఈపత్త్రికలో నప్పుడప్పుడు తిరుపతి వేంకటేశ్వరకవులంగూర్చి చర్చింపఁబడుచు వచ్చినది. తత్సందర్భమునఁ గొప్పరపుకవులను గూర్చి కూడ నొండు రెండు సారులు వ్రాయఁబడినది. ఈపత్త్రిక యుద్దేశము పాండిత్యము నభిలషించుటయే కాని వేరు కాదు. ఈతిరుపతి వేంకటకవు లెట్టివారో కనులనైనఁ జూడలేదు. కొప్పరపువారి సంతకమును సే చూడలేదు. పరిచయము మున్నప్పుడుగదా స్నేహావిరోధము లేర్పడుట, అది లేనప్పు డవియు నుండవుగదా! ఇట్టి విషయములో డిశంబరు 14వ తేదీ హితకారిణిలో "సుదర్శనీ పత్త్రికాధిపతి సోదరకవులను దిట్టినట్లుగా" అను నీమొదలయిన వాక్యములు కొన్ని నశేషవ్యాసములో నెవ్వరో వ్రాసిరి, ఇదేటి యన్యాయము

ము? సోదరకవులను దిట్టిన దెప్పుడు? తారతమ్యచర్చ చేయుటయెల్లఁ
దిట్టుటయేనా? ఈసోదరకవు లెవ్వరు? వీరి నెందుకుఁ దిట్టవలెను, ఎందుకు
గౌరవించ వలెను?, గౌరవాగౌరవము లెప్పుడు పుట్టును! తదనుభవము
మీఁదఁ బుట్టును. ఆయనుభవ మెట్టిది? తద్గ్రంథపఠనరూప మయినది.
తిరుపతి వేంకటకవులమీఁద గౌరవభావ మేలగుదురవలెను? వారిగ్రం
థములను బఠించుటవలన, ఆగ్రంథములలోఁ గవిత్వమున్న వుండుటవలన
కవిత్వమున్నదన నేమో? ప్రత్యేక మొకగ్రంథము వ్రాసినఁగాని యిక్కడ
స్ఫుటపఱుపఁజాలము. అట్లే కొప్పరపువారుఁగూడ పదిగ్రంథములు ర
చించి మన కనుగ్రహించవలెను. అపుడు గౌరవాగౌరవములు స్థిరపడు
తము. రెండు బంగారు కణికలు వన్నె గట్టవలసి వచ్చినప్పుడు నికషో
పలము (గీటురాయి) పై నొక్క రేఖయే కానవచ్చుచుండెను. రెండవ
ది స్వరూపశూన్య మయి యుండెను. అప్పట్లఁ జేయవలసినదేది? గీ
టురాతిపై రెండవకణికకూడ నొకింతగీసి చూపరాదా? అప్పుడే తగ
వులు నుండవుగా! అదియేలో కోరహస్యముగ దాఁచిపెట్టిఊరక «నాకణి
క పదియాఱ్వన్నె వచ్చును, తక్కినవన్నియు దీనికిదిగదుడుపు" అనిబూ
కరించనేల? వారికవిత్వము విన్నవారికిఁ జాలదా? యని చెప్పవత్తురే
మో? «వారువిన్నారు వీరువిన్నా" రని యీ మూఁకవాని సాక్ష్యము
లెందుకు? నాల్గుగ్రంథములీవలఁ బాఱవేయరాదా? అవియేపోరాడును
గా. కావున నోప్రాజ్ఞులారా! సుదర్శనీపత్రికాధిపతి తిరుపతి వెంకట క
వులను ఆకాశమున కెత్తుచున్నాఁడనియుఁ గొప్పరపువారినిదిట్టుచున్నాఁ
డనియు" నిత్యాదులు వ్రాసి స్వచ్ఛపత్రములఁ గళంకపఱచవలదు. దైవ
సాక్షిగా నిందెవ్వరును నాకు హితులుకాని అహితులుకాని కారు. ఇ
దిగాక నేనొక్కఁడను ఆకాశమున కెత్తినంతమాత్రమున నిస్తేజస్కులు
ప్రకాశవంతు లగుదురా? లేక తృణీకరించినంతమాత్రమునఁ బ్రకాశవం

తులు నిస్త్రాణులగుదురా! ప్రాజ్ఞలోకమున నేదియో స్థిరపడి యుండనే యుండినది. ఇంతకును లోకమంతయుఁ బక్షపాతమయమైయున్నది. తారతమ్యజ్ఞానము పోయినది. సత్పాండిత్యమునకుఁ గాలదోషమువట్టినది. నేఁటి బీఱకాయలలోని నేతితో సంతర్పణములు చేయుచున్నారు అయిన నోయధునాతనకవినాయకులారా! దైవపదార్థము తన విలాసమును దెలిసికొనఁ దగిన ప్రాజ్ఞులను మచ్చునకైన నచ్చటచ్చటఁ దాఁచి యుంచకపోలేదు. వాణియొకరిసొమ్ముగాదు. ముఖేముఖే సరస్వతీ, కాని, విభక్తిప్రత్యయజ్ఞానమయినను లేక రామశబ్దమైనను దెలియక యొండురెండు తెలుఁగు పొత్తములు చూచి యందందలి ముక్కలనేరితెచ్చి యతుకుఁబెట్టుచునుండువారు, వ్రాయుటకుఁ బత్రికలందుఁ జోటుగా నున్నవి గదా! యని ఉభయభాషా నిరాఘాట పాండిత్యమును సంపాదించి యావ్యవసాయములోఁ దలలు చితుగఁ గొట్టుకొని వ్రణకిణాంక దేహులయి యున్న విద్యాకర్షకులను గుడ్డిగవ్వలక్రిందఁ దీసి వేయుచున్నపుడు మానవసామాన్యవ్యక్తికి నూఱట గలుగదు. కావున నవధారుఁడు. ఎంత చచ్చుకవిత్వముఁ జెప్పఁ బూనినను అకారాకారసకారాంత భేదములు, ధర్మధర్మిభేదములు, మున్నగు సామాన్య విషయము లయినను దెలియవలసియుండెను. అందుకుఁ బంచకావ్యజ్ఞానమయిన నుండవలెను. అంతమాత్రపు శ్రమకైనను ఓర్వలేక తీరికూరుచుండి యూరక తేరగా విద్యాప్రాముఖ్యత సంపాదింపవలెననెడు దురాశచే వికటవాదములు చేయుచు బొల్లి కవిత్వములు చెప్పుచు వాణీప్రసన్నుల గడ్డిపఱకలవలెఁ దీసివేయుచుందురేని అట్టివారి ముక్కులు పిండి రుధిరబిందువులచే భూదేవికిఁ దర్పణము చేయుటకై సజ్జీకృతాంగుళిపుటులు కొందఱు అప్రమత్తులయి యున్నారని యిప్పటి యీమిథ్యాకృత్య ప్రసవలాభాభిలాషు లెఱిఁగి యుందురుగా

క. లజ్జ యనునది నిఘంటువులలోనైన దర్శన మిచ్చునుగాక. "మహారాజ సుతావాపి న సూతే—వినా" మహారాజసుతశ్చాఽపి న కవిః పాండితీంవినా.

(1914 సం॥ ఫిబ్రవరి అభినవసరస్వతినుండి.)

## నీతి బోధ.

మనోరంజనీపత్రికాసంపాదకుఁడగు ...... రావుగారు తమ మృషావచనంబులు గుంటూరుసీమ, ఆర్యమతబోధిని, సుదర్శిని, పత్రికలలోనవిశేషముగఁ జర్చింపఁబడుటాది, కనిపోకమసిఁబూసికొనినట్టుల సరసమగుమార్గమున విమర్శింపఁజాలక కడకువాగ్వ్యయముఁజేయుచున్నారు......పత్రికలో మూఁడుపాళ్లు తిట్లుతప్పుటతియేమికానవచ్చుటలేదు......వీరికిసద్బుద్ధి గఱపువా రనేకులు గలరు గాని వారు కులాభిమానులని యపలాపింతురేమో యని మతాంతరుల(వైష్ణవుల)మగు మేమే వీరి కీవిధమున నీతిగఱపు చున్నారము......

క॥ మునుబ్రహ్మద్వేషంబునఁ, జనినాఁడవుకొన్నినాళ్లు సత్యంబును గ
న్గొనఁజాలక నేఁడకటా, ఘనుఁ దిరుపతివెంకటేశు గర్హించెదవే॥

ఉ॥ పత్రికచేతనుండెనని వ్రాయఁగఁబోకు మసత్యముల్ సదా
పత్రిపఠీ ఢీవరులఁ బైకొనఁబోకుము చేతిమీఁదుగాఁ
గృత్రిమముల్ లిఖింపకుము కింకవిమత్తగజేంద్రసింహులో
కత్రయభాసమానవరగర్జితముల్ విని మిన్నకుండుమా॥

చ॥ తెలిసియు నిద్రఁబోవకుము దేవుఁడొకండుఁగలాఁడటం చెడన్
దలఁపుము పుణ్యపాపముల ధ్యానముఁ జేయుము కూలికిన్ వినం
బెలమినిఁ గ్రోలఁబోకుము కవీశ్వరవైరముదాల్పఁ బోకు మీ
తెలివిడిఁగూర్చుపద్మముఁ బడఁబెట్టకుమయ్య! గుణంబెఱుంగుమా॥

శేషాద్రిరమణకవులు.

మునుపు 'దర్బారుపత్రిక' చాల నవ్యక్తముగాఁ బ్రలపించుచుండెనిది, కర్మ వశమున నదియంతరించినది, తదుపరి దానిభారమును వహించి నియతముగా బ్రోఁగుచున్నవి 'హితకారిణీ' మనోరంజనులు, వీనియందలితప్పుడుఁ బ్రసంగము నకు రోసి కొందఱు ప్రాజ్ఞులు మందలింపులను వ్రాసిపత్రికర్తలపేరనే పంపుచుండి రఁట? కాని వానినిగూడ స్వీకరింపవలసినభార మీపత్రికల కుండుట న్యాయసిద్ధ మైనను నివి *స్వీకరించుట లేదఁట? సోదరపక్షీయులు దేనిని, తి॥ వెం॥ కవులప క్షపుఁబత్రికగా నవలంబించుచున్నారో, ఆయభినవసరస్వతికూడఁ బ్రచురించుటలే దఁట? హితకారిణీమనోరంజనులలో నేయే పేరులతోఁ దప్పుడుప్రసంగము వెలువడు చున్నదో, అందుఁ గొందఱుయోగ్యతను నిర్ణయింపఁ దగునంశములను లోకమున కుఁ దెల్పినచో వారిపాత్రతలతత్త్వము తెలుపకయే బోధపడవచ్చుననియెంచి కొం దఱట్టిసందర్భములను దెల్పుచుఁ గడు మృదులముగా వ్రాసిపంపుచువచ్చిరఁట? వ్రాసినవిషయములు యథార్థము లనుటకు లవమును సందియము లేదఁట? అందుల కితరులసాక్ష్యము లక్కఱయే లేదఁట? ఎవరినిగూర్చి వ్రాసిరో వారే యొప్పుకొనఁ దగియుండునఁట? ఆయాసంగతులు పదిమంది పెద్దమనుష్యులు గలవిహారపుసభలు లోనగుప్రదేశములకు సంబంధించినవి కాని పరమరహస్యములు గావఁట? అట్టి బహిరంగసందర్భములను గూడ నభినవసరస్వతి ప్రచురించుటకుఁ గొంకి 'యేకజ్ఞ మునిష్పన్నమదియే కాలు నని యుపేక్షించుచున్నదఁట? వ్యాసప్రేషకులీతత్త్వ మునెఱుఁగక మాపేర దానిని బ్రకటింపవలసిన దని ప్రార్థనాపూర్వకముగాఁ బంపుచున్నారు. సత్యనిర్ధారణాతత్పరు లగునవ్వారికి మాకృతజ్ఞతాపూర్వక నమస్కారముల నర్పించుచు గ్రంథవిస్తరభీతిచే నవ్వారివిపులవ్యాసములను వద లి యయ్యనఘుల నామములలోఁ గొన్ని మాత్రమిట నుదాహరించుచున్నారము. (1) చింతామణిరాజగోపాలకవి (2) చేపూరి లక్ష్మణకవి, లోనగువారు

వీరిలోఁ గొందఱభినవసరస్వతియం దారోపించినదోషమును దెలుపఁ దగు

---

*'...దీనిని హితకారిణికిఁ బంపించియుంటిని. కాని యది ప్రచురపడలేదు. తిరిగ వ్రాయలేక యీచిత్తునే తమకు పంపించితిని. చిపుకుల అప్పయ్య.

☞ ఈయన దేనిమాకడ సంపెనో దానిని విస్తరభీతిచే వదలితిమి,

సత్తరములలో సుకవి రెండిట సహాయించెదము.

“అయ్యా... రావుయిదివరకుతమనోటీసులోనికివచ్చినవాడె. యీతడు మావల్లెటూళ్లలో మిగుల గప్పాలుకొట్టుచూ వారనగనెంత వీరనగ నెంతయనుచుండును. ఇట్టివీనికి నేటికితగిన ప్రాయశ్చిత్తము జరిగినది. యీసంగతి పత్రికాముఖమున నెల్లరకు నెఱిగించుట సర్వోత్తమమని నాయభిప్రాయము ... పట్టాభి రామశాస్త్రిగారు యిట్టివిషయములలో శ్రద్ధవుచ్చుకొనరు. అనేక పిచ్చిపత్రికలీకాలమందు ఓంకారం గురవరాజు మొదలగువారి పిచ్చివ్యాసములచే నిండుచున్నను ... అభినవసరస్వతి సాహసింపకున్నందులకు చింతిల్లుచున్నవారము. యీ గాధను. . .తమ గుంటూరు సీమయందుగాని ప్రచురింపబ్రార్థించుచున్నాను. చేపూరి లక్ష్మణకవి 6-2-14

---

“చింతామణిరాజగోపాలం వ్రాసుకున్న విజ్ఞాపన ......ప్రస్తుత కాలమున గాకవులెందరో తమయశస్సునకు లోటుగలిగింపయత్నించి నోటికివచ్చినయట్లు పత్రికలలో గీకుచున్నారు అట్టిపిచ్చివ్రాతలనేని బెరుగనిచ్చుటంత మంచిదిగాదనుట జగద్విదితమేకదా. కాననటువంటి తప్పుడువ్రాతలకు మీరు జవాబు నొసంగుట సమంజసము కాదు గనుకనన్ను బోట్లందులకు తగియుందురుగదా? యీసంగతినెరిగియో యెరుగకయో పట్టాభిరామశాస్త్రిగారేదేని వ్యాసమునుగాని, పద్యములనుగాని, నహేతుకముగ వ్రాసి పంపినను ప్రచురింపకమిన్నకొనుచున్నారు. అందుచే ‘హితకారిణి’, మొదలగుపిచ్చిపత్రికలకు జవాబులు రాక నిలవయున్నవి. యింతయేల యీమధ్య......గారికి ... వలన కలిగి నవరాభవమును క్లుప్తముగా వ్రాసిపంపుకొనియున్నాను. అదియేమగునో తెలియదు,...,, చింతామణిరాజగోపాలం 14-1-14

పత్రికయనఁగా వివేచనాజ్ఞానము కలదియే గాని యన్యము కానేరదు, ఆంధ్ర, కృష్ణ, సువర్ణరేఖ, లోనయినవి మొదట నీశాఖాభిమానులతత్త్వము నెఱుఁగరో, అభిమానులలోనిపురుషులలోఁ గొందఱు కార్యస్థానముల నుండుటంబట్టి రో మోసపడి తడవడికన్నుతెఱచి యిప్పు డిప్పు డీగోడవనుండి విరమించినవి, కాని విరమించునప్పుడు నాపత్రికలలోఁ గొన్ని చాల నయుక్తికముగా విరమించిన వని వ్రాయక తప్పదు, ఆయాసందర్భము, వేఱువేఱుపీఠికలో వారివారిస్వహస్తలిఖితములగుజాబులవల్లనే తెలిసికొన వచ్చును, అదియటులుండె, ప్రకృతము

క॥ ... మఱియొఱిఁగి యెఱుఁగనేరని, కఱటిం దెలుపంగఁ గమలగర్భునివశమే॥ (భార- ఆది- ౪ ఆ॥)

అనుతెలుఁగున వర్తించుపత్రికలరీతిం దెలుప నందలివ్యాసమొకటియెను దాహరింపక "నీటిలో గేదెనుబెట్టి బేరము చెప్పుట యుక్తము" కాదని స్థాలీపులాకన్యాయమున నాయయుక్తప్రసంగము కొంచెముదాహరించి చూపుచున్నారము.

(1914 సం॥ 4-11వజనవరి తేదీల హితకారిణి నుండి.)

...మరినాల్గు దినములకు కవుల కంకణముల వభజరిగెను. ముతకవామ్యచందంబున "ఎక్కడో కొడితే ఎక్కడో రాలినవన్నట్లు" ఎక్కడవేమవరఁ? ఎక్కడ గుంటూరు? ఎప్పటి అవధానం! అహా గుంటూరుసీమను పడతిట్టిన దిట్టకవులకు తిర్గి గుంటూరునందు నిట్టికంకణములు దగిలించుట చిత్రము, చివరకు యిట్టి గుంటూరేదిక్కయ్యోగా యీకవులకు!......అనగా దీనికంతకు కారకులు గుంటూరు వైదికోత్తములు గొందఱని యూహింప నగును. ఈరోజులలో ఒకచిన్న పిల్లవాడైన ఒకపనిని చేస్తే 'థ్యాంకుయు' అన్నట్లు ఊ- ఊ అంటె మెడల్సు, కడియాలు, గాజులు, ఉంగరాలు, తాలిబొట్లు,మున్నగుబహుమానాలు. పూర్వకాలంలో యెంతోగొప్ప పండితుడైతే దుస్సాలువలు బహుమానం యిచ్చేటప్పటికి యెక్కువ. నక్షత్రకుడు.

ఏ 'నక్షత్రకుఁడో' యొదిరా వ్రాసెనే యనుఁడు ఇంతేమి స్పృహణీయము

గున ంకమున్నది ఇంతున నక్షత్రకుఁ డింకను నెంతో *సోద వెళ్ళఁబెట్టెను అది యటులుండె, ఖ్యాతినను "హితకారిణి" ప్రచురించునితర వ్యాసములకన్న భాషావిషయమునను నికృష్టతలో నిది చాల మెఱుగు, ఎట్టిబాతుఁగూఁత లేని యిది ప్రచురించెడి వసురమాన్యమునీ 'నక్షత్రకుఁ' డెఱుఁగఁ డని తలఁచెదము, లేనిచో నితఁ డింతమ్రముగా వ్రాయఁడు, మఱియు నీవిచారగ్రస్తువిచారమును ప్రచురించిన నాఁటిహితకారిణి"యే కేఅకట నీక్రింది యుక్ర్రరములను బ్రచురించినది.

ఈ నెల 18 వ తేది రాత్రి 8నర గంటలకు శ్రీరాజామంత్రి ప్రగడ భుజంగరావు బహద్దూరివారి జ్యేష్ఠపుత్రికకు... పాణిగ్రహణ మహోత్సవము జరిగెను......సోదరకవులకు మణిఖచిత స్వర్ణపతకములు చెఱియొకటి శ్రీరాజా గారొసంగిరి. . . బిరుదమునిచ్చిరి,

'నక్షత్రకుని' తుట్టతుదివిచార మీ'సోదరుల' బిరుదప్రదానాదులకుఁ దగులకుండుఁగాక, అదియటులుండె, నీహితకారిణి, ననుసరించి మేము నవరింప వల

---

### గుంటూరు గుబగుబలు. సానిపాట, కవులు

*ఈ నెల 16 తేది రాత్రి 9-30 గంటలకు వెంగుళూరు నాగరత్నం పాటకచేరి జరిగి యుండెను......ముందుకవులకు గంకణాలు తగిలించి తరువాత రాత్రి సానిపాట అని అనుకున్నారట. కాని యేకారణమువల్లనో ముందుపాట జరిగినది. 20 తేదీని కవులకు కంకణముల బహుమానము జరిగినది. రాత్రిసాని పాటకు కవులు హాజరైరి......అదిగాక నొక చక్రాని సిద్ధాంతమును వెలిబుచ్చిరి. సానులు వివాహము చేసుకొనినచో జనులకిట్టి యానందమెట్లు కలుగుననియు అందున సానులు వివాహము జేసుకొనక యిట్లుండవలెననియు దీవించి మరీ మూర్చొనిరి. అహా! ఎంతనీతి కోవిదులు......ఇంతకు "మాలాటి వారు లేరు" అనే గర్వంయున్నంత వరకు సత్యము(తి॥ వెం॥ల) కనులకు గోచరము కాదు...,,

☞ నక్షత్రకుని ప్రలాపము దిఙ్మాత్రము చూపఁబడినది, ఈ ప్రలాపమునకు నాఁటి గానప్రశంసా పద్యములకును గలసంబంధమును వివేచకులునిర్ణయించుకొందురుగాక యని నాఁడు మానోడివినపద్యము లీక్రింద నుదాహరించుచున్నారము.

నిన దోషము కలదు- పూర్వరంగపీఠిక 2 వపుట 3 వ పంక్తిలో —

‘తిరుపతివెంకటేశకవిధీవులఁ దెల్పెద మిమ్ముఁ దెల్పెదన్,

అని సవరించుచున్నారము, ఇంతకన్న. హితకారిణీమనోరంజనులలో గణింపఁదగినయంశమించుకయుఁ గానరాదు, పూర్వరంగము 54 వపుట 25 పంక్తిలో

వేమూరి నృసింహశాస్త్రి. శతావధానీ,

అని సవరింపదగుఁ, అంకులకుఁగల బీజ మీక్రిందియుత్తరము తెల్పును.

“శ్లో॥ కేచిచ్ఛ్రీపతివెంకటేశ్వరకవీ ... గురుతా హేతూకపీసంశ్రియే॥
శ్లో॥ తెనాలిపుర్యాం శివరామశాస్త్రి, ప్రదర్శితే సాధు శతావధానే।
అరీరచం పద్యమిదం సభాయాం, ప్రశస్తిపద్యే వ్యతిహృష్టచిత్తః॥
వేమూరి నృసింహశాస్త్రి, శతావధానీ

‘హితకారిణి’లో సంతమాత్రమేని గణింపఁదగినయంశము కలదు గాని ‘మనోరంజని’ లో లవమును గానఁబడ లేదు, దానిపోకడలు కేవలకుతంత్రములకుఁగాఁ బాటుపడుచున్నవి- ఆయంశ మీక్రిందిపంక్తులు తెలుపఁగలవు.

(15జూలై 1913 సం॥ మనోరంజనినుండి)

“. . .చూడలేదా- గుంటూరు సీమ మొదటనే నియోగు లందఱు స్త్రీలనియు, వైదికులందఱుఁ బురుషు లనియు, దమవెఱ్ఱిధోరణిం గొంత బయటఁ బెట్టుకొనిరి. . .,”

ఇదితనవలెఁ దెలివితక్కువగా శాఖాభిమానమును విసిరిరాగింపని సహృదయు లగునియోగిశిఖామణులకు ‘పుల్లింగములు’ పెట్టుతలఁపుతో వ్రాసినవ్రాఁత,

---

శా॥ గానంబున్ వినుకేర్పు కాకపడు నాగస్త్రీలకున్ గానవి
ద్యానైపుణ్య మటంచుఁ జెప్పి కొనువార్తల్ మూపఁగాఁ బుట్టె నే
డో నాగాంగన యంచు లోపలఁ దలంతు న్నిన్నునీగానవి
ద్యానందామృతవార్ధిలో మునుఁగునార్యశ్రేణి నాగాంగనా.
తే॥ గీ॥ స్వరము రాగము ల్పురుషుల నరణిఁ బోఁచు
మధురిమము పూవుఁబోఁడులవాద్రి నున్న

తనకు, బ్రాహ్మణులగాక, నిరాగికవైదికులయొక్క మతమును బోధించుచు సాక్షాత్పర దేవతనుగా నిరాగులను సంభావించిన యుపమానకల్పమునం దేదో మర్మమని నా పాదించుచున్న యీశ్రుతికగాని వేఱొకటిగాని యీవిషయమున కంతకన్నఁ శక్తినియమితమానమును సేకరించి చూపినచో మే మద్దానిని శిరసావహించి దిద్దు కొనుచున్నారము, 'ఆ' అంటే అవశబ్దము 'ఊ' అంటే, ఉవశబ్దము, నారాయ ణా, అంటే, బూతుమాటయనుగాఁ బ్రసంగించుజ్ఞానలవదుర్విదగ్ధునిశంకయగుటచే

---

ఘాటుగా నాగరత్నము పాటవిన్నఁ
బురుషుఁడో లేక కాంతయో మోహపడదు. ౨

ఉ॥ పాడుదు రెందఱో యెటులు పాడినఁ గాని "మగవాని గానమున్
జేడెల నంపర్కంబును రుచింప" నటంచు వచించె మున్ను నే
డాఁ దల శూద్రకుం డన్యతవాదిగ నేఁటికిఁదోఁచకున్నె? పూఁ
బోఁడులు నాగరత్నమును బోలెడువాం డ్రుదయింప కున్నచో. ౩

శా॥ ఇంగ్లాండున్ వలె వేశ్యలందుఱకటా! శిక్షింత్రు రీజాతికిన్
బెండ్లిండ్లే యగుచో సుధామధురిమ క్రీడాకరంబౌనటుల్
చెండ్లంబోలు స్వరంబులన్ విసరుచాళిన్ రాగముల్ వాడుపూఁ
బోండ్లన్ జూచుట కల్గునే సభల నెప్డున్ నాగరత్నాదులన్. ౪

చ॥ అచలశరమ్ములున్ జలన మందఁ దొడంగెడి "నాగరత్న" మన్
విచికిలగంధిగానపుఁ బ్రవీణత, కన్యనిమిత్తమై సదా
ప్రచలనమందు శీర్షములపాటులు వాకొన నేలొ? సద్వచో
రచనకు నట్టి గానపుభరమ్మునకున్ జగ మెల్ల నూఁగెడిన్. ౫

ఉ॥ "రాగము లేదు నా" కను విరాగి మనమ్మునయందు సైతమున్
రాగము పుట్టఁ జేయునదె రాగము రాగిమనమ్మునం దెటో
రాగము పుట్టఁ జేయునది రాగమొ?,, యన్ విచరం బెఱింగి తా
నాగమణీగళంబు గలనాదము లీనె మనోహరమ్ముగన్. ౬

తిరుపతి వెంకటేశ్వరులు.

‘ఛందానురోధమున, నుత్తరింపఁబడియె. తగినసమాధానము లెవరేనియిచ్చుచో * సాంఖ్యమతానుసారమునఁగాని, ‡ దేవీభాగవతరీతిచేఁగాని, § ఆలంకారికమతసందర్భమునఁ గాని, యిద్యోడ వ్రాయవలసినప్రమాణములు చాలఁ గలవని విజ్ఞులరయుదురుగాక- పనిలోఁ బని మనోరంజనీ, హితకారిణులించుక యుత్తర మీఁదగినదని తలంపఁ దగు వేఱొకవిషయమును గూర్చి బుక్కించినవి. అదియీక్రింది సందర్భములవలనఁ దెలిసికొనఁదగు,

(పరిషత్పత్రికనుండి.)

పరిషత్పత్రికాపాఠకోత్తములారా!

2సంపుటము 2సంచిక చిట్టచివర న్యాపద్యములలో

(1) "అష్టభామలకు" అను సీసములో గీతి తక్కఁ దక్కినది "సర్వశూన్యశతకము"నుండి యనువదింపఁబడినదని యెఱుంగవలయు ...

దివాకర్ల, తిరుపతిశాస్త్రి.

(1913 వ సం॥ నవంబరు నెల 1వ తేదీ సుదర్శిని పత్రికనుండి.)

"మీ "రోజు మంచిదని- కట్టపగలే కన్నమా" అనుస్థూలదృష్టి వ్యాసమునుజూచితిని. అందు మీరు "నాయీసంశయమును నివారింతురుగాక" అని చదువరులను గోరుటయెగాక తట్టుకుద నన్నుద్దేశించి కొంత వ్రాసియున్నారు . . . "అష్టభామలకు" అను పద్యము సర్వశూన్యశతకములోనున్నను అది తిరుపతి శాస్త్రిగారికవిత్వమేను. ముమ్మాటికి వారిదేను..." ఇట్లు, (Sd) కృత్తివెంటిగంగరాజు.

---

*(1) అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం జనయంతీం సరూపామ్॥

‡(2) శ్లో॥ బ్రహ్మదయస్సురగణా నతుకిం యువత్యః... శ్లో॥ త్వం నాఽపుమాన్ నచ పుమాన్......(దేవీ-౧- స్కం) శ్లో॥ నాఽహం స్త్రీ నపుమాంశ్చాహం నక్లీబం......(దేవీ-3 స్కం,)

§(3) తద్భిన్నత్వే సతి తద్గతభూయోధర్మవత్త్వం సాదృశ్యమ్॥

ఇతరులదిగాని, తనదిగాని,యన్యత్రక్షిప్తమైన దానిని వేఱొకచో గ్రహించుట యనువాద మనఁబడును ఇందుకు 'కాళిదాసు తిక్కన'లోనగుకవిశ్రేష్ఠుల ననేకులఁ బ్రమాణముగాఁ జెప్పనొప్పగు అదియటులుండె ఇతరాధీనము చేసినపద్యమును మరలనాత్మసాత్కరించుటమాత్రము తప్పగా,దా అనియుందురేని,అదోషమునకు మే మిప్పటికిఁ జిరకాలముక్రిందటనే పరిహారమును వ్రాసియున్నారము చూడుడు

(1908 సం॥ లో వచ్చియున నానారాజసందర్శనపీఠికనుండి.)

(పండితుండనెడి) యనునది. 2వ పేజీలో సన్మతిృత మయ్యును నితరకవి కృతమని విధిగామిమ్ముభ్రమింపఁజేయునదికలదు. దానింగూర్చి వ్రాసిన గ్రంథము విశేషించి పెరుఁగును గాన పద్యాది యు న్మతి కృతిమే యనియును నితరకవిస్కృతమైన గ్రంథములో మేమే పూర్వముదానిని సంస్కరించునప్పుడు కృతినాయకుఁడంములకు నిందులకు నొకఁడేయగుటచేఁ జేర్చితిమనియుఁ జదువరులూహించి మాపద్యమును మేముతిరిగియుఁ బుచ్చికొన్నందులకు దత్తద్రవ్యాపహరణదోషమునే మాయందాపాదించి గ్రంథచౌర్యదోషము నాపాదింపకుండఁ బ్రార్థితులు.

ఈవంక్తు లిప్పటికి 6 వత్సరములక్రిందట వ్రాసినవి. గాని నేఁటివి కావు ఈసంప్రదాయముంఁబట్టియె మా'గురుదక్షిణ' 7 వ పుటలోని

సీ॥ మొదలంటనరుగంటిమూలమూలల''నుండు వేదశాస్త్రమ్ములు వెలికివచ్చె॥

అను సీసపద్యము శ్రీకృష్ణాపత్రికవారి కవిత్వము కాక మాకవిత్వము కావలసియుండును, ఆష్టభాషా''పద్యమువలెనే మొదలఁట, పద్యముసఁదును నిటీవలగీతిమార్పఁబడినది ఆయాయఁశమునకు 28 అక్టోబరు 1910 సం॥ తేదీ కృష్ణాపత్రిక మాడఁదగు, ఇంతవఱకుఁ దెలిసికొనఁనంతటి తెల్విలేటలు భగవంతుఁడీయనియప్ప డాయాయీమానిసు లెట్లు ప్రసంగించినను దప్పలేదు గాని యిట్టివారల వ్రాఁతలకుఁ బ్రత్యుత్తర మిడుటమాత్రము మాది తప్పు కాక పోదు, ఆతప్ప సోదరులతోడి

"సిద్ధస్య కథనమనువాదః"

వా[illegible]తలివాదిభూషణముకన్న నెక్కుడుది కాదు, దాని నెవరు సమ్మతించుచు న్నారు, ఎవ రీసడింపక యున్నారు? ఎవరు విచారించుట లేదు? చూడుడు.

ఉ॥ కొప్పరపుంగవీశ్వరులకుం గలపాండితి తెల్లమయ్యె మీ
రిప్పనిఁ బూని వారల జయించెద మంచు వచించుటెంతయుం
గొప్పయుఁగాదు దీటయిన కోవిదుతోఁ గలహంబు సేసినం
దప్పని చెప్ప శేరును ఘనంబగు నయ్యది వెంకటేశ్వరా॥

ఓకొప్పరపు సోదరకవులారా!

మ॥ అరరే, దుర్మదపూరపూరితమహాహంకారహుంకారని
ర్భరతుండాహతిపీడ్యమానసుజనవ్రాతక్షమాజాతనీ
చరటత్కాకవిమత్తసామజశిరస్సం దనిర్భిద్రికే
సరులౌ తిర్పతివేంకటేశ్వరుల మీసాల్ పీఁక మీశక్యమే॥

మ॥ కలరే, గర్వితకాకవిత్వకలనాకౌశల్యమత్పాండితీ
చలదౌర్బల్యవిశీర్ణబాలతృణనీచగ్రాసదుర్జీవనా
ప్తలఘుప్రాణకుమార్గగామికుకవిస్ఫాయత్తురంగాళికిం
బలులౌ తిర్పతివేంకటేశ్వరులతోఁ బోరాడువా రిద్ధరన్॥

మ॥ అవురా, నిస్తులసత్ప్రశస్తిఘనవస్త్రాలంకృతామోదని
త్యవిరాజత్కుబంగనావితతధైర్యస్తోత్రపాత్రప్రథా
సవిధస్థాననిర్గళప్రకటభాస్వత్సత్సభాశోభిస
త్తవులౌ తిర్పతి వేంకటేశ్వరులతోఁ గాల్ ద్రువ్వువా రౌరలే॥

మ॥ నిమిషానేకవిధప్రబంధరచనానిర్ముద్రవిద్వత్సమా
జమనీషాప్రియసద్రసప్రథితశశ్వజ్జృంభదత్యార్భటీ
ప్రముఖాలంకృత సత్కవిత్వవిలసత్పాండిత్య గాంభీర్యదు
ర్గము లౌ తిర్పతివేంకటేశ్వరు లనంగా దోషులై తోఁచిరే॥

మ॥ సతత ప్రస్ఫురదాంధ్ర సంస్కృత కళాసందర్భ విస్తీర్ణన
తృప్తిభాక్ శక్తివిమోహితప్రతిభటవ్రాతప్రభావాద్యలం
కృతవిద్వత్కవి మూర్ధరత్న నుతసత్కీర్తి స్ఫురన్మాన్యస
మ్మతులౌ తిర్పతి వేంకటేశ్వరులతో మారాడనోరాడునే॥

శా. చండీసత్కరుణారసాప్త కవితాసామ్రాజ్యధౌరేయతా
ఖండైశ్వర్యయశోభిమండితదిశాకాండ ప్రచండార్భటీ
పాండిత్యాశనిపాతసాధ్వసరిపు వ్రాతాద్రి నిర్భేదనో
ద్దండుల్ తిర్పతి వేంకటేశ్వరులు నాదంబేటి కవ్వారితోన్.

కరవది — పిసుపాటి చిదంబరశాస్త్రి.
ఒంగోలు — శతావధాని.

క. అనుపద్యంబుల వేగన్, ఘనదీర్ఘ లసత్సమాసకంబులతో నేఁ
బనిచితి వారలకడకున్. బనిబూని లిఖింపరైరి ప్రత్యుత్తరముల్.

చ. కవియనఁ నెట్టిఁడో యతనికార్యము దేమొ యతండు దేనినిం
దవిలి శతింపఁగా నగునొ తత్క్రియ యేమొ వచో విశుద్ధి యెం
తవఱకు నుండఁగావలెనొ దాని నెఱుంగని యట్టివారలన్
గవులని చెప్పుచోఁ గవులు కానిజనుల్ జగమందునుందురే.

క. తెలిపితిమీకీసంగతి, నలఘుయశోభాసురా! యిదంతయు నీలో
దలకుం దెలిపెదరనియుం, చిలలిన్ గ్రహియింపుఁ డీవిశేషములిందున్.

పిసుపాటి చిదంబరశాస్త్రి.

(జనవరి 1914 సం॥ అభినవసరస్వతినుండి.)

సుకవిరిపుకపోలచపేటము.

ఇందుమించు నాలుగుసంవత్సరములనుండి శ్రీ తిరుపతి వేంక
టేశ్వరకవులమీఁదికిఁ గొందఱు పండితంమన్యు లొంటికాలిపైన లే

చుచున్నారు, అంవగిరితాంబూలపువారు గీరతకారయితలు, తరువాత వారు గుంటూరుసీమలోని కథానాయకులు, అటుపిమ్మటవారు పైవారల ననుకరించువారును,......శ్రీ కవివరులపై నిపుడు మన్యులు కాలుద్రవ్వుటను గుఱించి పూర్వ మెన్నఁడో తాతలకాలముననే చేసిన వీరిదిగ్విజయసమయమున నంతపాటివా రెవ్వరు లేమిచే నెటో కనులుమూసి గంతకట్టి యశముపడసిరనియు నిపు డెందఱో మహానుభావులు విలసిల్లుటచే వీరియాట లెంతమాత్రమును సాఁగిరాకున్ననియుఁ గొందఱభిప్రాయపడుచున్నారు. కాని ప్రకృతపు మన మన్యులవలె శ్రీ కవివరుల దిగ్విజయసమయమునందలి పండితశౌండులు స్వశక్తి నెఱుంగక "యేన కేనాప్యుపాయేన ప్రసిద్ధః పురుషో భవేత్" అను శ్లోకప్రమాణానుయాయిమండలిలో గణింపఁబడి బుధజనపరిహాసయోగ్యత నిచ్చగింపక గౌరవపరిరక్షణము గావించుకొనినసంగతి వారు (పై విధముగ నభిప్రాయపడువారు) గమనింపలేకపోవుట శోచనీయమని వ్రాయవలసివచ్చినందుకుఁ గష్టముతోఁచుచున్నది......శ్రీ కవివరులవలని పరాభవమునసహితము గ్రంథస్థమై శ్రేయోదాయక మగుటంబట్టి మన్యుల కెట్లుచూచినను లోటుగలుగదు.....ప్రస్తుతపు మనవృథామత్సరగ్రస్తులచారిత్ర మెంతవ్రాసినను లేఖకులకు విసువు పుట్టవలసినదే కాని యెప్పటికిని దుదముట్టునట్లు తోఁపదు. కనుకనిఁక నొకపద్దెమునుమాత్రము వ్రాసి మాలేఖిని కొంతవిశ్రాంతిగలిగింతుము.

సీ॥ భట్టవర్యులలోన దిట్టయౌ నన్నయభట్టారకున కాదిఁ బుట్టువొంది
చాళుక్యవంశసంజనితుఁడౌ రాజేంద్రుతోరంపుముంగిట దోఁగియాడి
అలకృష్ణదేవరాయలవారిసభలోనఁ దకదింధిమంచునృత్యం బొనర్చి
తంజాపురీశునాస్థానమంటపమందు మంతుకెక్కఁగఁ జాల జంతుసల్పి

గీ॥ ఇపుడు కుకవిదంతిమృగేంద్రులైన, సరసతిరుపతివేంకటేశ్వరులయింటఁ
బీఁటవెట్టుక కూర్చుండెఁ బృథులహావ, భావరసపేటి నక్కవితావధూటి

సికింద్రాబాదు
8-7-1913

ఇట్లు,
చివుకుల వేంకటాచలశాస్త్రి.

మా మాతారతమ్యము నెఱుఁగని వారెవరు, మాకుఁ దెలియకున్నను నితరులకుఁ దెలిసియే యున్నది ఈ క్రిందివాక్యములు గూడఁ దిలకింపుఁడు.

(1) హితోపదేశము.

కొప్పరపుకవులు నియోగులైనందున్న శాఖాభిమానముచే గొందరు కల్పించిన కారణమువల్ల యీ రెండవకలహమును కలిగినవని ప్రతి మనుజునకును తెలిసినయంశమే... పండితకవులలో అద్వితీయులని ప్రఖ్యాతిగాంచి... బ్ర॥ తిరుపతి వెంకటకవులు సంపాదించిన విశాలమైన కీర్తియే యితరులకు కన్నెఱ్ఱజేసి యిట్టికలహములకు కారణభూతమైనది, నియోగిశాఖాభిమానులు న్యాయవివక్షతలేకనే సోదరకవులను పురికొల్పి అదివరకు వారికి బ్ర॥ తిరుపతివెంకటకవులయందున్న భక్తివిశ్వాసములను విడనాడజేసి దుఃఖభాజకములగు ఇట్టికలహములు కలుగజేసినందులకెంతయు చింతింపవలసియున్నది . . . లేనిపోని ద్వేషములను మనసునందుంచుకొని పండితతిరస్కారమునకు పురికొల్పుట మిగుల సాహసము. దేశానర్థదాయకము, పరిహాసాస్పదము . . . పండితులైనవారు వైదికులయిననేమి నియోగులయిననేమి మఱియొకశాఖవారయిననేమి. . . కావున ఓ నియోగి సోదరులారా? మీ శక్తియంతయు కేవల దుఃఖాస్పదమయిన యీ నిష్ప్రయోజకపు కలహములయందు వ్యర్థపుచ్చక దేశహితార్థము వినియోగించగలందులకు త్రికరణశుద్ధిగా మిమ్ములను వేడుకొనుచున్నాను కలహముల నుపసంహరింపుడు నిష్కళంకమైన మనములతో విచారింపుడు దోసములున్న క్షమింపుడు.

జగ్గయ్యపేట. ఇట్లు, హితముగోరు, ములుగు, సుబ్రహ్మణ్యం.

. . అట్లుగాక తారతమ్యవిచక్షణవిడనాడి . శాఖాభిమానముతో దలకొన్ని వైషమ్యములను మనసునందుంచుకొని తిట్లకు మొదలిడి తమకేమో గొప్పసంఘబలమున్నదని భావించి తగవునకు సిద్ధముగా నున్నట్టియు పాండిత్యమునందుతగుపాటి సామగ్రిలేనట్టియు శ్రీకొప్పరపుసోదరకవులతో జరుగుచున్న తిట్లతో కూడినచర్చవల్ల భాషకుకాని దేశమునకుగాని యెట్టిలాభమును లేదని నాతలంపు యీకొప్పరపువారు గురుకులవాసముచేసి పాండిత్యము గడించియుండలేదనుసంశయం దరకును విశదమె కాని వారియందభిమానముగలవారు మాత్రమువారియందెక్కువగణ్యతను తెచ్చిపెట్టుటకు తమశక్తికి మించినప్రయత్నము చేయుచున్నారు యింతమాత్రమునవారికి లేనిపాండిత్యమును గొనితెచ్చెదరా . . వారికున్నపాండిత్యమునకు తగుగౌరవము నిల్పిన సంతెచాలును , . బ్రహ్మశ్రీ తిరుపతివెంకటకవులతో అకారణముగా తమపితి తామెఱుంగక కలహమునకుదిగుటచూడకొండతో డీకొననెంచు గొర్రెపోతుచందము జ్ఞప్తికివచ్చుచున్నది సంఘబలముండిన నుండుగాక యిదేమియన్యాయము యిందులకుకారణముశాఖాభిమానుల ప్రోత్సాహమే,వారుప్రోత్సహింతురుగాకవీరేలసమ్మతింపవలెను . . . వారిపేరు లనుగువారెవ్వరు . . .

జగ్గయ్యపేట 4-7-13. శ్రీ॥ వీరభద్రయ్యవ్రాలు.

వ్రాఁత లెఱుఁగనిది లవమును నుఁడదు, వారికాయాయాదరిత్రగ్రంథములతోఁ బనియే లేదు, కాని కొన్నికారణములవలన వారుగూడ నంతరంగవ్యతిరిక్తముగా నడుచ వలసివచ్చును. అట్టివారు మరలఁ దమయంతరంగముల ననన్యథా వెలిపుచ్చుటను గూర్చి పూర్వరంగమున దిఙ్మాత్రప్రదర్శనము చేయఁబడినది- ఇట మఱికొందఱనుగూర్చి ప్రసంగింపఁబడుచున్నది- ఈయుత్తరముం బరికింపుఁడు.

...« అయ్యా, యిందుతో... సంగతులు కొన్ని...వ్రాసుకున్నాను,...నేను వ్రాసినసంగతి ప్రమాణపూర్తిగా నిజమైనదిగా

ని...లలో కొందరివలె అభూతకల్పన కల్పించివ్రాసినవిగావు,అవసర
మగునేని యీప్రస్తావము జర్పిన శ్రీ శాస్త్రిగారివల్లనూ, వెంకటసుబ్బ
య్యగారివల్లనూవొప్పించెదను... కొప్పరపుసోదరులచే పిసపాటియందు
జర్పబడిన సభయొక్క విషయములుకొందరివల్లనాకు తెలియబడి వాటి
లోనిజమనినమ్ముటకు...వీలులేని...యాస్తుతులలోనినిజానిజములు తెలి
యగోరియుండగా,కారణాంతరముచే నాటిసభకగ్రాసనాధిపతులున్నూ,
అగ్రిహారీకులున్నూ. ఆధునికాంధ్ర మహా కవులున్నూ, సుప్రసిద్ధు
లును నగు బ్రహ్మశ్రీ అమరవాది రామశాస్త్రిగారి సివాస గ్రామము
గు బాలేమర్రి నేనువెళ్లి శ్రీ రామశాస్త్రిగారిని గూర్చి, అయ్యా. . .
గనుకశలవీయగోరితిని, అనికోరగా, నాసుధీవరులిటునుడివిరి,...అవుట
వల్లనున్నూ, ఆసభజరుగుటకు మూలకారకులున్నూ, అప్పటిమా
ఖండం...రున్నూనగు . . . పంతులుగారిప్రోత్సాహంవల్ల నేనాసభక
గ్రాసనాధిపతిపదవి నొప్పితిని, . . . పండితులు అగ్రాసనాధిపతులు
గానుండ దగినకవులు సోదరులుగారని నేను స్పష్టముగ జెప్పెదను- నే
ను వారిని గూర్చి చెప్పిన . . . పద్యములుగూడా శ్రీ . . . గారి...వ
ల్లనని యెరుగుదు, అని అనుచుండగా, అంతకుముందునుంచి అక్కడ
కూర్చున్న వారిలోనివారున్నూ, ఆగ్రామాధికారులున్నూ, . . .న్యా
యైకపక్షపాతులున్నూ, నగు బాలేమర్రి వెంకటసుబ్బయ్యగారిటునుడి
విరి, ,,శాస్త్రిగారూ!నాటిసభ యందు సోదరులనుగూర్చి... పద్యములు
చెపవేటకు మన సొగ్గకయూ, చెప్పకుండినచో బంధుమిత్రులమనసునొ
ప్పింపజేసినవాడ నవుదునని యెంచి ఎట్టకేలకు . . . అనునర్థముగల ప
ద్యములను జదివితిని . . . యీపద్యములు సోదరులు విని. . .తోను
న్నూ వంశీకులతోనున్నూపోల్చి రేకానితమ్మునుగూర్చిపొగడలేదని . .
యిదిగాకబ్రహ్మశ్రీ తిరుపతి వెంకటేశ్వరులకుసంబంధించు, అవాచ్యశ్రవ

గములుసభలో ప్రారంభించుటయేకాక వారి నేమోసాధించెదననియెద గు, . . . అనాదినుంచి హెచ్చుకు ఏనుగునున్నా తగ్గుకుదోమనున్నా పోల్చుటకలదు గాని వీరిట్ల దీనిని కూడా వుపయోగపర్చుటకు తగ దని నేను చెప్పెదను" యీసంగతులు బాలేమర్రి గ్రామములో బా లేమర్రి లక్ష్మీనరసింహంగారియింట్లో దర్చించబడినవనిన్ని యథార్థము లనిన్ని నేనుచెప్పుచున్నాను,

కలవకొలను రామయ్య, వరపురామకృష్ణయ్య, యీనాందారు, పెదపరిమి, మకాం, కొడవటికల్లు, నందిగామపోష్టు. కృష్ణాజిల్లా,

ది 20, November 1913.

వీరివలెనే బ్ర॥ శ్రీ॥ వేదము వెంకటరాయశాస్త్రులవారుగూడ దమయంత రంగము నొకసంవత్సరకృష్ణాష్టమినాడు నెసంగియున్నారు. ఆయంశమును తెలుగు నుత్తరము నేమిటను నుదాహరింప సమర్థులము, లకోటాప్రశ్నగాఁజెప్పుచున్నా రము, వారియంతరంగము వేఱు,ముమ్మాటికిని. వేఱు, వేఱు, వేఱు, దీనినిటులుంచిశ్రీ శాస్త్రులవారిచెప్ప నీక్రింద నుదాహరించుచున్నారము.

(1914 సం॥ జనవరి 8వ తేదీ కృష్ణాపత్రికనుండి)

. . . వేంకటరాయ శాస్త్రుల వారు చెప్పుటలో . . . అన్ని పద్య ములును మిగుల బాగుగానున్నవి లోపములేకనుపించలేదు (ఉభయ భాషలయందును) వీరికి కల సమర్థతను వెల్లడించుచున్నవి. . .

పైయక్రమములలో మిగుల సంశయింపవలసినది, కూచేఁ గుండలీకృత మగుభాగము, దానిఁగూర్చియే శ్రీ శాస్త్రులవారికి మున్నుదాహరించిన సంవత్స కృష్ణాష్టమిత్తరమును వ్రాసినది, ఇంతవఱకు నడచినప్రసక్తియెల్ల మేమెంచఁగినది యే ఇట్టిప్రసక్తి కిడినప్రత్యుత్తరమే చూడరానికష్టఁబాటులతో వచ్చినది, అంద లిసంగతులనే మే మనమానప్రమాణములలన గ్రహించినది, మాయనుపిఁటిలోఁబో రకటున్నచో శ్రీ శాస్త్రులవారు తెలుపఁదగుదురు, వారు సర్వథా పెద్దలు,మాయ నుమానములను బలపఱుపఁ దగుమాటికొన్ని బీజము లుదాహరింపఁ బడుచున్నవి.

ఏలూరు 20-1-1914

"...మహారాజశ్రీ మంత్రిప్రగడ భుజంగరావు గారిలోపల వివా

హాము నాల్గవరోజున మహారాజశ్రీ కొప్పరపు కవీశ్వరులను ...పా ర్వతీపరిణయము చెప్పుమనగా చెప్పినారుగాని యేమీబాగాలేదు గం టకు 75 పద్యములచొపవిన చెప్పినారు, ఆశుకవి శిఖామణి యని బి రుదుకూడాయిచ్చినారు తరువాత ... గారు వీరిని వెంటబెట్టికొని .. దగ్గరకువెళ్లి అడుగగా నిరసనభాషము చూపుటవల్ల మోతేవారిని .. వడితేవారు ఒకసభ చేయించినారు ఆరోజునకూడా బాగాలేదు, ... వీరికివున్న బిరుదులన్నీ స్వశాఖాభిమానులుయిచ్చినట్లు తోస్తుంది ...

గుండు వెంకటకృష్ణమూర్తి.

Ellere, 5—2—1914

తాము వ్రాయుచున్న గుంటూరుసీమ రెండవభాగము తయారు అయిన వెంటనే వి. పి. ద్వారా నాకొకపుస్తకమును పంపించగోరు చున్నాడను కొప్పరపువారికిని మీకునుగల వివాదయందు విద్యావి షయము పరిశీలించుటకన్న శాఖాభిమానమధికముగా యుండుటచే వారు ఆవేశములతో సంచారముచేయుచున్నారు. యీమధ్యయిచ్చ ట మోతేవారి ఆఫీసులో కొప్పరపువారు చెప్పిన ప్రహ్లాదచరిత్ర ఆశు కవిత్వమువల్ల వారి పాండిత్య పటుత్వము న్యాయబుద్ధి కలిగినవారికి తెల్లమైనది ... సభా మధ్యమున కొండగుంటూరినాగభూషణకవిగా రు ప్రశ్నించగా అది తప్పించుకొనుటకు యెన్నోతప్పుదారులను త్రొ క్కియు తుదకు మాకు అంతే తెలుసునని వెల్లడిగా కవులు నుడివిరి ...కొందరు శాఖాభిమానులు ... న్యాయవాదులమని పేరుధరించి .. న్యాయబుద్ధివిడిచి ...అడ్డమువచ్చిరి. ... చిత్తగించవలెను

T. Ramanjulu Naidu. Ellore

కలియుం చేతపూర్వప్రకాశము గా రసనైక విద్యావయోవృద్ధులా నాటిన ఆ సేగి వచ్చి ప్రసంగవశమున చెప్పిన యక్షరము లాయాయియుత్తరములను బార్తగా బలకజులుచున్నవి, శ్రీరాజా భుజంగరావుగారును, శ్రీదాసు గోవింద

శాస్త్రిగారును, శాఖాభిమానులై సోదరులను సుకవులంజేయఁ బ్రయత్నించుచుండు టు లనేకమాయీసభకు సంబంధించినవి కలవు, అందు సంపూర్ణావధాన మొకటి రియుని యోజన్నమునఁగూడఁ * జేయనివారికి 'అవధానపంచానన' శతావధాని, ఆ నుబిరుదములను శ్రీవారు తమయాహ్వానపత్రములందు లిఖించుట యొకటి, సర్వ సామాన్యముగా నేర్పడిన యాశుపోషాప్రయుక్త మగుసభను శ్రీగోవిందరాజుగారు, పరీక్షార్థమై యేర్పరిచిన దానిఁగాఁ బొల్పఁజూచుట వేఱొకటి, ఇదియిటులుండుఁగాక, వీరిరువురును వహించిన శాఖాభిమానము మాత్రము శ్లాఘ్యము కాకపోదు. ఏమనఁగ శాఖాభిమాన, కులాభిమాన, గోత్రాభిమానాదులు ప్రతిమనుజునకు నుండఁదగు సద్గుణములు, అదియటులుండె, ప్రకృత వైవాహిక కవిమండల సభకు సందర్భించిన యీక్రింది పంక్తులం దిలకింపుఁడు.

(1914 వ సం॥ జనవరి నెం 1వ తేదీ, సుదర్శినిపత్రికనుండి)

## వైవాహికోదంతము.

...సుదర్శనీ పత్రికాధిపతియైన కస్తూరి శివశంకర కవి గారిని శ్రీరాజాగారు సభకు నాహ్వానముఁ జేసినతఱిని ఆయనచే శ్రీవారికి వ్రాయఁ బడిన విజ్ఞాపన మీక్రింద నుదాహరించఁ బడుచున్నది...

చ॥ తిరుపతి వెంకటేశ కవిధీవులకున్ మఱి కొప్పరంపు సో।
దరులకుఁ గల్గుచుండెనుగదా చిరకాలమునుండి పాండితీ।
తరతమతాప్రశస్తికయి దంపివివాదము దానిఁ దీర్పఁగా।
నౌరు లెవ రింక నీవు వినకుండిన సత్కవిరాజచంద్రమా.

---

* శ్రీశివాభ్యస్తమః ది. 26-6-13

కం॥ గుంటూరుసీమఁ జదివితి। గంటిన్ గొప్పరంపువారు గర్వోద్ధతులై। గెంటినప్రాంతల విద్య, తర్కంచుకులకు బెండు వారికర్తమె కాదే, తే॥ గీ॥ దూరదేశంబునందున్న కారణమునఁ। బ్రతికెదెమాకు దిక్కుయెవలటెసందు। నవియు సత్యేతరముగూడ నభిలిఖింపఁ। దత్త్వమిదియని తెలియఁగాఁదరమెమాకు, చ॥ అరయక పత్రికాధిపతులందఱు నజ్ఞాలు పంపుతేఖలన్, బిరబిరఁ గూర్చివ్రాయుదురు విజ్ఞశిఖామణులైన నేలొకో, వరువడిఁయున్నయీ నైననఁ బట్టుఁడుగట్టుఁడుగాట,, సం

చ॥ కడు రసవేత్తవీవు బహుకావ్యనిబంధనచాతురీధురీ
ణుఁడవు రమావిలాసుఁడవును స్మృతి యింతకుఁ ద్యాగభోగరా
యుఁడవును నయ్యుఁ దిర్పతిమహాకవియుగ్మము నేల పిల్వ వి
వ్వొడఁగద యర్హమైన తటి వొల్చెదు నిన్నిదినాల కెంతయుఁన్.

వెండియుం బండితకవి మండలాఖండలు లగు నత్తిరుపతి వెంకటేశ్వరులను విడిచి మీరలు గావించు పండితకవిసభ యెట్లు సార్థ యగు? మీరు కవులయ్యును భుజంగరాజులగుటచే మీకుఁ బక్షపాతము విరుద్ధ ధర్మమయ్యెడిని గదా! మీయట్టి చాలినవారు పూనకున్న నీ కార్యమెంత కాలమిట్లు విచారణీయమై యుండవలెను. .........
.....ఇందెవరి కెవరు బెదరుచున్నారో తజ్ఞులకుఁ దెలియవలయును...

---

పైపంక్తు లనేక సందర్భములను వ్యక్తీకరించుచున్నవి. మేము శ్రీవారిగేహమున జరుగువివాహమున కాహ్వానింపఁ బడనివారము కాము, మాకుఁగా వేఱుగ

---

చునం। బరపడువానిపోల్కి-సుగివాస్తవముగ్ గనఁజాలరక్రూటా...కం॥ విసన్ సోదరకవులొగి। మానగరమునందు నైనమాన్యతఁజాలం। గా నుడువుదురఁట యట న। ద్దానిన్ బ్రాసెదను గోరెదను బ్రకటింపన్ దే॥ గీ॥ ఇం దసత్యంపు బ్రాంత నుంతేని లేదు। వారియందున లవమేని పగయు లేదు। సత్యమును వెలిఁజేయు వాంఛన్ దవిలితి। సాత్తులున్నారు పెక్రూండ్రు పదంగములులు,కం॥ ... ముస్త్యాల రాము ముఖ్యుండు...చేసెవేడ్క నష్టాహంబున్,గీ॥ ఆపుడు కొవరంపు పెద్దకవి... పద్యములన్ ...జదువగఁ। ... లేదీతనికిన నిరి తజ్ఞులగు బుధుల్.శా॥ శబ్దజ్ఞానము లేదు నుంతయయినన్ సాహిత్యమున్ లేదితం। డబ్దంబుల్ బ్రథవాదులన్ జదువునట్లాత్మీయపద్యావళిన్।శబ్దం బొకసమంటఁగాఁ జదువునిశ్శంకంబుగా వర్షహో। నాబ్ధధ్వానముఁ బోల్పవచ్చుఁ గవితావ్యాహారమిట్లొప్పనే,క॥ అనిత మలోఁ దమరనుకొని। కనికొ[ప్ర]వపుటతని కనిరి "కవివాటకునైం। దనుఁజాలవీవు చదువుము, తెనుఁగున్ సంస్కృతముఁ బిదపఁ దీర్పునుకవితన్ ...తే॥ గీ॥ మనుచరిత పద్యములుకొన్ని...గొప్పుంగవిగు ప్పె...యందు అపుడిహిహీ యనిమంతలింపఁ... సీ॥ ఒకపద్య స్తాత్కరి- సునఁగొద మనదాని యత్నంబుఁజేయలేదనియెనుగవి, కా

సభ నేర్పఱచినను శ్రీవారందఱతోఁ బాటు మ మ్మాశ్చర్యానందముల పాలొనర్చు, ఇంక ను మున్ను చాలదినములనుండి 'దిఘ్నేశ్వరుని పెండ్లివలె, సాఁగియున్న వేమవరా గ్రహారశతావధాన ప్రయుక్త సన్మానమునకుఁగా గుంటూరు వెళ్లవలసివచ్చినది, ఆయాసందర్భమును మా 'సత్కృతముని' విచారవాక్యములవలన నింతకు మున్నే స్ఫుటముగాఁ దెలిసికొని యుందురు, ఎట్లో దానిని ముగించుకొని శ్రీవారిసందర్శ నమునకు రావలయు నన్న రావచ్చును గాని వచ్చినచో—

'అవధానిపంచానన' యన నేమి, శతావధాని, యన నేమి"

అని సోదరుల నడుగుచున్నను శ్రీవారి నడుగ వలయు నని లోలోపలఁ గుతూహలము పొలెఁడు కలదు, ఈ ప్రశ్నను వైమనస్యమునకుఁ గారణ మగునే కాని తగినసదుత్తరము రాఁదగినది కాదు, కావున నాప్రయత్నము సంక్షేపించుకొంటిమి, ఆయీవిషయము ప్రకృతమున కంతగా సంబంధించినది కాదు, ఈవివాదము శాఖాభిమాన ప్రయుక్తమైనది గా నెంచఁదగదనువిరోధాభాసములు ననేకులుం డరు, ఈ యంశము ధ్రువపఱుపఁదగు ననుభూతాంశము లెన్నో కలవు, అందొకటిమాత్ర మిట నుదాహరింపఁబడుచున్నది.

---

వ్యాహతంబు నుం-క్రి-గడుగఁగా వానిఁ జదువ లేదని చెప్పెనసతముఁడు, ఒగిఁబురా ణార్థంబు- సుకరు కోరఁగ నెప్ప చెప్పుట లేదని చెప్పెమేటి, ఒకరక్షరనిషేధ- మొనరించెమన్న నెమ్క్ర- దంభారముగున నియుడిగెధీరుఁ, తే॥ గీ॥ దిట్టధారణ, పాండితి-నెఱుఁగకనె వధానమునసరుగుకముఁబ-వ్యములఁ జెప్పె! నెల్లజనులిహిహీ? యని-పెల్లుగోలఁ! జేసె రిదె వారియవధాన-సూసుధీంద్ర... ఉ॥ అంతటఁ గొప్రపుం గవి... వెంకనక్ దెగడ... సీరసన- నిప్పుడె... పాయుఁదాయ నెక్క" అనవుడుఁ గవిభయమొదఁగొని! చనియెస్... తే॥ గీ॥ ఆర్యు వీరలుమాపురమందుఁ జేసి, నట్టివని యుదియె పొంది- నట్టి గౌరవంబిదియె వేరొకటిలేదు- వారలవటఁ, బ్రిమదమున నాదునఁ డులుద- బ్బఱలు వినుఁడు... ఉ॥ కావున నతి-విత్వమును గానని యిట్టి కవుల్ వచించుమి, ధ్యావచనమ్ములన్ గలఁత నందకయుందురు గాత మానవుల్ భావమునందుఁ బండితులఁ బల్మఱు మెత్తురు గాత సత్యపుం ద్రోవఁ జరింత్రు గాతఁ బెఱ్ఱతోవలఁ దోఁగక కొప్రపుం గవుల్.

ముదిగొండ నాగవీరేశ్వరుఁడు కశన్ఠుబజారు, సికిందా్రిబాదు

చ॥ ఒకదినమందు గర్తపురికొండొక దాపునఁ గట్టుచున్న పే
టకడఁ గనంగవచ్చె నొకటక్కరి గుణుఁడు నియోగియొక్కఁడం
తకు మును మున్నెతండు విదితమ్ముగఁ జూచినవాఁడు గాఁడు, వి
న్కిఁ కతనఁ బాత్రిగా నెంచెఁగి కేవలసత్పుఁ డితండు మాయెడన్. ౧

ఉ॥ ఆమహితుండు మాయెదుటి కాద్యుతితోఁ జనుదెంచి మ్రొక్కి "సౌ
మ్యా! భవదీశ్వరంబు విని సాదరము దర్శన మాదరింప నెం
తే మదినూరుచుండ సుకృతోదయ మిప్పుడుగాక మిమ్ముఁ దా
సీనుల నీపురమ్మునకె నొట్టులొ తెత్తెఁ గృపాను షంగినై. ౨

ఉ॥ విన మతేటి మిమ్ము మనసారఁ గనుంగొని మాటలాడు పు
ణ్యానకు దూరగుండను గదా! మఱి నేను నియోగినౌట న
యోగ్యుని నయమింత లేక తను యోగ్యత, యుష్మల శక్తి, భూర్తిగా
లోన నెఱింగి యుండి బహుళైకలహంబు విడిపెట్టి రీసునన్. ౩

క॥ "కతికుకుఁ గంగిగోభుగ, విరచింపఁగ నోచి," యంచు విని నెమ్మది నీ
చరితము హలికిఁ బుక్కిటిపురాణ, మనియెంచుకొందుఁ బూర్ణంబెపుడున్. ౪

చ॥ ఇపు డెటువంటి పాణ్డితము లేం జగమ్మున నుండవచ్చు నం
చపరిమితమ్ముగాఁ గలిగె నాలసినమ్మిక, లేనివాని తా
నెపుడును బుట్టనొక్కఁడ యెడ నెట్టులొ బుట్టిన నిలఁ నేర దే
చపలుఁడో యట్టివాఁ డొకఁ డెనంగుటనే జనియింతె నానుమున్. ౫

చ॥ అదియటులుండనిందు మన మందరి కొంకకి తీర్చుకొంగ మి
మ్మదయుగ దర్శనంబునకు వత్తును వెంటనె కన్నులోనిదం
ర్ప్రదుఁ డెవఁ డేని జూచి మఱి యేమనునో యనిసంశయింతు, దు
ర్మదులకు నక్కటా! కలదె మంచియుఁ జెడ్డయునన్న పాక్షయున్. ౬

చ॥ "అతఁడు నియోగిగానఁ దగఁ డాసనసత్కృతి" కంచు మిమ్మవ
లిక్కటి రె వృథాగ నెందులకు తెలిసి కక్ష నియోగివైదిక ప్ర
తతికి, విద్దెయున్న యెడఁ బక్షము యుక్తము విద్దె లేనిచో
వితగవ పక్షపాత మవివేకుల పద్ధతి యట్టివేక దా. ౭

చ॥ అని తన నెమ్మదిం గలుగునట్టి యభాగ్యము నెల్లఁ జెప్పి తోఁ
చినగతి నుమ్ముకోఁ దొడఁగె నీ్వయు లోన రెప్పదానినైనన

జ్ఞులు దురద్వయమంబును బ్రశంస నొనర్చిరు గాని వారలం
బునకు యత్నింపఁ గొంకుదురు మూర్ఖులకిది జగమెల్లఁజెందుఁగా.

ఇట్టినిష్పక్షపాతులను గణింపక మాసోదరులు తప్పుడువ్రాతలు లోనగు కార్యములచేఁ దమకుఁ దోఁచిన నుంకించుచు సామాన్యులను మిగుల గౌరవించుచున్నారు, ఆసృష్టిస్వరూపమింతకుమున్ను 1వ పుటలోన దాహరించిన దయే.(వరం నరసింహయ్య లేఖచూ) మరియొకటి యిటఁ జూపుచున్నారము.

(సుక్తికిముక్తికలు) 8-7-13.

. . . మీరు ప్రకటించిన గుంటూరుకీవు అను అబద్ధపు పుస్తకము పీఠికలో 41 పేజిలో మీపుస్తకమును ది 1-3-13-వ తేదిన నాకు వీపీగా పంపించుడని కోరుచు నొకజాబువ్రాసినట్లు ప్రచురించి యున్నారు అట్టిజాబును మీకు నేనెన్నడును వ్రాసియుండలేదు ఆయుత్తరమును మీరే యాధారమున బ్రచురించితిరో వెంటనే తెల్పవలయును.

పోతిరాజు వరదయ్య, సంతెనూతలపాడు పోష్టు.

---

ఈయుత్తరముఁజూడ గుంటూరు వ్రాసిన వరదయ్యగారే వ్రాసియుండరని మామనస్సాక్షికి వచ్చుట లేదు, అందలిలిపికిని, ఛందలిపికిని లేశమును బోలిక లేదు, అయినను నిజతత్త్వమును దెల్పుటకు నిజమైన వరదయ్యగారు ప్రార్థింపఁబడుచున్నారు. ఆయూహాయాపనము లెల్ల ముందు శ్రీసోదరులు ప్రకటింపఁబోవు 'నారాయణాస్త్రము' లోనగు నేతిబీరకాయపొత్తములయందుఁ జూడఁగలము, తత్ప్రతిక్రియ యగు 'నమస్కారము' వానితత్త్వమును దెల్పఁగలము, కావున నిటఁ జర్చింపవలసినది లేదు, సోదరు లిప్పుడొనర్చుచున్న పరిశ్రమవల్ల *నైన్లైని ప్రకృతచరిత్రబోధకము లగుమాగ్రంథములను మాయింపవలయు నని తప్ప

---

* గుంటూరు 17-2-14

...గడచిన సంవత్సరం ది 14-6-13 తేదిన వేమవరం అగ్రహారం సమీపగ్రామ కాపురస్తుడు...అను వారు మీపేర వ్రాసిన ఉత్తరం వేమవరం శతావధానపీఠికలో నుదహరించి యున్నారు. ఆవుత్తరమునకు వ్యతిరేకముగా ఇమూడు నెల రోజులక్రిందట సోదరకవులు...గారు కొప్పరం వెళ్ళగా వారికి విందుచేసి పద్యము

వేఱొకటి లేదఁట? ఇందులకు వీరు వారివారిపేర వ్రాయునుత్తరములు కడు శోచ్యస్థితిలో నుండుటయు, ఆ కారణమున వీరు వారివారిచే మందలింపఁబడుటయుఁ బ్రత్యక్షముగా మే మెఱుఁగుదుము, ప్రకృతము సోదరు లొనర్చుచున్న.—

‘కష్టము కిష్టారాయనికే యెఱుక’

సర్వథా వారియుద్యమము ఫలించుఁగాక, ఇంతకుమున్నె తమపై యాత్మను వంచించి యవాచ్యములను ప్రచురించిన ప్రబుద్ధులకు వీరు చూపనెంచిన కృతజ్ఞతాస్వరూపము నీక్రిందిసోదరులయుత్తరమువలనఁ దెలిసికొనవచ్చును.

శ్రీ-పోతరాజు లక్ష్మీనరసింహసత్కవికి, ప్రియమిత్రమా! మీ కాహ్వానపత్రికలు వచ్చియే యుండును గదా ... మీకు వినుకొండ, సాలన గ్రామములలో రెండుచోట్లను సన్మానశూన్య మయ్యెను... మీకు ప్రథమముగా శ్రీ- విశ్వతృప్రభువద్య్యని చేసన్మానము చేయింపవలెననియు,... మీ పేరచ్చట వెల్లడిచేయవలెననియు, ... దలంచితిమి,... కాన ... 15వ తేదీ సాయంకాలమున కిచ్చటికి తప్పక వచ్చితీరుడు మీకుఁ జెప్పవలసిన సంగతులనేకములు గలవు,... అదివివాహము... కావున... ధరించు వస్త్రములు, ఉష్ణీష.. చెప్పనక్కఱలేదుగదా,...1-2-తావుల కాగితములు, ఒక పెన్సిలు, ఉండవలయును,...ఇట్టిసమయములో మీరు వెల్లడికి రానిచో నింకెన్నప్పటికిని, ఏల్చూరు, ముప్పాళ్లలో పాపాయికాళ్లు ఎప్పుడు సభచేయింతురా, అని ప్రతీక్షించుచుండవలసినదే కాని వేఱు కాదు,... కాన రేపుసాయంకాలమునకు మిమ్ము రమ్మని కోరుచున్నాఁడ, ... అంతరంగిక మిత్రత్వకారణమున నిట్లు వ్రాసితిని,. .చి॥ నున్నకంటి(గురునాథుని)యొద్ద వివాహోత్సవ పద్యరత్నావళియును మా

---

లచే భూషించి“యుత్తరంలోని సంగతులు నాకు తెలియవు, ఎవరు వ్రాసినారో” మొదలైన సంగతులతో వారి స్వదస్తూరిని నుత్తరం సోదరులు వ్రాయించుకున్నారట...మీకుత్తరం మొదట వ్రాసి తిరిగి యీలాగు వారికి వ్రాసియిచ్చుట చిత్రముగా నున్నది....”

W. V. Subbayya.

పుస్తకమొకటికలదు, దానితో నత్యవసరము, కాన వానిని విచారించి. . . వీండ్రిచే బంపవలెను, . . .

12-12-13 ఇట్లు భవన్మిత్రుఁడు,

కో॥ వెంకటసుబ్బరాయశర్మ.

. . . బాలదాసత్వమునకు (విశ్వనాథునిఁ) బుత్తెంచుము,

---

ఇందుఁ గుండలీకరింపఁ బడిన గురునాథ విశ్వనాథులే గురువిశ్వనాథ కవులు, అనుప్రల్లదులు, ఇట్టేందఱనో సోదరులు కవుల సునర్పుచున్నారు, దూరగులు మోసమున మునుఁగుచున్నను ఏగ్గఱవారు నుచ్చుకొని *నిజమును వెలిపుచ్చుచున్నారు, ఆయీ 'గూడుపుఠాణీ' లోనికొందఱయోగ్యతలను వెల్లువ్వాన ములనే యఖిలవసరస్వతి యుపేక్షించినట్లు వెనుక వ్రాసియుంటిమి, గ్రంథవిస్తరభీతిచే మేముగూడ వారివారి వాక్యముల నెల్లనిందుదాహరింప లేకపోతిమి, విషయమంతయు వ్రాయజాలకున్నను శైలీప్రదర్శనార్థమై కొన్ని యక్షరములను మాత్రమిట నుదాహరించెదము

---

*. . . తమకు హెచ్చరిక అనివ్రాసిన కవీశ్వరులు యేమితెలియనివారు. వారిని గురించి క్రిందవారివిశేషంబులు వ్రాయుచున్నాగము. గురుకవిగారియొక్క బుద్ధిబలము. ఈక్రిందిసంగతులవల్ల తెలియును. ఒకరు 'యేలూరిలో జమీందారుగారికొమార్తవివాహవిషయములో కొవ్వరపు కవీశ్వరులకు యేమి బహుమానము యిచ్చినారు. అని అడుగగా మెడల్సులు యిచ్చినారు ఒకొక్కటి 30 శవర్లు యుండునని చెప్పిరి. యెంతవెడల్పు, యెంతమందము, వుండునని ప్రశ్నించగా అర్ధణావెడల్పు అర్ధణామందము వుండునని చెప్పినారు వారియొక్కబుద్ధిబలము దీనిలో తెలియును. విశ్వనాథము అనుకవికి 10 సంవత్సరములు వచ్చినపిదప 'కృష్ణా' అనమనినయెడల 'కుత్నా' అనెడివాడు యిప్పుడు యితనికి 15 సంవత్సరములు వయస్సు యుండును. ఈసంగతులను బట్టి వారియొక్క సంగతి మీరే గ్రహించకర్తలు. హెచ్చరిక అనివ్రాసినపద్యములు కొవ్వరపుకవీశ్వరులు వ్రాసి వీరల పేరులు పెట్టినారు. విశ్వనాథము అనేఅతను పోతరాజు లక్ష్మినృసింహ కవిగారి సహోదరుడు.........'' (చేవ్రాలు,) 10-1-14.

సోలసగ్రామం, ఫిరంగిపురం పోస్టు, గుంటూరు డిస్ట్రిక్టు.

(1) ...సీ॥ గుర్తింపులేమకడ నడ్డదిడ్డపుఁగూఁతలను గూయుటా యని యనెడివారు. . . . తే॥ గీ॥ తనదు బండారమును మంగళాయియొక్కఁ, జూపఁగా వలెనో యంచుఁ జోద్యమనుచుఁ, బలువిధమ్ములఁ బలికిరి పావ మతని. సరసు లైనట్టియాసభాస్తారు లెల్ల॥ తే॥ గీ॥ లౌకికజ్ఞానహీనులు లక్షణంపు, వాసనను గాంచ నెఱుఁగనివార లెల్ల, సుకవులకు శోభగూర్చెదు సుజను లగుట, వారు చిరజీవులై యుండ వలయుఁగాక॥

---

(2) ...మ॥ కనవయ్యెన్ గడు హేయపద్యతతి తద్వ్యాఖ్యాతకారుణ్యుచే తను నాశించదివిన్నదాదిగను జింతన్ జేయుఁ జొచ్చెన్ గవి, శాని మర్యాదను జేయ హెచ్చుగఁ; గవిత్వం దద్దిగాంచంగ లే, కనుమానం బొక యింత లేక కడు ధైర్యం బొప్ప నుండెం బుధిన్॥ . . . ఉ॥ పాపము . . . లకుఁ బాలుగనయ్యెను శర్మ శాస్త్రియం, చాపలుఁగాక కిట్టులనె యంతట సంతట నైనఁగాని తా, నీపనులెల్ల మానఁ, డని యింత నెయాతఁడు సిగ్గునొందెనే?, యీసని యెంత వాని, కని యెంచెడివారును నైరి వీటిలో॥ . . . సీ॥ ఓదార్పవచ్చిన యోజఁ జేసెది నీకు మర్యాద గా, దని మనలువారు, . . . . «తగని గర్వంబూనెఁ దగినలాభం బొందెఁ గను బుద్ధి నిఁక,, నని చనెడివారు॥ గీ॥ పలువురును బలువిధములఁ బలికిపలికి। యేప్పవానిని నుతిమతియేశిసించి। యొఱ్ఱమున్నుగఁ జేసి రే నేమివాశ్రితు, నెంతిన్నైన స్వభావోక్తికే కొఱంతి॥ . . . సి॥ «పిప్పికూఁతలుగూసి . . . . దినువారెల్లఁ గవులనఁబడ,, రటంచు. . . . తే॥గీ॥ పురమునందలి పెద్దలు పొలుపుమీఱ, నాడి సిద్ధీకరించిరి యంతనుండి, యింటిలోనుండి నెవ్వఁడెంతకష్ట, మబ్బె నాతని కౌరా రీ? యహహ కర్మ॥......,,

పాపము, సోదరు లీపాటికేని మంచి తోవకు వచ్చువారేగాని, మనోహరం బనీ, హిత కారిణు లవ్వార నేమా యుద్ధరించునను ఖ్యాంతి నానకకు లాగుచున్నది

అని చేయుచున్నయధిక ప్రసంగమునకు సుదర్శినీ పత్రికాధిపతికన్నఁ బక్కనిలింక బోధకులుదొరక రనుట నిక్కము, కానియిప్పుడిప్పుడాయనంగూడ నవితరవ్క రించి దూషింప మొదలిడుచున్నవి, సోదరులారా? వానికన్నను మించి ప్రసంగిం చుచున్నట్లు పూర్వరంగమునఁ బెక్కుసందర్భములు చూపఁబడినవి, ఇందు వా రిరిష్టరుత్తరము చదివిన వారికి వారివాచాటత పూర్తిగా గోచరించెడిని, వారిహృ దయమునకుఁ గడు నికృష్టముగా నెక్కినయా 'గుంటూరిసీమ' పూర్వరంగము, ప్రా జ్ఞుల కన్యథాగా దోఁచుటకుఁ గారణమేమో సుంత విచార్యము కాకపోదు గానఁ దద్బోధకములు గొన్నియుత్తరము లుదాహరింపఁబడుచున్నవి.

# అభినందనములు.

తమ సీమ పూర్తిగఁ జూచితిని. కడురసవంతముగనున్నది. తత్రాపి యు క్కించి త్సంస్కారులు, అనుకందమునకు సాటివచ్చెడి యొక పద్యము లేదు,...''

మ॥ అపురారి శితధరాధరేశ్వరగుహావ్యాప్తాతి గాంభీర్యగ
ర్వవినాశిత్వదుదారవక్త్రవిసరద్వాగ్ఝరాన్వీపూరధౌ
తవిరుద్ధాశయపంకపామరహృదాదర్శమ్ములందెల్లఁ గా
కవిఘూకానన ముద్వివర్ణములుగాఁ గన్పట్టె నిప్పట్టునన్. ౧

మ॥ కలుషస్వాంతు లనామకు ల్పకగిధీకాక్రర ప్రియు "ల్పత్యవా
దులు" నా పెద్దలడంగ సాదులయి సూడు లారిల దుర్మంత్రతం
త్రులు గూలన్ దమ 'సీమ' వాస్తవము నుద్ఘోషించుచో నందన
ల్గలరూపంతయు నెల్లవారలకుఁ దెల్లంబయ్యె నుల్లంబులన్. ౨

శా॥ అంభోధ్యాశ్రనభస్పభోచ్చగత సూర్యాలోకసంతప్తులై
జృంభ ల్లక్కుచుఁ గృష్ణలోనఁబడి వే "క్రిందెట్టు మీఁదెట్లు కృ
ష్ణంభట్టై" మటుమాయమై చనిన తుంటల్గొంద ఱవ్వారిసం
రంభం బల్లవడంగఁగాఁ దుదకు సీమ న్బట్టి రీనాఁటికిన్. ౩

శా॥ సత్యాధార మసత్యదూర మగుచున్ సర్వంసహాచక్రమం
దత్యౌన్నత్యముఁ గాంచి సర్వవిబుధాహ్లాదావసంధాయియై
సత్యాశాసులకుట్టు బిట్టడఁచి విశ్వస్తుత్యమై యొప్పు గీ
ష్పత్యుత్కృష్టగమరీతిఁ గ్రాలఁగ నిదన్మత్పీఠము న్సీసమై ౪

కాశీ కృష్ణాచార్యులు.

2-9-13.

శా॥ కంటిన్ గుంటురిసీమలోనఁ గనకక్ష్మాజాత బీజోల్లస
త్ఖ్యాంటాప్యాదనసప్తధీమకవిరాడ్వాంతిప్రభాదక్రియా
లుంటాకౌషధదాతృసత్క్రవిభిషగ్లోకోత్తరోవజ్ఞతా
కాంటక్యావహదుర్జనార్జునముఖాఖండక్రియోద్దండతల్. ౧

మ॥ బళిరే భావత్క్రకపాయపానమహిమంబై జాడ్యమం దాగపుం
జలంబున్నీరు హరించెఁ గర్దకటువుల్ చండాశుధారాశ్రుత
మ్మ్రులనుం దగ్గె బడాయి దగ్గు లపుడే పోయెన్ జాఁడీరి దొంగప్రాఁ
తలమ్రోఁగన్నిఁకఁ బుట్టఁ గూడ దన లంతర్గామ లెల్లున్న వో ౨

శా॥ బండాటంపు మలిమ్లుచాళి మొగముల్ వాయంగ దన్నం బళారి
గుండెల్ గొండొక దాని కుండునై భవద్గుంటూరుసీమాభిధా
ఖండ ప్రగ్రంథిచ్ఛిందదుష్టకవితాకంఠాణికిం దక్క నీరి
బండు ప్సైతము రాలఁగొట్టిన దదే పాపమ్ము విద్వత్క్రవుల్. ౩

శా॥ చుట్టాలం దనియించు పూనిక్ర మెయి హెచ్చుల్ గ్రిచ్చులం గొట్టి యే
లట్టాలుం బయిఁ బెట్టుకోక యెటా కాలక్షేపముం జేయునా
గుట్టుం గిట్టలతోడఁ జిమ్మినది మీగుంటూరిసీమాహ్వయా
రట్టానీతవినీతవీతి నిజధారాచాకచక్యంబునన్ ౪

శా॥ గంటల్ గుంటకుఁ జేర్చి ముస్కెఁ గఁడు మీగారాబు శిష్యుండు దా
నంటుం గాజులోనంగె శాత్రవుల; కయ్యారే "యంత మాత్రంబు గా
నుంటేచా" లనుకొంటి మవ్వ;డిపుడిట్లోరి గాజులన్ రాల్చె మీ
గుంటూర్సీమ కృతిప్రతీతకవితాఘోటీఖురాఘాతముల్ ౫

శా॥ కల్లల్ కొల్లలుగూర్చి లోకము నేటో కన్గప్పి వాచాటపుం
జల్లు ల్గుప్పినదొంగయుత్తరములన్ సంధించి రన్నన్నరే మీ
ఫుల్లస్ఫారవచోరుచుల్గని తమఃపుంజంబు లెల్లేనియుం
దెల్లంబాఱు నటంచు వెలుంగ రెవ మాదేబన్న లోనత్కవుల్. ౬

శా॥ గేహానర్దులు ప్రతికాఖల దురుక్తివ్యక్తి చాటించి నై
జాహంయుత్వముతో ముదంపదంట లాహారి కానఁగానయ్యె నీ
యాహూత ప్రపలాయికత్థనవదః ప్రారంభ నంరంభస
న్నాహంబు న్మదలంటఁ గూల్చవె భవన్నవ్యవ్యపృతవ్యాహృతుల్ ౭

మ॥ గురుధీశాక్రమముఁ జేయునిర్వరను మున్ స్థాపించు మీ శిష్య దీ
గురుగర్వాంధుల వీడు బెట్లు తగు? వీగ్గాపెట్టునందాఁక, నెం
దరయం జెల్లముకొండ మిత్రంగఁగలవైర్యా వార్యుఁ డిక్కొండకా
వ్వరము న్నీవు నటన్న మాట కలదే భావింపుఁ డోసత్కృపుల్, ౮

శా॥ అన్నా? యెన్నివతాళఁ బోయిరి త్వదీయానూనకీర్తి ప్రకా
శౌన్నత్యంబు హరింప దస్యు, లపు డాయా దాగ్లలోఁ గంపఁ గొ
ట్టన్నిక్కంబుగ మిక చెల్లు నురు లీటాటోటులం 'బట్టి కొం'
డన్నం బట్టఁగ లేర యందునన కాదా? వారి కాఠీరముల్. ౯

శా॥ జల్లింబల్లిదు లెత్తువారలఁట! యానత్కృత్య పెట్టుండునో?
చిల్లు ల్వెల్లని నామహే తెలిపెదుం జేఁ ద్రిప్పినంగా దె పా
ట్లల్లంతన్ బయికేగుదెంచు నటు పై శస్త్రంబొ? యస్త్రంబొకో?
తెల్లంబే, చిరజీవి యా నటుల మీ స్త్రీవింపుఁ డోసత్కృపుల్ ౧౦

ఈ పద్యములు ..నాశరీరము చాలశోచ్యావస్థలో నుండుటచే నింతటితో నంతరింపవలసివచ్చునేమో యనుశంకచే నిప్పుడు పంపుకొంటిని నాయందుదయయుంచి వీనిని గ్రహించి నన్నాశీర్వదింపుఁ డని కోరుచున్నాను.

రాళ్లబండి, వెంకటసుబ్బశాస్త్రి.

---

Guntur

......నిన్నటిదినమున నామూలాగ్రముగా తమసీమంజదివితిని చదువునపుడు ప్రత్యక్షరము మానగగుర్పాటు కలిగించె ఇది అతిశయోక్తి కాదు కొన్నికొన్నిభాగములయందు తాము యాథార్థ్యమును వెల్లడింప వ్రాసినవ్రాతలు చదువుచో నాకు గన్నీరుపొడమె విశేషించి కొప్పరపు తమ్ములజాబు ఘట్టమున మీరు చేసిన కష్టము, మీరు వెళ్లినపోకలు, తిక్కనను మెప్పించినవి భారతపు భక్తియంతయు మీకొక్కరికే యలవడినది అపరతిక్కనయని మిమ్ముదలంచుచు మీపాత్రమును గన్నులనద్దికొంటిని ఇంతకంటె నాసంతోషము వెల్లడింపలేను ప్రతిపత్తులైనను నీగ్రంథమునుభక్తిశ్రద్ధగా శిరసావహించితీరవలయుననినానమ్మకము

B. Lakhmikantum.

"...గుంటూరుసీమ చేరినది దానిని...అందుకొంటిని, దానిని చదివిననాటినుండి యు నాకు కలిగిన్న యానందమును మీకు వ్రాయజాలను. మీరు వ్రాసిన్ని వ్రాతకున్నూ మాగుంటూరులో అన్యాయముగా అక్రమముగా జరిగిన్న అల్లరికియేమి భేదము లేదు. తమరు వ్రాసిన్ని పుస్తకమువల్ల మాగుంటూరులో 'సత్యవాదుల,మనియు,...దొంగ వేషములు పెట్టుకొని సంచరించుచున్న వారియొక్క డంబము అణచినది అని నేను రూఢిగా వ్రాయుచున్నాను. మీయొక్క పక్షము వారియొక్క...కట్టివేసినది ...,"

11-4-13 గుంటూరు. మాటూరి బసవయ్య.

చ॥ తిరుపతి వేంకటేశ్వరులు తెంపరులై మనకొవ్వపుంగవీ
శ్వరుల వృథాగ దూఱిరని వ్రాసెదు వారికిఁ దారతమ్య సం
కరముగఁ బల్కువారలకుఁ గాములఁ బత్రికలందుఁ బేర్లు ధీ
వరులకు 'రామకృష్ణ,యన వచ్చును గుంటురుసీమ నెంతయున్. ౧

ఉ॥ ఎక్కడి వేంకటేశ్వరుఁ డిఁ కెక్కడి తిర్పతి! రామకృష్ణులే
దక్కఁ గనీరు వారిఁ, దగఁ దక్కఁగ నిచ్చినఁ గొవ్వపుంగవుల్
నిక్క విదల్పఁగా గలరు, నిశ్చయమంచని వ్రాయుచున్న య
వ్వాక్కులు వ్యర్థముల్ నలుపువారల మిమ్ముల నెన్న శక్యమే. ౨

సీ॥ ధువిమహాకవులతోఁ బోరిననసుధవింపక తప్పునా? యంచుఁ బల్కువారు
తిరుపతి వేంకటేశ్వరు లనఁ దిరుపతి వేంకటేశ్వరు లంచు వినుచువారు
ఆత్మకూరాదిరాజాస్థానగతకథాభాగంబులను జ్ఞప్తిఁ బట్టువారు
ఎదిరింప మునుపు వాయినిఁ గట్టినట్టి పెద్దలచరిత్రలు మదిఁదలఁచువారు 3

తే॥ గీ॥ నిన్నగాకనె మొన్ననిందించినట్టి, రామకృష్ణులు దృష్టాంతరంబటంచు
సారెఁ దలపోయఁ జేసె గుంటూరుసీమ,విబుధమండలమంత వ్యాపించువేళ.

మ॥ ఎలమిన్ గొవ్వపుజల్లిసీమ,యును మీ రివ్రాయ గుంటూరు సీ
మలఁ జేఁ బట్టె నిజంబుఁ దేల్చుకొని నమ్మన్ వచ్చు సత్యంబు ని
శ్చలచిత్తంబున, నంచుఁ బూనితిమి యీసాహిత్యయుక్తుల్ ? నిజా
గులునన్ వైదికులన్న నొక్కటియె మాకున్ వెక్క లింకేటికిన్. ౪

సోదరకవులు { దూపాటి తిరుమల శేషాచార్యులు.
వేంకటరమణాచార్యులు. 6-5-13

...గిరశ, గుంటూరుసీమలయొక్క భాగములచ్చుముగిసినతోడనే నాకుబంపుటకొరకు, నాపేరునరిజష్టరుజేసికొని...కృతజ్ఞతాబద్ధునిగావింపవేడుచున్నాను...నిన్నటిదినమున, కొప్పరపువెంకటసుబ్బారాయకవిగార్లుగారు మమ్మదేరగా గుంటూరుసీమవలన, వారి సుస్వభావమునెరిగినవాడనగుటచే, అయ్యా? గుంటూరుసీమందిలకించితిరా? తమజల్లిసీమయేమైనదని యడుగ, నేమేమో, ప్రగల్భములం బలికి, జల్లిసీమ, నెలదినములలో వచ్చుననిరి...గుంటూరుసీమయొక్క పూర్వరంగమును తనివిదీరగాంచితి, కొప్పరపువారి యసత్యప్రకటనలును, తమసత్యనిర్ధారణలును, మధురసుధాధారలొలుకు తమకవితానైపుణ్యమును నాకేగాక సర్వాంధ్రులకమందానందము నొసరింపక, మానదని ఘంటాపథముగఁ జెప్పకతప్పదు

మాకరాజు నారాయణరాజు. గుంటూరు 17-4-13

గవర్నమెంటుట్రయినింగుస్కూలు.

...గుంటూరుసీమ, చదివితిని. అఖండమగు మీకవితయందలి కథావిషయగమనము అత్యద్భుతముగనున్నది. ఈకథా సంవిధానపరిపోషణ ఆంధ్రవాఙ్మయమునందు ఒకరిద్దఱు సనాతనకవులయందు తిక్కన, పినవీరభద్రుఁడు, తక్క లేఁతి మొదలఁగనుపట్టదు..."   రుక్మాపూర్ణమఠ్   తిరువళ్ళూరి 2-7-13.

రాయప్రోలు సుబ్బారావు.

...గుంటూరుసీమ పూర్వరంగమును గ్రంథమును... సందుకొంటిమి...సదరు గ్రంథము మాసంశయములను బోగొట్టి నిజమైనవిషయములను దెలియఁబఱచినందులకు మేమెంతయుఁ గృతజ్ఞులము. "నిజమునిలకడమీదదెలియు" ననులోకోక్తికల్లగాదుకదా? వేయేల! సర్వవిధముల యీగ్రంథము సప్రమాణముగాను, బక్షపాతరహితముగను, చరిత్రాత్మకముగను, వ్రాయఁబడినదనుటకు సందేహములేదు. దీనింగాంచియైనను గల పాశనులు మౌనముద్రను వహింతురుగాత.

Secunderabad Daccan. ఏ. యస్. రామకృష్ణులు. 30th March 1913

ఉ॥ చూచితినండిఁసీమ, పరిశుద్ధవచోనిచయాభిరామ, వి
ద్యాదతుర ప్రమోదఘనధామ, యథార్థ కథానకోక్తి ము
ద్రాచణనామ గాత్ర్యకవి తంత్రప్రహితప్రవృత్తి దేవథామ, యం
బాచరణాంబుజాతరసబంభర శ్రీపతి వేంకటేశ్వరా. ౧

శా॥ ప్రాచీనక్ష్మాభుదగ్ స్థితాంధ్రకులవిప్రాగారనిలాలేంద్రమై
వాచాదోషవిముక్తరిక్తజనతావక్త్రాశ్రితవ్యాసారమై
భూచక్రోపకృతిప్రసూనలతికాసుస్ఫూర్జద్వ్యసంగతుర్వై
తోఁచెన్ గుంటూరు చరిత్రయుగ్మము కవీంద్రశ్రేణి చూడామణీ. ౨

కం॥ గిరితనూ! యత్యద్భుత, ధీరులవనఁ దేల్చె 'సీమ' తేల్చె నహిమార్థ
శ్రీరాజులవన; నార్యులు, చారుప్రజ్ఞులు భవత్ప్రశాంతికి మెచ్చన్. 3

భాషాత్రియశాలి. 22-4-13 గుంటూరు అగ్రహారం

D. Ramaswami Sastri.

ఉ॥ దైవముఖమ్ముఁ జూచి సమతన్ వహియించి చరిత్రయుగ్మమున్
భావవిదుల్ సెబాసనఁగ వ్రాసితి రౌనను శైలిఁ గాను, మి
చేవ యథార్థ గౌరవ విశిష్టము 'శిష్టజనైకవేద్య' మీ
దేవరి భవత్ప్రతాప మతి దృశ్యదరిప్రతిబంధకం బహూ.

సీ॥ సకలలోకమ్ములకు సత్యసత్త్వ మిట్టిదనుచుఁ దేల్పంగఁ దామువ్రాసిన చరిత్ర
'సీమ' నాకొండుప్రతి వీ.పి. చేరఁజేయ, వెంకటకవీంద్రములకొదవే విధములఁ.
మారంగంటి వీరరాఘవశాస్త్రి. 24-8-13

...గుంటూరుసీమ, యనువివాదాంశగ్రంథమును నామూలాగ్రముగా జదివితిని సోదరకవులకును మీకును గలిగిన వివాదసందర్భములో మీకేమి లేనట్లు యీగ్రంథమువల్ల యథార్థము బయలుపడినది... ఉత్తరరంగము గూడ... బంపగలందులకు ప్రార్థించుచున్నాను, ఖరీదు ఎంత యున్నను నరేముందుగ పంపుమని సెలవిచ్చిన బంపెదను.

చించినాడ వేంకటరత్నశాస్త్రి. బెజవాడ 29-4-13

సీ॥ నిరులఁజెన్నొందు గుంటూరుసీమ ప్రథమ, గంగ మునుగాంచితి ప్రాంతరంగుఁ దైతి,
వెలయనుత్తరరంగము వేమవరశ, తావధానను వీ. పి. గా దయనుబంప,
గోరివందములు నేలు, కోర్కెపిటు. చివుకుల పిచ్చయ్యశాస్త్రి.

స్కూల్సూపర్వైజరు, పొదిలె, నెల్లూరుజిల్లా, ముకాం తర్లుపాడు 21-7-13

చ॥ కనుఁగొనలేక మీప్రతిభఁ గల్లు లల్లిన ప్రల్లదంబులన్
గనివినియుబ్బవందిరిఁ డొకందు శతంబునకైన నన్నెరి యుం

దిశల దిక్కటాహముల నిండి పయిన్ బయిఁ బొంగి నింగిఁ బా
సిన భవదీయకీర్తిలహరిన్ నిలువంగ నెవారలోపెదర్. ౧

చ॥ అనవదలు కూళలేరొకొ యహంయుతులై తమసాటియూసుపో
వ నుడువులిత్తు పలుకులను వంచనగల్గనె? "యూరకుక్క హా
సిన యెడ జంగమయ్య కిలఁ జేటగునే?,, యను లేను విన్న నీ?
యనుచుఁ బరాకుగుల్లెనగరాని నగరాని మొగమొత్తనిత్తురా. ౨

ఉ॥ "అక్కన మాదనల్ వెలఁగునందల మెక్కనరవ్వ సాటికిన్
నిక్కుచుఁ జేరుఁ గట్టపయి నిస్త్రపతన్ వెస నిల్పుమాడ్కిఁ, దా
రొక్కటరెంటఁ బామరులయొద్ద రహఃకుహనావధానముల్
జక్కనొనర్చి రన్నఁ దమసాటికి వత్తురె తక్కఁగైనరుల్. ౩

చ॥ అనవసరంపుఁ జిన్నకు సహంయుతులై విఫలోరుశాఖ దాఁ
పెనఁగొని ముద్దడించు పెనుపేరుల సీటుఁ గలంచినట్టి రీ
విన యవిలేక శాలుతిం కెఁబెగ్గల వీడి రహస్యలంబులన్
గొనఁగుట మాని యిప్పటిన 'గుంటురిసీమను' మెచ్చి కొంగాదగున్. ౪

కం॥ సారతరహృద్యపద్యను, ధారసుపుష్యంది గీరతము బలెనరయన్
మీరచిత, సీమ, సరసం, బై రాజిలె నఖిలనూతనసంపన్.

రామడుగు సీతారామశాస్త్రి. 14-1-14

..."గుంటూరిసీమ" చేరినది... మిక్కిలి శ్రమకోర్చి ఆయా పత్రికలయందలి విషయములను ముందెన్నడో గ్రంథము వ్రాయవలయునని సేకరించి గ్రంథముగ యారు చేసినందువల్ల తమకు 'చాణక్య' లను బిరుదు సార్థకమైనదానినిగా దలంచుచున్నాను. తాము నిజములని వ్రాయించిన విషయములెల్లను నేను పత్రికలయందు చూచినవగుటచే యిందుమీరెంతమాత్రము అనృతము వ్రాసితిరని నేతలంపను.

వేమూరి సుబ్బరామశాస్త్రి. ఆళ్లమూడి 6-6-13

గీ॥ అంతియే కాక నారాయణశాస్త్రి యొకఁడు, బయలు వెడలి గుంటురిసీమపటిమ నెల్లఁ
జించి చెండాడి వెనుఁ జూపఁ జేయునట్టియొం, కేమిపురికెక్కు గుంటూరుసీమ వగ్గ
సీ॥ కాన నారాయణశాస్త్రి మ్మగ్రమ్ము యాటు, మూఁడు నేయకుమున్నె సమ్మోదముల
నారయన్ గోరినాఁడఁ గుంటూరిసీమ, లోని యుత్తరరంగమ్ము లోకవిదిత.

తెలికెపల్లి రామచంద్రయ్య. 25-2-14

శ్లో॥ ... పూర్వరంగ, మమలం దృష్ట్వాఽఖిలం మానవ
వ్యాప్యం తే మోదము పైతి సంత్యజతి శాఖాపక్షపాతాదికం॥

శ్లో॥ కార్త్యాయన్యై నమస్తం వ్రికథిత మను జాత్యైక దేశ ప్రగల్భా
నూయాశాఖాధిమాన ప్రకటితపశగాశక్తదోర్దర్పదస్యం..."॥

శ్లో॥ ... శాఖాం విజానాతి హి నీతి బాహ్యకః॥

శ్లో॥ రాజ్ఞాంగృహేషు ధనశూన్యగృహేషు సర్వం త్వద్వాహ కాంశ్చిదభవైర్త్య వమా
న్యుస్యేవ, తద్వత్ర విత్వరచనాసు వసంతి బహ్వ్యః పాండిత్యవైభవమిదం తు వి
చారణీయం॥ భమిడిపాటి అయ్యప్పశాస్త్రి. 4-4-1913

మండపల్లి లింగాలపోష్టు, కృష్ణాజిల్లా.

మ॥ హరనారీ చరణాబ్జ చింతనపరంధానక్త హృద్భృంగరీయు
త్తరరంగం బెవుడబ్బునోరియనుచు నత్యాసక్తుఁడై వేంకటే
శ్వరదైవజ్ఞుఁడు దానినే మదిసదా భావించుచున్నాఁడు కా
వరయం బొప్పఁగఁ బంప వేఁడెదఁ గవీంద్రా! యిమ్ముద్రణాన్వైన చోన్.

ములుకుట్ల కోటీశ్వరః. 9-7-13 యింకోల్లుగ్రామం

..."గుంటూరుసీమ" యను గ్రంథములు ఆరు కాపీలు V.P. ద్వారా తను నంతతొందరలో నాకు పంపఁ బ్రార్థించెదను. ఉభయభాషాకవిత్వమహాకవులగు తాము ప్రకృతవర్ణనంత యుకలికాలము పైదోసివేసి..నంతలో... మాహాత్మ్యవిము... అధికమగుననియు. పెద్ద లనుకొనుటను విని విశదపఱచుకొంటిని

మన్యం సీతారామయ్య. 2-4-13
టీచర్. టవును హైస్కూల్ గుంటూరు

...గుంటూరుసీమను చూచినాను అందునిజానిజములు తప్పక తేలుచున్నవి. యిట్టి వర్యమును దెలుపు యీపొత్తము దేశమంతటను వ్యాపింపచేయుటకు భగవంతుని సదా ప్రార్థించుచున్నాను. బొడ్డుపల్లి శేషయ్య. బోర్డుస్కూలు, మాష్టరు.
మాందపాడు 27-3-13

స్థాలీపులాకన్యాయమునఁ జూపితిమే కాని మావద్ద నున్నసామగ్రిలో నూ ఱవవంతుగాని చైకొన లేదు, సరికదా? వారినామములుకూడ నుదాహరింప లేదు, పాదుకర్మము ప్రతివిషయమునకును గ్రంథవిస్తరభీతిచే మమ్ము వెనుదీయిం చుచున్నది, పీఠికలో నక్కడక్కడ నుదాహరించిన ప్రతివిషయమును నేదో యొకటితక్క నిక్కమైన లవలేశముగాఁ జైకొనినదియే కాని యేదియును బూర్తిగా జైకొననేలేదు, ఈలోటు రాఁబోవు 'సమస్కాగ' గ్రంథపీఠిక తీర్పఁగాక యని యింతతో విరమించుచు నిఁక నిందలితప్పులం గూర్చి కొంచెఁ కర్పించుచున్నా రము, ఎచ్చటనేని యతిప్రాసములు, వ్యత్యస్తము లగుటంగూర్చి ప్రాజ్ఞులు గణిం పరు, అది భ్రాంతిమూలకము, అనివార్యము, దానింగూర్చి యుక్తులకు గోచరించి నంతగ్రంథకర్తకు గోచరింపదు, ఆవిషయముకని పెట్టుటకుఁ బాండిత్యముతో నవసర ము లేదు, యతిస్వరూప, ప్రాసస్వరూపములను దెలిసికొనుటకు సరిగా 5 నిమిషము లకన్న నెక్కుడు కాలము పట్టదు. అట్టి స్వల్పవిషయమును గూర్చికూడ దినంబు లు గొట్టువారు నేఁడు బయలుదేఱుటచే నీకాలమునొక్కుడుస్థితికిఁ జాల విచా రపడవలసియున్నది. పత్రికలు, హితకారిణీమనోరంజనులు మాకుఁదప్పులు చూపవలయునని యెంచి పైరీతి తప్పులనే యన్వేషించి యవాకుచవాకులను బల రుచున్నవి, ప్రథమముద్రణము నందలి స్ఖాలిత్యముల నిటీవల సవరించితి మను మాటకూడఁ బాటింపక యీపత్రిక లూరక ప్రేలఁగ మొదలిడుట మఱియును విచా రణీయము, స్వాత్మదౌర్బల్య ప్రకటనమునకై తమంతఁదామే పలువిధముల సా క్ష్యము నిచ్చుచున్న యీపత్రికలు చూపు తప్పులెట్టివో తెల్పుటకుఁ బ్రకృతగ్రం థమునుండి కొన్ని యుదాహరించుచున్నారము.

"వి। ద్యామహేంద్రులు పశ్యశబ్దముపైని సారెకుఁ గొందఱు

ఇందు విశ్రమము పొరఁబడినది, దీనింబట్టి యజ్ఞతను సమర్థింపనెంచుచో తి॥ వెం॥ కవులకు, యతియననేమో తెలియదని కాని, అక్షరజ్ఞానము లేదని కా ని, మొఱుఁగవలసి యుండును. ఈమాట విశ్వసింపఁజేయుట కడుఁగష్టము, ఇట్టి ప్రయత్నమునకుఁ బాటుపడువారి నేమనవలయును? మఱియు.

డం।బలరు నియోగి వైదికులు నందుచునుందురు.

(పూర్వరంగము 4వ పుట 6వ పద్యము చూ)

ఇందుఁ బ్రాసముపొరఁబడినది, పైపద్యము రేఫప్రాసకము, కాళ్ళన, అల

రు, ఒకయు, అంతు, ఒంతు, గా మార్చికొన్న పరిపోవచ్చును, యతివిషయమున 'కర్త్యకర్తయు తప్పగాదని కొందఱు' అని సవరించుకోవలెను. ఇట్టి భ్రాంతి ప్రయుక్తములగు స్వల్పలోపము లెందఱిచేతనో యెన్నిసారులో సంస్కరింపఁబడు చువచ్చినను భారతాదులయందుఁగూడ నిప్పటికిని స్వాచిత్రముగాఁ గానవచ్చు చున్నవన నన్న చాదులలెక్కయేమి, భ్రాంతినశించినఁగాని యీలోపములునశింపవు, అది ప్రపంచముతో పాటుండఁదగినది, బ్రహ్మాదులుగూడ దానికిదాసులు, ఇదివిషయాంతరము, ఇంకను వ్రాయవలసినవి చాలనంశములుగలవు, వ్రాసిన వానివలనఁ దక్కినవి యూహించుకొందురుగాక, పూర్వరంగోత్తరంగములలో సూత్రప్రాయముగా నాయీవివాదము సంబంధించినయావద్గాథయు నిముడ్చఁబడినది, అది అననచర్చయు, అంతము వేమవరావధానపరియుక్తమగు సమ్మానమును గనియెయిుఁగునది, ఆసమ్మానసమయమునందలి పద్యములు మాత్ర ముదాహరించి విరమించుచున్నారము.

చ॥ తిరుపతివేంకటేశ్వరసుధీకరయుగ్మ మలంకృతంబు చే
సిరికదే! కంకణంబులఁ బ్రసిద్ధులు నల్వురు చెన్నయూను ల
బ్బురమును సంతసంబు నెదఁ బొంపిరివోవఁగఁ జూచుచున్నయం
దఱనయనంబులం దవి కనంబడుచున్న వదేమి చిత్రమో.

తి॥ శా॥

ఉ॥ గోడకు వెల్ల వేయు టది గోడహితమ్మును గోరి కాదు మో
మోడి భవత్కృతూహలము నోముఁగ సింగపుమేల్మిబంగరుం
బోఁడిమికంకణమ్ము లివి పూనుచునుంటిమి యిందు కర్హుఁడౌ
వాఁ డెవఁడో! యెఱుంగఁగలప్రాజ్ఞులుమ్ముఖ్యలునేఁడు చూడఁగన్

వెం॥ శా॥

శ్రీమత్పరదేవతాయై నమః.

# గుంటూరిసీమ, ఉత్తరరంగము.

శ్లో॥ ఉన్నతం పద మవాప్య యో లఘు. ర్హీలయైవ స పతే దితి బ్రువన్
శైలశేఖరగతో దృషత్కణ. శ్చారుమారుతధుతః పతత్యధః॥ ౧

(రసగంగాధరముచూ)

శ్లో॥ యద్యపి నదతి సరోషం, మృగపతి పురతోఽపి మత్తగోమాయుః
తదపి నకుప్యతి సింహో, విసదృశపురుషేషు కః కోపః॥ ౨

(అలంకారశేఖరముచూ)

శ్లో॥ సంత స్సచ్చరితోదయవ్యసనినః ప్రాదుర్భవద్యంత్రణా
స్సర్వత్రైవ జనాపవాదచకితా జీవంతి కృచ్ఛ్రం సదా
అవ్యుత్పన్నమతిః కృతేన నసతా నైవాసతా వ్యాకులః
కృత్యాకృత్యవివేకశూన్యహృదయో ధన్యో జనః ప్రాకృతః॥ ౩

(కువలయానందముచూ)

(సదుపదేశము)

చ॥ వలదు నియోగివైదికవిభాగము, కొందలు మున్గుదాన, వ
ర్తిలుఁడు యథానుపూర్విగ, విధేయులు విద్యకుఁగందు శాఖకుం
జల మిడ నెంచి సద్గ్రంథమును వ్రాయఁగఁ ద్రోచు టదేటితెల్వి, పూ
ర్వులహృదయం బెఱుంగుఁ డని బోధ యొనర్పఁ గదమ్మ శాంకరీ॥ ౧

చ॥ వలదు నియోగి వైదిక విభాగము వల్ల దనర్థ గోష్ఠి, ము
ఖ్యులను విదగ్ధులన్ సరిగఁ దూఁచెడి తక్కెడకై ప్రయత్నమూ,
వల దపలాపముల్ గిలుక వల్లదు వల్ల దటంచు సంగికే
వలదురితంబుగా సదమలాత్మకలార్థ గుణిస్ ఘటింపుమీ॥ ౨

చ॥ కలకని గోర్కులం బడిన వారెవరున్ దుద నెగ్గలేద, యీ
కలియుగమందుఁ గూడ సత్యము నై శాంతుఁడు గాని యసత్యమన్నఁ బె
ద్దలకుఁ బ్రవర్తి లేదు ఋజుధర్మము పట్టి చరింపుఁ డంచు మూ
ర్ఖుల మనీకొల్పు పెద్దలకుఁ గొండొక బోధ యొనర్పు మంబరో. ౩

## గ్రంథప్రవృత్తి.

చ॥ సత్య, మసత్య, మంచు మనుజన్ములమంచికిఁ జెడ్డకున్, సదా
చార్యము సేయుచుండెడి పదార్థము లందొక దాని కింకొకం
డత్యయమున్ ఘటించెడి యథార్థపదార్థము నిల్పయోగ్యులన్
బ్రాజ్ఞులు వేఱొకందు నిలువన్ బ్రయతించుచునుంద్రు శాంకరీ. ౧

చ॥ నిలిపిన నిల్వఁ జాలఁ దనిత్య మసత్యము, నిల్పకున్నను
న్నిలిచి యనంగఁ జాలినది నిత్యము సత్యము, సత్వరప్రకా
శకలన లేదే నిమిత్త మది గావలెఁ గావున దానికై మహా
త్ములవచనంబు లూఁత గొని పుస్తక మియ్యది సేతుమంబికా, ౨

ఉ॥ సోటుకుఁ గాలదోష మది సోటియొడన్ గొఱ గాదు కాన నై
ప్పాటను యుక్తి సేయుదు సపక్షత గల్గదు తప్పుతోవలం
దాఁటెడివారిరజ్జులు వృథా, ఋణ మిచ్చి యుపజ్ఞఁ దున్ దిష్ట
తోఁటి నైదిర్చి పేర్చి కవిఘుంబరుఁడున్ వెలుఁగొందు నంబికా. ౩

మ॥ మనవాఁ డెవ్వఁడు? సత్యముం బలుకు సంపల్లక్ష్మి, యన్యం డెవం
డనృతం బాడెడివాఁడె, యీనియతికిన్ న్యాయైకదృష్టుల్ ప్రభుల్
దనియన్ బ్రొద్దిద రన్యులో? మొఱకులై "తాఁ బట్టు కుందేటికిన్
జనుఁ బాదత్రయమే" యటన్నను డికిన్ దానానుదానాగ్రణుల్. ౪

మ॥ ధనమున్ జూడరు వేషభాషలకుఁ బందల్ పోరెల్ జంక రౌ
వ్వని కేగౌరవ మంతె కాని యధికత్వం బొప్పఁ గాఁ జూడ న
జ్ఞసులన్ దక్కుఁ దదన్యులన్ మనమునన్ జర్చింపఁ గాఁ బోరు, ధీ
ఘనులంచున్ జననీ? ఋతం బడఁచు ప్రాజ్ఞశ్రేణికిన్ దెల్పుమీ. ౫

## పూర్వవిద్వన్నాగరికత

శా॥ *"మీరిద్దల్ ధన మిచ్చి కొన్నయది మీమీపోకలెల్లన్ ధనా
శావిద్ధంబులు పూర్వనాగరిక విద్యాభ్యాసముల్ వేఱు, త
ద్వ్యాఖ్యాస్ఫూర్తులు వేఱు, వారు ధనకై దైన్యంబు నైకోరు మీ
తీరీవల్ వారికి నైంత రాని దని యుద్బోధింపుమీ శాంకరీ. ౧

శా॥ పూర్వాచారులవిద్దె నేర్పుగుణలుబ్ధుల్ వారిమర్యాదలె
సర్వోత్కృష్టముగాc దలంతు రిపు డాచారమ్ము లే మున్న వీ
దుర్వారుల్ గనc బోరు, దూర్వ లెనయా దుర్వాసుతో నందు రో
శర్వాణీ! యిటువంటిరోగులను లక్ష్య ప్మేల నేయన్ వలెన్. ౨

*ఆంధ్రభారతి యను పత్రికనుండి.)

## ప్రాచీన గురుశిష్య పద్ధతి.

శా॥ బెంచీ లక్కఱలేదు "గేమ్సు" మొదలౌ "ఫీజుల్" విన న్రాళ్ళపాష్మం
చున్ నిర్ధనుc బ్రోచిపుచ్చరు గురుల్, "ఫ్యా"షైన నే లాభమిం! దంచున్ నేమము
లేదు మీ చదువునందాలోక మీలోకమున్ । గాంచన్ వచ్చెడివారెవ్వారల! మిము
మ్రొక్కన్ జెల్లు నెకాలమున్॥ 1. ఉ॥ ముక్కల నక్కలం గుఱిచి కోర్కెc
బాటేల్ల గుఱించి శాక మీ । రెక్కడc జూచినన్ ద్విజగదీశ్వరర్క్షుని దేశ
విన్ మహా । ఫక్కీకతైం నటించుసురవాక్కులు శిష్యులకిచ్చి వారి దౌ । వా
క్కునను దేహమున్ భవముc బావనమున్ బొనరింతు రొప్పగన్॥ 2. ఉ॥ చెప్పు
లకాళ్ళు ముండితపు శీర్షము శూన్యలలాటమున్ మఱిన్ । గొప్ప బదాయి వేషము
లుc గుచ్చులపాగలుc గోట్లుc గంఠమం । దొప్పెడి పట్టముల్ గలుగు నుజ్జలు శి
ష్యులు నీకు లేరు మా । యప్ప! చిరాయువై బ్రతుకు మమ్మరో వేదమ! నీకు మ్రొ
క్కెదన్॥ 3. ఉ॥ చాపలె యాసనంబులcట; జందెములే వరవారవాణముల్ ।
పావము పావcజోలుసదివట్టులు శాలలు; పుణ్యలోకముల్ । చూపెడి మాలికల్
మెడకుc జుట్టినపట్టము లర్థమిదియే । ప్రాపగు జీత మిట్టి గురువర్యుల శిష్యుల
మ్రొక్కుటొప్పదే॥ 4. క॥ ధనవంతులకన్నను ని । ర్ధనవంతులె ప్రీతిపాత్ర
తములకు శిష్యుల్ । వనమాలిc గొల్చుచే చదువు, ఘన మాలిమి నైగదు మీకు నంజలి
నేతున్॥5. సీ॥ అరుణోదయ మ్మగునప్పుడ మేల్కొంచి యాత్మాను సంధాన మా
చరించి । అవగాహులకేగి యట స్నాన మొనరించి రవి క్రియామనుని కర్తవ్యము

## టాటోటురటకుఁడు

ఉ॥ కొట్టి సుశానవాం బదియుఁ గొండొక కొంత వహించు నైవ్వనిం
బట్టఁగ దానిఁ గుట్టునలదీసుని నాలుగ్రుయు వెన్కఁ దీయు నా
పుట్టుగుబమ్మచారి యెటుబొంకిన నేమగుఁ? నట్టిబీపురుం
గట్టులు గిలుగ్రువ్రాఁతలకు గౌరవ మొక్కఁడి దమ్మ? శాంకరీ. ౧

మ॥ ఘటచేటీకరనీచశాబకలనాక్రాంతంబు కర్ణద్వయం
బఁటే నానానృతపాతశాంచితవృథావాంకార పంకాంకితం
బఁటే చేతం; బటువంటివాఁ డొకఁడు పేరానించి టాటోటులన్
రటియింపన్ గటువానుగా కవియు ధీరవ్రాతముల్ చూతురే. ౨

---

లానం౫। తముఁ బోలివర్తింపఁ దగుశిష్యగణములు వెంబడిరాఁగ గృహంబుఁజేరి నిన్న దండెమ్ముపైనించిన నీరాగ్రి పుట్టముల్ ధరియించి భూతిదాల్చి॥ తే॥గీ॥ దేవ తార్చన మొనరించి దేవదేవ। నామపూర్వకముగ వేదనాదమును ద, దంగవి జ్ఞానమును శిష్యులనువదింపఁ, గాల మేగించు పూజ్యుల గారవింతు. 6. చం॥ నృపతులు వచ్చి దూరమున నిల్చి నమస్కృతిఁ జేసి పూర్తిగాఁ, దపమును వేచియా జయిని దగ్గఱకుం జనదెంచి 'మీకు నే। ది పనిగాు తెల్పుఁడీ' యిపుడె తీర్చెద మన్న "మాకేమి లోటులే, దపరిమితంబ సౌఖ్య, మనునట్టి తపస్వుల మిమ్ముఁ గొల్చెదన్॥ 7. ఆ. వె. పంకజాలితోడఁ జనుదెంచునట్టివి, ద్యార్థిఁగాంచి బ్రహ్మయరుగుదెంచి, నట్లు సంతసించి యన్నమ్ము పెట్టు పతివ్రతా మణుల నుతింతు భక్తి, 8, ఉ. "వారలు మీకు విద్యనిడవారము లేమిడఁ జాలము., యటం, చాలని పేర్మి దేవుగతి నారని భుక్తినిబెట్టి విద్యపైఁ। దీటవియాస్థఁ జూపెడి విధివ్రతిమానుల నగ్రిపారఫుం, బాలుల వారిగేహినులఁ బాయనిభక్తి నుతించి మ్రొక్కెదన్॥ 9. శా. ఏరాజుం గన నిచ్చలేమి 'నెటులో యీపొట్టఁ బోషించియో। తీరం గావలె' నంచుశైత్య్య మది నెంతే శ్లాఘ్యమంచెంచి యా, చారం బొప్ప గృహంబు లేగి వెనుకన్ భాత్రావళుల్ రాఁగ సం,సారంబీఁదుచు విద్య నేర్పెడి మహా పంనక్రర్తలన్ మొక్కెదన్॥ 10. కం॥ భృతకోపాధ్యాయులఁగని, మతిలో నేవమ్మగాంచు మాన్యులకున్ బ్రో, క్నత వేదశాస్త్రవిద్యా, రతులకు నతులిడుదు రాజరాజనతులకున్॥ 11. మ॥ శుచియా వేషము శుద్ధమా మతము సంశుద్ధం

ఉ॥ "ఆవులు దూడలుం గలుగ నార్యుల గుంజల కేల" టా నెవం
డీవిషయంబు నేమఱుఁగు నింతకుఁ దన్నెవఁ డీసడింపఁ దే
పో విడుచుఁడీ జరిత్ర మన బొంకులు బూతులుఁ గూడ నౌనుకో?
కావల మేడ? సత్యపుఁ బ్రకార మదేడ? విచింపు మంచి కా.

ఉ॥ ఇట్టి వృథా ప్రజల్పకుల హీనపు వ్రాతలు కీర్తికామినిం
గట్టుదు నాపై "కాళ్లకు రిగడ్డ" నటం చొకమూల నాఁగుచోఁ
బట్టపగంటఁ జొక్కులపిశాచము వెల్లకపోదు "తో డొంగ"
రొక్కటియుఁ గాకపో దొకపరుం డలతాను వ గాకపోఁ"డింకన్. ౮

---

ము దేహం బని । దర్శనీయం బగు పాంచభౌతిక రిమ ప్రదవ్యంబం దనాసక్తి పూ । ర్వచరిత్రంబులయందు భక్తియును ఛాత్ర శ్రేణిపై రక్తిగ । ల్గువరు ర్వేదుల సాంగుల న్ నిరతమున్ లో నెంచి కీర్తించెదన్॥ 12 మ॥ ఘను లుద్యోగులు వచ్చి "మీ సుకునకున్ గన్యమణిన్ పేటులె । ధనధాన్యాదులతో షనిచ్చెద" మనన్ దత్ప్రస్యగ్రేకో మనం । బున నిష్టంబదిలేక "మీరలతులుల్ పూఁబోఁడి మీకన్నె సే । మనఁగా రిప్తుల" మంచుఁ దప్పికొనుమి ప్యగ్రింతుఁ బుష్పమ్ములన్; 13. చ॥ ధనమును భూమియున్ దమకుఁ దామయి యిచ్చెడి రాజు లుండ "నం । దనులకు విద్య రాదు ధనధాన్యవశంవదులైన" నంచుఁ దై । కొనక సెటో కుటుంబమునకున్ భృతి గూర్చుచు నిస్పృహత్వమే । ధనముగఁ గాలమున్ గడపు ధన్యులఁ బూర్వుల నాత్మ నెంచెదన్॥ 14. ఉ॥ రా జరుదెంచునప్పటి కరంటులతోఁ టకు గొప్ప ప్రతప్పత । మ్మాజన పాలుఁ జోయ్యఁగని । "యార్య! కృతార్థుఁడనైతి మీకు నన్ । ర్యాభజము లెక్కలే దయిన భూమిగొను ద్రవ్యమొ స్వీకరించి మా । తేజముఁ బెంపుఁ" డన్న గణుతింపని సూరుల నాశ్రయించెదన్॥ 16, ఉ॥ "పుట్టిమెట్టులో యిచటఁ బుట్టినయూరెటు వీడవచ్చు ని । ష్పట్టున నే వసించి బుధవర్యులఁ జేసెదఁ గాక శిష్యులన్ । పట్టెద నేన యన్న" మని పేదతనంబనుకోక దాతలం । బట్టి స్వశిష్యులన్ బెనుచువారి నుతించి యఘంబు త్రుంచెదన్॥ 17. ఉ॥ పెట్టెలు లేవు కల్గినను బీగము నున్న విభూతినంచియే । పట్టుదొకండు భూతి నిడు బంగరపుంగని గాఁగ రాజరా । బట్టులు శిష్యవర్గమున కన్నము విద్యయు నిచ్చువేలుపుం । జెట్టుల మధ్యరూత్తములఁ జెప్పి మఱొక్కరి నెట్లు చెప్పెదన్॥

తిరుపతి వేంకటేశ్వరులు.

ఉ॥ జాణిది నూరు గాద యలజానిది నాల్గ-యుఁగాద, తోఁచిన
ఖ్యాపరుఁడే ననత్యములనే నొగడించును, యట్టివాఁడు శ్రీ
జానిస్వనామ మూనినను జందన మూనిన రాసభంబె మా
రానఁ బరిత్యజింతు రలవ్రాయసకానినుదుల్ బుధాగ్రణుల్. ౫

ఉ॥ ఉన్నది యున్నయట్టులుగ నూపిక మీఱ లిఖింతు మంబరో?
కన్నపుదొంగ వ్రాఁతలప్రకారము నోటికి వచ్చినట్లుగాఁ
బన్నము, బన్న మాగిలుకువ్రాయనకాండ్రశిరాన నుంచి వి
ద్వన్నుత మైన మార్గమునఁ బంపెడిభారము నీది యీాదెసన్. ౬

(త్రిశంకుస్వర్గము)

చ॥ అతనిని దూఁగి యందు రెవఁ డల్లవసిష్ఠగవీప్రసవంతికై
మతి చెడి పోర యోడి మతిమత్తముఁడై తప మాదరించి బ్ర
హ్మత యొక కొంత గాంచె నలయాతఁడె గాధిజుఁ డాతఁ డిచ్చె స్వ
ర్గతి నొక రాజసూతికి సురప్రభుఁ డొప్పమి గాగ్రహించుచున్ ౧

ఉ॥ గడ్డము మీసముల్ పెరిఁగి గాధిజుఁ జేయవు వేసి నేసి యా
చెడ్డమునీశ్వరుం డొకని శ్రీవతియన్నను జేర్పఁ బోయి తాఁ
బడ్డ పరిశ్రమంబు భగవంతుఁ డెఱుంగుఁ గృశాస్యుఁ డన్యునే?
అడ్డఁడె యింద్రుఁడే దావయిక ఘాంశ మెఱుంగని వాను లేరుగా ౨

(పౌండ్రికవాసుదేవీయము)

ఉ॥ ఉండుఁ జగమ్మునందు మును పుండినయట్లె యుండు వాసు పె
క్క్రండ్రు, వృథాభిమానమునఁ గర్వ మెఱుంగక కొంద రొట్లొ చే
కొండ్రు వమానముల్ దమకుఁగూడని బిరుదుల్ ధరించి; యీా
* పౌండ్రకవాసుదేవుల నెవండు గణించు వచింపు మంబరో? ౧

---

(*హరివంశోత్తరభాగమునుండి.)

క॥...అనిమిషమునిఁ యిట్టులనెను నాతనితోడన్,, ఉ॥...నీదు వాక్యముల్, మానవనాథ? యన్నియును మానుము కానివి నాకుఁ జూడఁగన్,, క॥ హరియు కృష్ణుఁడ? నీవె కృష్ణుఁడ?, హరికిని నీకును విశేషమరయఁగ భూభృ, త్వరమాణువుల

(గౌతమీనది—సెలయేఱు)

ఉ॥ కొండలు డీల బండ లాగఁ గొట్టుకపోవుచుఁ జేల గౌతమీ
చండతరప్రవాహ మది శాశ్వతమై భువిఁ బర్వ నెన్నఁ డీ
కొండలనుండి వచ్చి యడఁగుచుఁ సెలయేటి ప్లట నూరుఁ బేరు లే
కుండఁగ "దివ్యటీసరస సుందెడిదీపములో" యనం బౌరిచేఁ. ౧

ఉ॥ అంతన పుట్టు నంతటనె యాఱుఁ గడుచుఁ రయ మెవ్వఁ బొఱు ను
కిృంత నెడల్పుఁ బొద్దు గలయే యది యే సెలయేఱు, దానిపై
నెంతొ మహాప్రవాహముగ నెల్లపుడుఁ బ్రవహించుచుఁ బవి
త్రాంతరమై తనర్చెడి మహానది గౌతమియుండు శాంకరీ? ౨

---

కుఁగలయని 'పరికింపవు' హరికిసిపు ప్రతిరూపుఁడవే,... తే॥గీ॥ బలవదుడుగుము నిన్ను వాసుదేవుఁ, డందురే బుద్ధియుతులు నన్వహివాస, సిద్ధమైవాసుదేవాఖ్య నెల్లెనట్లు, లుర్విలోపలఁ దత్తులౌఁ డొరుఁడు గలఁడె,, క॥ నీచక్రము నీశంఖము, నీచాపము నీగదయు నీఖడ్గంబును, నీచాగోపితములు విను, చూచిన నపుడురు వీరి శూరులు ధరణిఁ,,...క॥ నవ్వెదు వాగల నెఱుఁగవు, క్రొవ్వున నిటు వలికె దేలొ గోవిందుని నీ, వెవ్వనిఁ గాఁ దలఁచితివతఁ, డువిద్విష్టారెడు భవన్మదోద్ధతి యడఁచుఁ,,.......వ॥...నై నేయుండు(సాత్యకి) అట్టహాసంబు సేసియతనికిట్లనియె ......తే॥ గీ॥ ఆదిదేవుని పేరు చిహ్నములు పూని । నంతటనె యాతనికిఁ దుల్యుఁ డంద్రెదెనిన్ను, సింహకవచంబు దొడిగినఁ జెనఁటియుక్రు, గంధ గజగంధమున కును గలదె నిలువ,,...వ॥ ... పొందుపరిందు...ఒకదూత నాదైత్యదమను పాలి కింబసిచిన,,...సీ॥ ... తిరిగి తంతటఁ బోక తేఁకువమాలి నాపేరుఁ జిహ్నము లుఁ గల్పించికొంటి, వాసుదేవుఁడన... నేవకా,... బ్రతుకవలతేనివినుము... చక్రమాదిగ విడిచి మత్పాదములు పూడిగి, నడికి చనుదెమ్ము నాశరణమ్ము సొరఁగ,, వ॥ అనియిట్లు దూతముఖంబున వెడలిన విమతువాక్యంబాకర్ణించి ... కమలలోచ నుండు వానింగనుంగొని సీ॥ ననునట్టులరుగుదెమ్మనియెఁ గావున నెల్లయడియాల ములతోడ నరుగుదెంతు, వినుతచిహ్నమ్ములు వీడుమన్నాఁడు గావునఁ జక్ర పూర్వతఁ దనరువాని, దనమీఁద విడిచెదఁ, దనశరణముఁజొచ్చి మనుమంటగ లదుగావునఁ గడంగి, తనశరణంబె పెంపొనరంగఁ జొచ్చి నిర్భయుఁడనై భూరి

(చ్యవనమహాముని)

ఉ॥ కొండలు బండలుం గలిసి గొబ్బున నెంచి సపక్షపాత మూ
ఖండలుచేత కత్తిరిడఁగా గరుడుం డిడెఁ బక్షపాతియై
యుండియు నీకుమాత్ర, మదియుక్త చ్యవనుం డిడఁ, డాత్మశక్తి యి
ట్లుండు నటంచుఁ దెల్పుటకు నూజగదంబ కృణీకరించుచున్ ౧

కం॥ తనబలము నెదిరిబలమును, గననిక తన వజ్రిముష్టిఘన హేతియు కీ
ర్తిని గోలుపోయెఁ గొడవ, ల్గనిమొన నటు లాచరింప నది యేమగునో. ౨

---

సంపదహారింతు తే॥ గీ॥ ధరణినెందుఁ జేరఁగలవాఁడు గాను నాకు, దాఁటవచ్చునె తనయాజ్ఞ దడయకింత, వట్టునేఁడు నెల్లిటిలోన నిట్టులముగఁ, జేయఁగలవాఁడనంతయుఁ జెప్ప మీరు,.... వ॥ ...అద్దేవుఁడు దివ్యగంభీరస్వరంబున నతనికిట్లనియె,, సీ॥ పౌండ్రభూవర! నీవు భావమ్మునందు మదీయాంకములు మోవఁదిరితేని, నాపాలికేతెంచి నమ్రుఁడవై యేను నీవాఁడ నాకిమ్ము నీదుచిహ్నములనని వేఁడినలలి శాశ్వతంబులై చెల్లునువెల్లివై చెట్ట చేసి. తింకనైన వినీతి నేతెంచి వేఁడుము ... వ॥'' నీవునన్నురమ్మని దూతచేతఁ జెప్పి పుత్తెంచిన నీదెసవచ్చి తగినబుద్ధియుం జెప్పితి, నిట్లు సేయుము...అనిపలికినఁ బౌండ్రుండతని కిట్లనియె,, మ॥ అవనీనాథులనెల్ల నుద్ధతుల గర్వాంధ్యం బడంగింప నేనవతీర్ణుండ, నెఱుంగవేయకట! మిథ్యావాసుదేవాహ్వయం, బవినీతిన్ ధరియించి కొందఱకు మోహభ్రాంతి పుట్టించెదీ, యవలేపంబు నెఱింగి కావె నిను దండార్హుండుగాఁ జూచితిన్,, తే॥ గీ॥ నాకువెఱచి వైరాన యానంబు సేరఁ, గొంతకాల మమ్మెయిఁ దప్పఁ గుర్రింకిపోయి, తీవులేకున్నఁ జూచె మహావిభూతి, నెఱయవచ్చితివు నీయూరనెఱుకనైతి,,...క॥ పగతుఁడు చక్రమువైచిన, నగధరుఁడు సుదర్శనమున నదితుత్తుములై, జగతిస్థలిఁ బోరఁగెను న,ట్లుగఁజేసె నమస్తజగములును ముదమొందన్,,...వ॥ ఇట్లుంగిఁ బగతు నపగతనమస్త సాధనుంగా నొనర్చి యమ్మహావీరుండు. తే॥గీ॥ ఏమిరా! వాసుదేవుఁడ నేనయనుచుఁ, జెప్పికొనవచ్చునే? యుంకఁ జెపుమ నాకు,...వ॥...గరుడ చరణ ప్రహారంబులఁ గ్రక్కుమగరుడలాంఛనంబగు తదీయ ధ్వజదండంబు ఖండంబులు సేసి...,, (విస్తరముఁగాఁ గోరువారు హరివంశోత్తరభాగము ఉపఆఖ్యానము చూడఁదగు)

(శాళింగులు)

ఉ॥ అంగమునిండ భూతి నిడి యల్పపువస్త్రము గట్టి చెంబు చే
లం గొని శుద్ధసద్ద్విజులలాగు నటించుచు నెందుఁ బోవు శా
ళింగులపోల్కి నేఁ డకటు? లేకు లనేకు లొకింత నేరు పెం
దుం గనకే వధానిబిరుదుం దలఁదాల్తు రదేమి పాపమో? ౧

ఉ॥ వేషము పొట్టకోస మటు వేసిన వేసులు గాక యీరసా
భాసులు నిక్క మెం ద్విజులఁ బట్టుక "మీరును విప్రులే? మిము
భూసురు లంట తప్ప మముఁ బోరునఁ గెల్చినఁగాని మీకు మీ
భూసురవాదు మెప్ప" దని మోఁగుదు రేమిటి కంబ? శాంకరీ. ౨

(లూత)

ఉ॥ అంబరమందు *సాలెపురు వాదరు వింతయు లేక ప్రేలుచుం
దం బొకయప్పు తోఁచు నది తథ్యమె? తా దటమున్నె యల్లియుం
చుం బహుతంతుజాల మది చూపున నంటుక యుండు దాని వా
రంబు మొగంపు దారపుఁ బరంపరతోఁ గలుపుల్ దిగంబడున్. ౧

ఉ॥ నేయను గాత లూత యది నేర్పిన నేఁతగఁ బొట్టకోస మా
నాయము; బట్టకోసము జనంబు కువిందుని గోరుఁగాని యా
మాయపుఁబుర్వు నేఁతకయి మానస ముంచునె? యుంచుఁబో? యెటో
కాయమునందుఁ గప్పికొనఁగా, నది వచ్చునె? ముట్ట వచ్చునే. ౨

---

*21 వ సెప్టెంబరు 1912 సం॥ కృష్ణాపత్రికనుండి

ఈఁగపులి

తే॥ కీటకములందు మిక్కిలి కీర్తిఁ గంటి। నీఁగపులి యంచు రందఱు నెల
మి నన్నుఁ! గాదె యంచును మది వృథా గర్వపడకు; నరసులదివిన్న నసుబురు
సాలెపురుగ?, కపటమున నేదొ యొకవస్త్రగదను బన్ని, యీఁగలను మానవుచ్చు
ట నీఁగపులివి। కాని యెదురుగ నిలఁబడి కలనఁ గెలిచి। పేరుపొందిన దేమి రూపింత
లూతరే। ఎట్టులో యొకరీతి నీకీబిరుదము। కలిగె నామాటలటులుండు కలిగినంత।
మాత్రమున నూర్ణనాభ మాకుతియిమిత్రము, తలను దాఁటిన గర్వంబు దాల్పఁదగునె

ఉ॥ అల్లిన దానికే మరల నల్లును, గ్రొత్తవిధాన నల్లఁగాఁ
జెల్లదు సాలెపుర్వునకుఁ జేతయుఁ గాదది యెన్నిసారులే
నల్లినయల్లికే మరల నల్లెడి దానికె నంతసింత మా
యల్లిక యెందుకేని గొఱమైనది గాదుగదా మహేశ్వరీ. ౩

(నీరసాశుఘోషానిరసనము)

చ॥ ఎఱిఁగియు గ్రామ్యపుంగయిత కేమను బాల్పఁడబోదు మేము కొ
వ్వర మొకవేళఁ బోరికి నథాస్తలికిన్ జనుదెంచెనేని; శాం
కరి! యది కాదుకూడదని కంకణమమ్మ! ప్రసక్తి దీరుసు
త్తరపు క్షణంబునన్ మరల దానిఁ ద్యజించెద మాజ్ఞ యిమ్ముగిన్. ౧

చ॥ ఎలమిఁ దురుష్క నిందగిలి యేగిన నాతికిఁ బ్రీతిఁ గొల్వ మా
క్రైలుఁడు తురుష్కతాప్తికయి కట్టిఁడిమార్గముఁ బట్టు భంగి వెం
గలులకుఁ బ్రీతిగొల్పఁ గలకాకవితం బురుడింప నెంచి క
శ్మలమగు గ్రామ్యధాటి కొడిసా చెడి తప్పను నైఁపు మమ్మరో. ౨

ఉ॥ తప్పులఁ దోఁపనీక పొడఁదంగలశాస్త్రము గప్పిపుచ్చు నే
ర్పొప్పనమా దదాబిడగఁ జాప్పశరాకలఁ బోలు పద్దెముల్
గుప్పఁగఁ జేయు పొయ్యెడలఁ గొంకు ఘటింపక పెట్లొ నాఱులన్
జెప్పినదే మహాపదవి సేయుము మాయము గ్రామ్యవక్త్రముల్ ౩

ఉ॥ కష్టముగా నెటో భవదఖండకృపామహిమన్ము కల్గి నీ
ముష్టికవిత్వమధ్యమున ముద్దులు మూటలుగట్టఁ జాలు ని

---

నీవ రాకతిముమునకును నీయశముకు! నీదువిమదంబునకు లోనవీళుపొచ్చు! వలయు నీజాతివార్మర్వ తలయుఁగాక! యింక నెవ్వరు మెత్తురో యోఁగలపులి!, యెన్ని రోలా గొప్పకీటము లున్నవి సుమి! వానికేమియు గర్వంబు గానఁబడదు, నెదకి రత్వంత యల్లికల్లుదువా లేదా! మేలు నీదు గర్వము పట్టఁజాలకుండెఁ,జాలునింతటి నుంచైన సాలెపురుగ?,బుద్ధి తెచ్చుకొని నయాన బుజము లెగరవైచి కొసటచాలించి గర్వంబువిడిచి! భద్రముగనుండు మిదియు నిబ్రతుకు తెరువు.

విప్పర సోదరకవులు

ద్దుష్టపుఁ బద్యమున్న నది తొల్లి రచించిన దంచుఁ, వారి సం
తుష్టికి నల్లు కాదనుచుఁ దోఁపఁగఁ జేయుట యెట్లు శాంకరీ. ౪

ఉ॥ గిరగిరఁ ద్రిప్పమ్రోఁగెడిఁ బకీరుకరమ్మున సుక్రుయంత్ర, మా
"కిరకిర,, బాలురన్ దనువఁ గిల్గ్రుసుభంగిమె యావ్యసైన చోఁ
బరపరలాడుచున్ గవితఁ బాడెదడావిడిగా నటంచుఁ బా
మరులు నుతించుపూనికయు మాన్యతఁ గాంచుఁ గదే మహేశ్వరీ. ౫

మ॥ స్వరవర్జ్యత్వమెఱుంగకే పొరిఁబొరిన్ సంగీతముల్ వ్రాసి యె
వ్వరు మెప్పింతురు! గాయకోత్తములు వహ్వ నాఁగ; నట్టే వర
స్వరసందర్భము శ్రోత్రపేయతయు సౌశబ్ద్యంబు లే కెట్టులో
వికచింపన్ గవితల్ శ్రవోయుగళికిన్ విందుల్ ప్రసాదించునే. ౬

చ॥ "పదనిస, సానిదానిపద, పస్రరీసరి, గామ గారిసా,
సదగద, నీరిసారి. దరిసా, గరిసా, నిరిసా. రిపా, రిసా,
గదగద, పాదపాద, సదగా, పదగా, నిదగా, దగా, దగా,"
యిది యొకగానమేని యెదియేనిఁ గవిత్వ మగున్ మహేశ్వరీ. ౭

ఉ॥ "చేసినదోసముల్ బయలు సేయఁగ నెంతువె! దుష్కవిత్వ వి
న్యాసము బైటఁబెట్టుటకునై గమకించెద వేల" యంచు దే
వాసురయుద్ధముల్ గెలిచినట్టిఁడు పండితరాజు చేత నీ
వీవ డిలంగఁ జేసి మము నెందుకు దూర్చెద విందు శాంకరీ. ౮

ఉ॥ ఎంచి పురాణులైన పదునెన్మిది వర్ణ్యములం గుణించి వ
ర్ణించి కథానుగుణ్యముగ నించి రచించియె యుంచి రంచుఁ బ్ర
శ్నించిన చో నదుత్తరము చెప్పుటకున్ దగనైన యుక్తి దోఁ
పించి యనంతరమ్ము నడిపించుమి యీకృతి కో మహేశ్వరీ. ౯

చ॥ కవివరులెల్ల మేలనఁగ గ్రంథములన్ రచియించి కీర్తిపుం
జముల జగమ్ము నుంచెడి ప్రశంస ఘటించియు నేఁడు కీర్తిపుం
గవులకతమ్మునన్ రసము గన్పడకుండెడి దుష్కృతాలు కా
కవితకు మమ్ముఁ బాలుపడఁగా నొనరించెదె మాలదైవమా. ౧౦

చ॥ కవియను మూడువందలఁట? గంటకు డెబ్బదివందలంట! త
త్కవులకవశమ్ము చెప్పుటకుఁ బూనిన వారిని బుట్టఁజేసి యె
వ్వరు నరసాకుశల్యసనముల్ బచరించు మదీయవక్త్రముల్
“బడబడ” మ్రోఁగు “తామమరహా” నుసరించెదవమ్మ యీశ్వరీ. ౧౧

ఉ॥ వృత్తవిశేషముల్ చెడి వివేకము పాకముదప్పి సద్గణా
యత్తతఁ దక్కి శయ్య యొకఁ డెంతగఁ బొంతగ సంగ్రహించి యే
పొత్తున రోయకే పలుకుపోకడ నేరిపి మాదుకైత న
వ్యత్తరమైఁ జరింపక నుమూలగఁ జేసెదె మాలదైవమా. ౧౨

చ॥ తొరతొర గ్రామనామములు తొంబదిమో తదిదో సహస్రమో
కరవర ప్రకృతిప్రకరము వాగెడి విప్రవనిమోదివై ఖరిన్
కరచర నూరు జార్చుటది సత్ప్రవిధర్మము గాదటంచు నీ
వెఱిఁగియు దానికై మనము నేటికిఁ గొల్పెదవమ్మ శాంకరీ. ౧౩

ఉ॥ అక్కట! నీరసాకృతిన సందముఁ జందము లేక యొట్టులో
నుక్కులు ప్రమింగుచున్ వెడఁగు గొల్లలనుద్దుల నెంతపాడినన్
దక్కునె “కైత” యన్ పదవిదానికి, “గాడిదగంపెడూఁక వాఁ
డాక్కిన నేమిలాభ” మగు బొంకక తెల్పఁగదమ్మ శాంకరీ. ౧౪

ఉ॥ అబ్బెన మేలసేయవలె నంబరొ? తంబుర, యొంటికంటి త
బ్బిబ్బు మృదంగ, మిద్దియనె వేషముపట్టిన లోటు గాని యా
బొబ్బిలిపాటగాంద్రతలఁ పుం గొలువంగల పాటుకైతమున్
నిబ్బర గల్గి పండితులచే నుతిగాంచెడి కోర్కి యున్నచోన్ ౧౫

చ॥ కవితయుఁగాని సంతతియుఁగాని జనించిన యుత్తరక్షణం
బవిని నశించెనేని ఫలమబ్బునె? గర్భభరమ్ము దక్క, నా
యువు లవమేని లేనిసుతు లొక్కసహస్రము కెక్కుపాటులో
శివ! శివ! పుట్టనేమి యనుఁ జెప్పఁగదమ్మ, మదంబ శాంకరీ. ౧౬

ఉ॥ అతుకవిత్వమందు రస మారయ రాదని యప్ప నెప్పు నో
యీశకుటుంబినీ! జనకమే లిఖియించిన బంధిత్రిందనే

నాశముఁగూడ వ్రాయుటది నల్వకు నమ్మత మౌనుగాక క
ర్మాళియమే స్రవించుటకు నక్కట! దీనికి భేదముంతునే, ౧౮

ఉ॥ "మాదని తేరఁజాలు సుకుమారుఁడు, కన్నులు చేరఁదేని, బం
గారము మే"నటంచు స్మృతి గాంచిన బాలున కేద్భుతంగి వి
స్తారరసమ్ము గల్గుటయు సంభవ మందెదుఁగాక నిల్వఁగా
నేరని కోపహాతుకవి నేరుపులేటికి మాకు శాంకరీ, ౧౯

చ॥ పలుకుల కల్కి నేర్పిన సుభాషితముల్ జతఁజేని కచ్ఛపిన్
బలుకఁగఁ జేయ దానికి సుపత్రితిగా స్తుతివిందు సేయుచున్
గలకలలాడు కంకణవికస్వర సుస్వర మట్టులుండు మా
పలుకులనర్చదే యనుపబాడిగ బండరవంబు లీశ్వరీ. ౨౦

చ॥ కలుషితమైన నీ ధ్వనుసు గాఁ బ్రవహించెదునన్లై తప్పఁగై
తలు దొరలున్ దదాబిడిగఁ; దజ్జల కెట్లు రుచింపనౌ, శర
ల్లలితకళావిలాసవిమలమ్ములు సత్కమలంబులో, రస
జ్ఞాలకు రుచించునట్టివ యగున్ హితమాను కవిత్వ సూక్తికిన్. ౨౧

‡(తలకుఁదగనివ్రాఁతలు)

మ॥ కవితాతత్త్వరహస్యవేత్తృతకునై కష్టించు నుత్కృష్టవి
ద్వవివేకుల్ కులగోత్రనిందకులు, వేదాచారపారంపరీ
దవవహ్నుల్, సకలాన్నభోక్తలు, సమస్తస్త్రీకుటుంబుల్, మహా
సువివేకుల్, వితరీత మీతెలివి విజ్ఞుల్ రోయ కెట్లుందురే
కవులివ్వారి గణింత్రురే వీరిలాగా లోకం బన్న నేఁ డంబికా. ౧

‡(మే 10 వ తేది 1913 వ సం॥ కృష్ణాపత్రిక నుండి)

# చరణాయుధప్రశంస.

ఒక భాషాభిమాని:—

ఈ పోట్లాటకు అంతంలేకుండా ఉన్నది. ఈ కవులు శోక్యనుకూడా మించిపోయినారు. కురుక్షేత్ర యుద్ధమైనా ముగిసేటట్లున్నది. కాని యీ కవుల కలహం మెప్పు డారంభమైనదో దానికి విసుగు విరామము లేకుండా ఉన్నది. అంత

ఉ॥ దుర్మతముల్ కదుం బ్రబలి తొందర గొల్పెడునట్లు, ధర్మపు
న్మర్మ మెఱుంగునార్యు లవి మాపినయట్టి కవిత్వతత్త్వవి
త్కూర్మికి లాగగా వలెఁ గు కావ్యము; తాదృశధర్మకార్య మే
కర్మ మెఱుంగఁ జాలనియకర్మపరుల్ నిరసింప నేమగున్. ౨

ఉ॥ జన్మము లాగి పోయెనుగ యశస్సుల సత్రము లాగిపోయెనో
అన్నము మాల మాదిగల దండజకుం బ్రియమై తనర్చెనో
మున్నుల కాలు భార్య లయి తోసము నందెనొ పోడ శిష్టసం
పన్నగృహస్థపుత్రికరపంకజ మంటెనొ వీరియార్యులన్. 3

ఉ॥ వినది కాదు కాని దగు నం చది దేశము నుద్ధరించు నం
చేనరమాత్రులో గెలుకునేవపుత్రాంతల కూఁతమై యశో
ధీసులఁ బాక్యపండితగతి న్మతిఁ జాన్పెడి జ్ఞానులన్ మహా
ధీనిధులన్ వృథా దెగడు తెల్వులవిల్వల నెంచ నేటికిన్. ౪

---

కంతకు కక్షలు ప్రబలుతున్నాయి. ఇరుపక్షములచుట్టు గ్రామసింహాలుచేరి గర్జన ము మొదలు పెట్టినాయి. ఈపోట్లాటల నాపించే ప్రభువెవడుకనపడడు! వీటివిషయమై ఆంధ్రపత్రికలు జాబులు ప్రకటించకూడదని దొరతనము వారొకచట్టం చేస్తే బాగుండును. కవులకే బుద్ధిలేనప్పుడు నావంటివారేమి చేయగలరు?

(మే 15 వ తేదీ 1913 వ సం॥ సుదర్శని పత్రికనుండి)

## కవులకలహములు

గతవారపు కృష్ణా పత్రికలో కవుల కలహములను గూర్చి విచిత్ర చిత్రావళిలో నొక చిత్రము ముద్రింపఁబడినది. అందు రెండు తలల కోళ్లు రెండు ముఖాముఖిగా నిలువఁబడి యుద్ధము చేయుచున్నటులను ఇరుప్రక్కలను శునకములు అఱచుచున్నట్లును జిత్రింపఁ బడియున్నది. ఇది చూచుటకు మిగుల నవ్వెరుపుగానే కనఁబడుచున్నది. గాని కొంచెము దీర్ఘదృష్టితోఁ జూడఁగా మిక్కిలి బాగుస్వాకరముగ బర్యవసించు చున్నదని తెలుపుటకుఁ జింతిల్లుచున్నారము. ఈ జంటతలల కోళ్లరూపముతో నున్న కవులెవరో యెల్లరును జెప్పకయే తెలిసికొనఁగలరు... ఇంత కాలమునుండి వీరిట్లు వాదోపవాదములు చేసుకొనుచుండఁగానింత వఱకెవరికేమి యనర్థము కలిగినదో చెప్పఁగలరా? వైదిక నియోగికక్షలు పెరుఁ

తే॥ గీ॥ జననమరణాలలీస్తు విస్తరమునర్వ, నవతరించినయయ్యదేయగుసురాళ్ళ
పండితులటన్నఁ గవులన్నఁ బ్రాజ్ఞులన్నఁ, బత్రికలు వ్రాయువ్రాఁతలవ్వి గాక
తే॥ గీ॥ బుద్ధిలేదంటె? కవులకు బుద్ధి గల్గు, వారలిఁక నెవ్వరో? తులాచారములకు
నున్న చుట్టైడి పొటినంపన్నలా? కొక్కె? వీరలు నిగర్వులను? గనర్వలేరు జనని.
చ॥ కవికలహావ్రిచారములు కట్టఁడుల ఘనఁగింప లేళ్ళ కో
ళ్ళపుదురు వారికిన్ సుకవు; లన్యులు కొందఱు కుక్కలౌదు రీ
యవినయమున్ సహింపనిగుణాఢ్యుల కీలిఖియించు ప్రాజ్ఞ లే
మపుదురొ? నీ వెఱుంగని రహస్యములుం గలవే మహేశ్వరీ. 2
గీ॥ కోడిగ్రుడ్డంతయన్నమ్ము గొసరెసుకఁడు, నిమ్మకాయంతగోరవత్స్మటుండు
వేఁటాకఁడు; దీనఁగలసువివేక మజ్ఞ, లెఱుఁగరది విజ్ఞులకుఁ గాక యెట్లు తెలియు

---

గు చున్నవందురా? ఆ పాప మిందుమూలముననే వండలేదు. అదియుదితలా దేవండి బ్రిద్దలయినది ... ఈ తారతమ్యచర్చ ప్రతివిషయములోనను గలుగు చుండును...“నిరంకుశాఃకవయః” అనునట్లు వారిలోవారు చర్చచేసుకొనుచుండఁగా నడుమవారు వారిని గోళ్ళతోడను కుక్కలతోడను బోల్పఁజూచుట యనాలోచితము... కోళ్ళు, కుక్కలు మొదలగు నీచోపమలచే వారిని బ్రజారంగమునఁ బడవేయుటకంటెఁ గొదమసింగములఁగానూ మదగజములఁగానూ ప్రదర్శించినచో సత్యమైన యర్థమయిన గౌరవమయిన ప్రదర్శనమయియుండును...మఱియు వీరిట్లు నీచోపమలచేఁ బ్రత్యూహమునఁ బ్రదర్శించుటయే కాక దానివ్యాఖ్యానములో “ఈకవులకు బుద్ధిలేదు. ఇత్యాది పరిమత్సరీకారనీచవాక్యములచేఁగూడ నంభావించిరి.

(1913 వ సం॥ రం॥ జూన్ నెల 15 వ తేదీ సుదర్శినీపత్రికనుండి)

ఇప్పుడు వివాద పడుచున్న కవియుగ్మములను గూర్చి కృష్ణాపత్రికలోఁగోళ్లగను కుక్కలుగను పరమనీచోపమగాఁ జిత్రించఁగా వర్తమాన కవులలో గౌరవనీయులయి యున్నవారి నింత నీచపఱచుట చాలజుగుప్సాకరముగ నున్నదని మేము వ్రాసినది పురస్కరించుకొని “కవులు కలహింపవలెనఁట” యను వ్యాసమొకటి సువర్ణలేఖ యొకచదివరి పేరిటఁ బ్రకటించెను...అంత కంటెను అధికులు చర్చించుకొనుచుందురేని వారి ప్రశంసయే యెత్తుకొనము. ఎందుచేత? వారి

మ॥ మితమూకల్పనఁ బట్టి కాల్పనికునం దూహింపఁగా వచ్చు ని
క్కపుసౌభాగ్యము లెన్ని యేని; యది యజ్ఞాగ్రాహ్య మెట్లొ? వృథా
కుహకుల్ తోఁచినయట్లు గిల్కుదురు సంకోచింప రల్లంత న
య్యవహారంబు సదోవిగర్హితముగా నవ్వెంతు రజ్ఞత్వముల్, ౯

ఉ॥ అజ్ఞులఁ బ్రాఁతలే ప్రకటనార్హములౌనఁటె? త్యాజ్యముల్ మహా
విజ్ఞుల వ్రాఁత లౌనఁటె? వివేకులు కోర్లఁటె? కుక్కలంటె? ధ
ర్మజ్ఞత మేలు మేలు! ఇదియు బ్రహ్మసమాజమతప్రవర్తిస
ర్వజ్ఞతయొక్కొ? యన్యమతవర్తుల కంబరొ? యింత జ్ఞానమే, ౧౦

---

వివాదము తీర్పుటకు మన మెంత మన బ్రతుకెంత యనెడు స్వసామర్థ్య దౌర్బల్యమును బట్టి మనప్రతీపను మనము పోవుదుము. టర్కీ బాల్కను రాష్ట్రముల మహాప్రవిదారణము సంధిచేయ బ్రిటిషు ప్రభుత్వమువంటి వారికే యర్హత గలదుగాని యొలమంచిలి ప్రొప్రయటర్లు, ఏమిచేయఁగలరు? ...ప్రస్తావనకర్త లేతన్మాత్రులుగారు. కలమెట్లు చేతఁబట్టవలెనో తెలియని "దమువరి" ప్రభృత్యస్మాదృశులందఱును వంక దొరకెఁగదా యని యొద్దయేని యనిష్ట కారణమున వారిని దోఁచినట్లెల్ల నిందపఱచుట కధికారము లేదు....చమత్కారముగా యుక్తిప్రయుక్తికముగా వాదములు చేయుచున్నారు. సొంపుచెడినట్లు మధ్యస్థులకుఁదోఁచుట లేదు ఇష్టములేనివారు వారివాదములను ప్రకటించక పోవచ్చును,...వీరికి నిజముగాఁ గవులు కలహించి పాడయి పోవుచున్నారని పరితాపమే కవారిలో నెవ్వరియందేని యనిష్ట కారణమున నేదేని వంకఁబెట్టి యేవో వ్రాఁతి "రిమార్కుల" లు చేసి తద్వారమున సయినఁ దమయనిష్టము నుదీర్చుకొందమను దురుద్దేశముగా...తొలుత రామకృష్ణకవులు తమకీశ్వర పేరులన్న మాట వినగానే తిరుపతి వెంకటేశ్వరులు 'గురుద్రువచ్చిపిల్లను వెక్కిరించినందుకై'' కఁటకించుకొని కొంచెము ద్వేషణము చేసిరి. ఇట్లె గుంటూరిశతావధానములోఁ గొప్పరపుకవిగారికిఁ దమ రంగస్థలములోఁ దమతో నముఁడన్న సిద్ధాంతముమీఁద సహసన మీఁయగా నల్లువలదనిరి. లోకసామాన్యమర్యాదకై మిగత్తి యాసన మిచ్చినను మాయభ్యంతరము లేదు గాని ప్రత్యేకించిమాతో నముఁడన్న సిద్ధాంతముపైయాసనమిచ్చిన మేమంగీకరింపమనిరి.

ఇందు దిప్పేమియున్నదో? సమన్వయించి తమమాచరించుకొను వారిపైననునీళ్లు

సీ॥ అమ్మ యెంతటిధన్యురాలో యీబిడ రజన్వల యయ్యెను గియదిప్పటికిఁ బెండ్లి,
యితని సౌభాగ్యత నెన్న నైవనిశక్యము పెండ్లియాడె నల్వదియేండ్లయాఁడుఁ బడుచు
నాపె సంస్కరణపరాయణత్వము మిన్న యాఁ బుత్రవతి పెండ్లియాడె విధవ,
ఆతఁ డెందఱికన్న నధికుఁ డేమనఁగ జందెమును ద్రెంచె బాలుఁడైనను దెగించి
తే॥గీ॥ ఇట్లు ధర్మేతరములనే యొప్పు ననుచు, సల్పుపుత్రిక లెక్కఁడిరి సహజధర్మ
బద్ధబుద్ధికిఁ గాని కన్పడని సత్య, మనెడివరమార్గమెక్కఁడిరి యఖిలజనని.

---

కొలఁది వాఁడ వందుచేని యూతఁడు గాకేఁడే! అట్టియెడ మానుషుని విడనాడని లౌకికకవిబాంధవులు సగౌరవ స్వాగతా వరాభవము నెట్లు సహింపఁగలరు... కాఁబట్టి సర్వవిధములను ఏవంకనూ తమ యభీష్టమును దీర్చుకొందమను దురుద్దేశమే యీ పరితాపమునకుఁ గారణమని ఘంటాపథముగాఁ జెప్పవచ్చును... ఈ హృదయ కల్మషముల కొక్క ప్రబల దృష్టాంత మిచ్చుచున్నాము చిత్తగించుఁడు... నిన్నటి సువర్ణ లేఖలో... "ఓర్వలేక తగవులాడు కవులను జుట్టు జుట్టు ముడివెట్టి ఇనుప గాలములు వేసి లాగుచున్నా రందోసి శ్రీరామరామ" యనుసొక సందర్భములేని యపవాదమును వ్రాయించినారు... "కవులను" ప్రత్యేకించి నిర్దేశముల చేయవలెనని కవులనే కాని, యోగ్యలేని గుణము గలయితరుల నెవ్వరిని శిక్షింపరాదేమి?... వెంకటేశ్వరగారు చెప్పినట్లు కామము దీర్చుకొనుటకు అకృత్య మెంత యవసరమగునో క్రోధము దీర్చుకొనుటకేదియు నంతియవసరమగను. ఈయమూపట పత్రికము లీధాయనను గనుక ఓర్వలేక తగవులాడు కవుల నుక్కడిరి నేకాక యోగణములోని వారినందఱను గూడ నాలోకమునఁ జిత్రవధ చేయుట తప్పనిసరియని తెలియఁ జేయుచున్నాము. కలహింపఁ గూడ దను వీరిసిద్ధాంతమే సర్వదా ఆచరణీయ మగునేనియు, నట్టి వారినెల్ల నేకోళ్లగనూ యేమెక్కలుగనూ చిత్రింప వలసి యుండునేనియు నిప్పటివఱ కనేక విషయములలోఁ గలహించుచు వచ్చిన కవులు, విమర్శకులు, పత్రికాధిపతులు, పండితులు, సంఘసంస్కర్తలు, పూర్వాచార పరాయణులు మున్నగు మహామహులనందఱ నీవిధమునఁ గోళ్ళు, కుక్కలు, పిల్లులు, పందులు, గాడిదెలు, గాఁ గూడవరుసగాఁ జిత్రించి వారికి బుద్ధిగఱపుచుండవలెనని యుఁ దెలియఁజేయుచున్నాము. ముందుని ష్ఘ్నశ్వరపూజగాఁ బోలినాఁటి కలహాకవులయిన దండి కాళిదాసులను జెప్పెరు

సీ॥ ఘనుని బట్టుక సీవజనుఁ దేది వ్రాసిన నది శిరమ్మునఁ దాల్చునట్టిఘనులు
నీతునిసీదత సకర్మముగాఁ దెల్పువారిఁ బ్రాఁతలు బుట్ట వైచుఘనులు
సత్యమ్ము నెత్తిఁగియు శాంతులపోల్కి నుప్పరికించుపరిపాటి నుఱుఁగుఘనులు
పదిరూ పోట్లాట సూదిసఁ బత్రిక కబ్బ "మేట"రటంచు నరయుఘనులు॥
తే॥గీ॥ పత్రికాధిపతిత్వంబుఁ బడసిరేని, దానివలనను గల్గుహాని జగతి
కెంత యౌని చెప్పఁగలను లోకైక జనని, సత్యమహఁగంటు నెగడు నసత్యమెందు

## కథాప్రారంభము.

వ॥ అంబా! దీనికేమి ప్రకృతవృత్తాంతమ్మవధరింపుము,

(సూర్యోదయము)

మ॥ వరితస్వర్ణదపారభాస్వరగవీహారంబరీనస్తుతై
మిరభారుండు దివాకరుండు త్రిజగన్మిత్రుండు మందేహ ధి
క్కారణోద్యోగి వెలింగె నార్యులు "కృతఘ్నధ్వాంత దేనాయ" యం
చారఁగఁ దన్కరకోటి కాలొ్రలఁది కెంపేఁ బండలై పొఱఁగఁ. ౧

ఉ॥ సరసిరుహప్రపాదములు సారెకు సువ్వరమందు, నెంతఁ గొ
ప్పరపు శిరమ్ములందు నొగిఁ బ్రాకి ఘనాలయ పంక్తి మీఁదుగా
ధరణికి దిగ్గి యొల్లెడలఁ దామును యామొయి వారిజాత్కఫుల్
భర మఱఁకోయుచున్ నెగడెఁ బండితపామరరంజకమ్ముగై. ౨

కవుకన్గను వారికిఁ దగఫుటర్పిన చేరినుక యాఁడుపందిగను జితించి యది మొదలు మున్నటివజనుఁ దగళ్ళాడిన శ్రీకృష్ణసూరి, పిండిప్రోలులక్ష్మణకవి, వెంకటరత్న శర్మగారు, వీరేశలింగం పంతులుగారు, వేదము వెంకటరాయశాస్త్రిగారు, కాశీభట్ల బ్రహ్మయ్యగారు, వడ్లాది సుబ్బారాయఁడు గారు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు, మున్నగువారి నందఱను వారివారి యర్హతకుఁ దగిన బిందువులతోఁబోల్చి చిత్రించుదురుగాక, అపూర్వోపనిషన్నతము వెలయింత్రుగాక.

(కొప్పరపువారు కాలుద్రవ్వుట)

చ॥ దురుసుగ నుండె నుత్తరపుధోరణి యుత్తరగత్తరంబులెన్
ద్వరపడి తిట్టి బందుగులదాపునఁ దూఱుట స్పష్ట మయ్యె నె
త్తులి నైటఁ జేయనట్టి *యవధానము నెత్తుట వీర్వులాయన
స్థిరు లని యెంతమూర్ఖునకుఁ జెప్పక చెప్పఁ దొడంగె నంబికా. ౧

క॥ అలనూజివీట త్రైకా, కుళమున మాకొన్నిచోట్లఁ గోవిదు లెలుఁగన్
జలిపిన ప్రత్యేకపుసభ, లలవా రెఱుఁగమియు స్పష్టమై కనబడెన్. ౨

†క॥ ససహాయంబుగ నవధా, నసభన్ బొనరించునట్టి నరుఁడె ఘనుఁడో తా
ససహాయుఁడు ఘనుఁడో యది, సుగుణులకుం దెలియునే ఘనులకుం దక్కన్.

§క॥ తెలుఁగంటే? మనదంటే? అది, నిలుపన్ వలెనంటే? మీరు నేయుదురా కో-
తెలుఁ, గొరాని తెలుఁగనఁగాఁ, దెలగాణ్యాటాడు పచ్చితెలుఁగే యగునా.

తే॥ బళిర! యీయాంధ్రత తెలుఁగెల్లఁ బాటిసేఁదివంది కొంప్రులుబల''మన్న వగిది దోఁచె
వీరికి జవా బొసఁగుట విజ్ఞులప్పు. రయిన సామాన్యులోడు లట్లనరుగాక. ౩

క॥ అని నొంచి వారు పద్దెము, లను పలుకన్ సేమ వారిలక్షణమును నే
రనివారిన్- కవనమున జాణను బాపితి నింపి వారు పుఱఁటురఁ బొ[illegible]

క॥ పద్దెములు వ్రాసితిమి వి, ద్వద్దశ గూర్చెట్టు మనము వలుదనగా వా
ర్గద్దె మిటు గొట్టకవి లో, గుప్తగోనం బాడఁగె రంటే? కొప్రవుసాముల్. ౪

---

*బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులకు......

సీ॥ ... ... అష్టావధానంబు నాచరించెదరేని యర్థానిమించి నేయంగ లేము, శతఘంటకవనంబు, సల్పఁబూనెదరేని యర్థానిమించి నేయంగ లేము...

‡ గీ॥ అన్యనిసహాయ మించుకైన లేక. పద్యమవధానముం జెప్పంగ లేని, మీమహాధారణాశక్తి......

§ ......తెలుఁగు మీసంబు నిలుపంగ దిట్టుఁడంక. (21-8-11)

$ మహారాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బారాయ కవిగారికి. అయ్యా! పద్యమయంబగు తమయుత్తరమందినది, "మీకమృగము మాపుమాటకు జవాబు నొసంగినవాఁడె నమ్ముఁడి" అని వ్రాయుంచినారు. ఏసందర్భమునం దేవిషయమునం

క॥ మునురామకృష్ణులకుఁ జ, క్కనిపద్యమ్ములను వ్రాసి ఘనత నొసఁగి రి
య్యనువున మనలం జూచిరి, యని లోలో నగవిరంటి? యాత్రింపుఁగవుల్,

క॥ అనుకొంటి నేను వీరికి, ననవద్యపుఘనకృతి నదన వైనన్ వ్రాయం
జనద, యది గ్రామ్యశైలిం, బనుపమునే యుక్తమనుచుఁ బదపడి జననీ.

క॥ తాని యటు మొదట యోజన, మానసమునఁ దవులకునికి మఱి యాధాటిన్
బూని లిఖియింప నైతిమి, దానికె యకృతుల కెడఁద తబ్బిబ్బయ్యెన్. ౧౦

క॥ తగినంతగూఢ గతిమె, మగుపఱచిన వీరికర్థ మగుటె ట్లటు వ్రా
యఁగ నర్థము తముఁగోరఁగ, నగరాజకుమారి? వీరె నగరాని విజ్ఞుల్. ౧౧

సీ॥ అవి యనర్ఘాలాపమ్ము లన, "నాకు నిత్య మి
య్యగుమొ కూర" కటన్న దెవరు జననీ?
ఒకరిరో? యొక్కరోకరి దేవు లను కేలి
"కెద్దు"లంచనుకొన్న దెవరు జననీ?
"లవణం బనిన నేడా యవలికిఁ జని తెచ్చి
యెలమి వడ్డించిన దెవరు జననీ?
సభ "సభాతో బ్రిహ్మ' చదువ "సీతాత" లో
సభుభ్రసంగము సేసి రెవరు జననీ?

గీ॥ వారిలో వారు గాలొ కొంపంపువారు, కాని యుండిన గీత మొకటి తన వృత్తి
మాయ్యె వీరికి నీలాటి యథముసుభము, నెఱుఁగని యామాయికులు మన తెత్తనేల.

క॥ ఇది యిట్టు లుండె మాజా, బది వారికిఁ జేరె మరల నలవాళ్ళాబుర్
గుదురుచుకొను సీలోపలఁ, బొదలిన వేఱొక నిశేషముగా విను మంబా, ౧౩

(మ॥ రా॥ రా॥ ఏకా రామయ్యపంతులుగారింట విందు)

ఉ॥ ఇంతకుము న్నె విందనుచు నెల్లబుధుల్ విన రామయార్యుఁ డే
నంతసమూనిరూ పిలిచెఁ జట్టన నాఁడె నిరూగినైదికి

---

దేరూపముగా మాదేమాట మిరుయేసమువును మాపినదో యావిషయము విపులముగా
వ్రాయించినంగాని మిమ్ముఁదగిన యుత్తరమిచ్చుటకు వీలులేదు. కావున వెంట
నే దయచేసి యావిషయమును వ్రాయించెదరుగాక.— 21-8-11.

ఇట్లు, దివాకర్ల తిరుపతిశాస్త్రి.

స్వాంతము లెత్తఁ బాఱఁ గొనసాగని యాసన దర్పకల్మి, ధీ
మంతుఁ డితండు మున్ననిన మాటను దాఁటక వచ్చి చెప్పెరన్. ౧౪

ఉ॥ నేఁ డరుదెంతు మున్న నుడి నిక్క మొనర్పఁ డటంచుఁ బిల్చి మా
మాడిన త్రోవ గన్పడఁగ నొయ్యన నయ్యన ఘుండు వోయె "భోఁ
గూడదు కాదు" నంచు నొక కొందఱు దండడిఁ జర్చఁజేసి రా
హాడి గడింప "కేగుటయె పా" గనె వెంకన నిర్వశంతుఁడై. ౧౫

ఉ॥ వీం దనుహూలమ్మై జరిగె విందున లోప మొకింత లేద, యొం
డెందుల కేని మంచి దని యెంచిరొ యేమొ, మఱొక్క పంక్తి యా
కుం దమవారి కందఱకుఁ గొండొక పంక్తియుఁ గాఁగ నేయు వా
టుం దగఁ జేసి రయ్యది కడున్ సుఖ మిచ్చె ననేక భంగులన్. ౧౬

ఉ॥ పట్టురుమాల్ బుజమ్ము పయి బాలరవి ప్రభ లీనఁ బంక్తికిన్
రాట్టయి యగ్రపీఠమున రాజిలెఁ గొప్రిఘుసుబ్బారావు, బల్
దట్టులు మందసాటికులధన్యుఁడు లోన గువార లాతనిం
బట్టి క్రమమ్ముగా నతని పంక్తి నెసంగి రభంగురస్థితిన్. ౧౭

తే॥ గీ॥ జరిగె నారీతి విందు ప్రశస్తగరిమ, భోజనానంతరమ్మున నూజఁ గొండ
కేఁగుదెంచిరి వారు కోటీశ్వరన్న, శాస్త్రిముఖ్యులు సదసటిదర్య వినుము. ౧౮

మ॥ చిఱుమాసుల్లకులుండు రామగుప్పఁ డలలక్ష్మీపూర్వనారాయణుం
డురుకీర్తిస్థవిరుండు వచ్చె నట కుట్యోగిత్వహైత్రిన్, ధురం
ధరులై తక్కిన చుట్టలున్ మఱియు నందఱ్ఱుంగలా రొప్ప భా
స్వర మయ్యెన్ దగు పాటిగా సభ భవిష్యత్పర్వ సూచించుచున్. ౧౯

శా॥ ఏ కారామయ గారితమ్ములంటఁటె? బీ,యే,బీ,యల్లై ప్లీడరీ
దాఁకన్ వచ్చిన మేటియంటె? మఱి యా ధన్యుండు తాంబూలముల్
వీఁకన్ గొన్ని ఫలమ్ములుం గొని సభన్ వీక్షించి తాఁ బంచె నా
పోకల్ కొండొక వర్ణనీయము లనం బోలుం జామీ శాంకరీ. ౨౦

ఉ॥ ముందు భుజంగరాయన్నపమూర్తికి, కొప్రవుటయ్యకు, కల౧
బందఁగఁ జేసి యాపిదప సన్యులు బందుల కిచ్చి మీఁద న

స్పందితకీర్తి కంఠ్రఘుజనిఘాన్వరుఁ డౌనలమేటి కీయ నా
విం దతఁ డందకే కడు వివేకి మముఙ్ గరసంజ్ఞఁ జూపుచున్. ౨౧

ఉ॥ రామయగారితమ్ముఁ డలరారెడియోగ్యతఁ బొల్చువాఁడు సు
శ్రీమహితుండు లక్ష్మనరసింహసమాఖ్యుఁడు మా కొసంగెఁ ద
ద్ధీమహితత్వమేమి, మఱి తేఁకువయేమి మది న్నుతించుచున్
బ్రేమ ఫలమ్ము వెంకన పరిగ్రహణం బొనరించెఁ గ్రన్ననన్. ౨౨

చ॥ తిరుపతి పుష్పకోక నొక తేఁకువ దాని ననాదరింపఁగాఁ
గరము మదిన్ దలంచి యటు కర్జమునన్ గుశలత్వ మూనె, నం
తరమునఁ బత్రదాత యది తా గ్రహియించె నొకింత చర్యయున్
సరసముగా నెనంగె నది సభ్య లెఱింగినదే మహేశ్వరీ. ౨౩

ఉ॥ రామయగారికిన్ మఱియు రామయతమ్ముఁడుగారికిన్ గడున్
ధీమహితత్వమందునను దేఁకువయందును గల్గువారకున్
మామదిఁ జర్చ సల్పుచుఁ గ్రమమ్మగ వచ్చినత్రోవ నింటి కే
మేమియొ చెప్పికొంచుఁ దగ నేగితి మానిని పోయె నీగతిన్. ౨౪

చ॥ వెలవెలవోయెఁ జొక్క్రలు వివేకవిహీనులమోములట్లు ని
ర్మలసలిలాశయంబులు ప్రమాద మెఱుంగని వారి మానసం
బులబలెఁ దెల్వి మీఱె ఘనపుణ్యులు వైదికులు న్నిరూఢులున్
గలిసి యొనంగునర్ఘ్యములు గైకొనుచుండె దివాకరుం డొగిన్. ౨౫

మ॥ ఆది వర్షర్తువుగాన మేఘపటలం బావంత దగ్గప్పఁగో
విదమాన్యుండు దివాకరుండు తనకో విస్ఫూర్తిచే జ్ఞానిహృ
ద్భదముంబోలె నపాకరించి సుదినశ్రీఖ్యాతి యన్వర్థమున్
గదియన్ వెల్గఁదొడంగెఁ గాక వితతవ్ గ్రాసార్థ మర్హించెఁగన్. ౨౬

క॥ తరువాతఁ దనదు స్వామ్మగు "గురుతరలీల" యనుపదముగొని పద్యంబున్
బురపుర లిఖించి మీనము, స్మరియించుచుఁ గొప్పగంపు చతురుఁడు పెలుచన్

ఉ॥ *పత్రిక నంపి యప్పుడును బద్యము వ్రాయక యుత్తరించుచూ
పత్రికఁ జూచి "పిర్నవడుఁ బద్దెము వ్రాయమిఁ జూడు" నేటి కీ

---

*మహారాజశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకు......ప॥ గురుతరలీలరేపె నఖ
పూర్వఁగ నుంటిమిగాని, భానువా।నరయునదక్క్ర రారెవరు,...ఆశుకవిత్వశౌవ

యాత్రము మీరు మాకుఁ గవులేయనితోఁపరు మీకుఁ దిట్టినన్
శత్రుత మాకుఁ బుట్టె దనుచందముగా మదిలోఁ దలంచుచున్. ౨౮

క॥ పదపడి* వచనమె వ్రాయుచుఁ, బదిపనుకం బత్రికలకు బొడఁగెన్ సుకవుల్
వదుగురుగల సభయనన, పైదర్ రాయివడి వ్రాఁత లెల్లన్ సురిఁగెన్ ౨౯

క॥ †తతిమితతిమి మనుమాకు, త్తరములు లిఖియించునతనితత్తరమూపై
విఱిగి సురిఁగి కరిగెనోయి, త్తరమే వచ్చుటకు మిగులఁదడవై పోయెన్. ౩౦

---

ధానముల్ । వికపనసేయరానలయు, వెంటనె, మేమవియాచరించి ధీ। వరసభమీ ప్రతిజ్ఞ దెలుపంగలమీనను డీయఁజేతుము ...”

గుంటూరు,
22-8-11.

ఇట్లు,
కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ, శతావధాని.

---

గుంటూరు, 23-8-11.

* మహా రాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ గారికి. అయ్యా, ...మీన పుఁ బద్యమున కర్థము కారణమునను మీకుఁ దెలియలేదనుకొనియెదను ...తెలియదేని పెద్దలనడుగుఁడు... (4) ఈప్రతిజ్ఞ ప్రస్తుతవిషయము కాకపోయినను మీయంతట మీరు పురస్కరించుకొని వివాదమునం దిగుటచే నయ్యది యింతటినుండి మీయెడలఁగూడ నిర్వహించుట కంగీకరింపక తప్పినది కాదు....(9) మీరు మాకుఁ దెలిపిన యంశములలో నేకదేశప్రసిద్ధులు మాత్రమేయయినను మీకోరికంబట్టి మీ సభకు రా నుద్యోగించుచుమే యనుకొనుఁడు లేపిఁక నుకరాంథ్రభాషైక దేశముగు గ్రామ్యభాషయందుఁ గాని నిరవధిగణప్రాసప్రాశబ్ద్య రసాభాస కవిమార్గమునంగాని యనర్గళతఁగాని మమ్ము జయింపుఁడని కాలుద్రువ్వినచో మాగ్రహ చారమందుకు స్నుడఁ బడవలసినదేనా! అందులకుఁ బ్రాజ్ఞులు సమ్మతింపవలసినదేనా! మాకుఁగల శక్తులలో నేకైక దేశమునసంతో యింతో యెంతో తెలిసిఁగినవారెల్ల మన్నింపఁ దగువారేనా! శాంతంపాపం...(12) ఈ ప్రాంతవలసఁ దెలుఁగునేని మీకుఁ దలితమని యనుకొనకుఁడు....”

---

గుంటూరు, 27-8-11.

†మ॥ రా॥ రా॥ కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మగారికి, అయ్యా,(1)జరూ

క॥ అలి "బాజానందపిపం, గళి సూత్రము మటచినట్టు".గా సభకై ముగ్
గిలికిన రవివాసర మూ, పలికె జని వచ్చె సోమవాసర మంతన్. 3౭

చ॥ సభయగునన్న యాదినము సందడిగా జను లేగుదేర రా
సభ మయి పోయె నెయ్యెడల సందుల గొందుల వంటపూటియుం
డ్ల భరముగా జనుల్ విడిసి "దాబులు దాబిరి యేల సేయరో
సభ" యని కొంప్రపుంగవుల సారెకుఁ గేరఁ దొడంగి రంబికా. 3౮

సీ॥ పుట్టినిట్టము లేదు పోని నిల్చెటెల్లు కొప్పరమంచు బలుమాటలు పలుకువారు,
తన్నుఁగట్టులబల్మి తనయున్నతిని నిల్పు నెంతదనన్ర్నటించు నెంచువారు,

---

రు "అని 25 వ తేదీని మేము వ్రాసిన యుత్తరమునకు 27 వ తేదీ 11 గంటలకు మీ రిచ్చిన జవాబు అందది... ౧. సభ ముంగుమీరే చేయవలెను, ముందుత్తరము వ్రాసి యవధానాంకవిత్వములకై కాలుద్రువ్విన వారు మీరు కాని మేము కాము, ...౪' మావిషయమై మీరును మీవిషయమై మేమును నవధానపు టేర్పాటులు చేసికోవలసిన దేకాని యయ్యవిసభ్యులేర్పఱుపఁదగినది కాదు, ఉభయులచే నేర్పఱిచికొనఁబడిన సభ్యులు న్యాయాన్యాయములును రసారసములును తారతమ్యములును విచారింపఁదగినవారు మాత్రమే ౫. ఈవిషయముల కంగీకరించుచు మీరుసభ సమకూర్పుఁడు, లేదా మేము సమకూర్చెదము...౮. జరూరని వ్రాసినను వెనుకటివలెనే ఆలస్యము చేయక రేపు సూర్యోదయమునకుఁ దప్పక జవాబు పంపవలెను.

ఇట్లు
దివాకర్ల తిరుపతిశాస్త్రి.

---

ఉదయం 8 గంటలకు 28-8-11, గుంటూరు,

ఆయ్యా! ఈదినమున సభ తప్పక జరుగు ననుమిప్రకటనను బురస్కరించుకొని యనేకు లనేకగ్రామములనుండి వచ్చి నిరీక్షించుచున్నారు. వారిని వృథాకుల నొనరించుట యుచితము కాదు కావున నవధానసభావిషయ మేమయిన దియుఁ బ్రకటించి వారిసందియము దీర్పుఁడు మాయుత్తరమునకుఁ బ్రత్యుత్తరము రాకుండఁగనే మేము ప్రకటించుట యుక్తము కాదుగదా? ఇట్లు

దివాకర్ల తిరుపతిశాస్త్రి.

తన్మానముబండలే తన్ను వంచన సేయు నవసరంబైనప్పు డనైతువారు,
నేల విడిచిసాము లేలాకొ? యొకచోట నంతలోనే యుండక నైడివారు ౩౩

తే॥గీ॥ వింధ్యగర్వంబడగ స్తున్న వంధ్యమహిమ, ముగ్గడించి యున్నే? యనియొంటులువారు
హంసకాకచరిత్ర మెప్టందఱకును, స్మృతికిఁ దగిలె నటంచు వచించువారు.

మ॥ ఒకచో శైలిగ నెక్క్రుచో వడిగ నోహొహో యంచుఁ గవ్వ్రగణి
ప్రకరం బెంగఁగ నంచయే, నటు "రార" మ్మన్న కాకంబు మ
న్నికతో, రావయొ నెక్కరు తీరు, వయి నెన్నా తీరులైడన్ని, నా
టోకయానమ్ములు చూపి కాదె శరణం బొందెన్ మరాళప్రభున్. ౩౪

క॥ అనిపూర్వగాథలెన్నుచు, మనమునఁ దమవడినశ్రమకు మతిమతి విసుపుం
గనుచుఁ దిరిగిపోనెంచుచుఁ. బునఃపునర్వో జనలకు బుద్ధి చొనుపుచున్.

ఆ॥ వె॥ కొండవీటిసామి వండ నుండెడి లేడి, కొండయేనికూఁతు గుజ్జమున కుఁ
దఱుచుభయము చెందిదండించులి నొయ్య, దానితోడఁ బెనఁగుతలఁపు గొనును.

తే॥ గీ॥ సింహాగమనంబు నేర్వంగఁ జిన్న లేడి, కెన్ని జన్మమ్ము లెత్తినయేనిగలదె
పాల్యపాలకభావసంబంధ ముడువఁ; దలఁచుటదియెంతయేనియుఁ దప్పిదంబు.

క॥ తన పాదములు మనమ్మున, ననయము మననమ్ము సల్పునప్పటికిన్ దాఁ
గనికరము కరము గని దా, నిని మురువ్వఁగఁ జూడకున్న నేరము హరిదా. ౩౮

క॥ హరికిన్ హరిణమునకు సం, గర మది హాస్యాస్పదంబు గా దనువా రుం
డరు దానికేమి హరిణము, కరి నెదురు టె యంద పొట్లు ఘటియించునటుల్.

ఉ॥ రంకువు శీఘ్రగామియని రాజులు పట్టపుటేన్గు వీడి రా
జ్యాంకము గాఁగఁ గైకొనిర యక్కటా! యేనుఁగుతోడఁ బోర నా
జింకకు శక్తియున్నదె? ప్రసిద్ధికినై "యెదిరింపు" మంచు నే
కొంతును లేనివారు పురికల్పిన మాత్రన యేమిలాభమో. ౪౦

చ॥ అతులక భేద్యమైన చతురంగబలమ్ములు గల్గియేనితో
గొలిచియలగొల్లఁగోఁ దెరుకోలు ఘటింపఁగ నెంచి "మీరలున్
గొలియలతోనె రండనుచుఁ గోరిన "నీ" యని రోసి దానికే
"సరి" యని సిద్ధపడ్డ వెడజాబుపరాబుల డాబు లేటికో. ౪౧

ఉ॥ ఇచ్చి వరమ్ము గైకొనరె యొల్లను రాయలకు న్నిలింపు; లా
వచ్చరితుల్ మహామహులు లనన్య దహారులతో గ్రిజఁ బట్టి వా
రిచ్చిన కట్టు లాగికొను టేమి యపూర్వము? మెచ్చినంత నే
మాచ్చును దగ్గుమన్ కలవదే? తల దాటినపోక లొప్పనే. ౪౨

శా॥ దేవ బ్రాహ్మణవృత్తులన్ విడిచి వర్తింప న్నిరోగించి భూ
దేవుల్ వీడుదు రాలపోతు నది భూదేవాజ్ఞకుం దక్కు దు
ర్భావం బౌతఁటే నూరకుండరు గదా? పైవచ్చుచో నెవ్వరిం
గావంజాలుదురే? కాపలం బడఁవరే? కాల్పద్రవ్వఁ గా నిత్తురే. ౪౩

ఉ॥ చెక్కిలి నొక్కుచున్ జనులు చేఁపఁగ ముద్దుకొంచుఁ బేర్మితో
నక్కునఁ జేర్చుకొన్న సమయమ్మున బాలుఁడు పాలు గ్రోలుచున్
ముక్కు "కటుక్కునన్" గొఱుక ముద్దియొల్లను మూలఁబట్ట నా
యక్క "ఇదేమిరోరి చెడుగా" యనదో సమా? దానరోసమౌ. ౪౪

చ॥ వితతతరప్రబంధముల విశ్వజనీనములన్ రచించి కీ
ర్తిని జగమెల్ల ముంచుచుఁ జరించెడి తిర్పతి వేంకటేశ్వరుల్
మతిచెడి కావ్యపుంగవుల మాయక విత్వముతోడఁ బోరికిన్
గుటకము పూనినా రని జనుల్ విని నవ్వరె మొగమ్మునన్. ౪౫

ఉ॥ అల్లిక యేమి సొంపుగ నల్లదె? 'హు' ప్పని యూఁదునంతలోఁ
బొల్లగునల్లికల్ సరిగ బుద్బుదముల్ గదే? దీని కేసుద్ధ
క్కల్లలు చిత్రహాసియు యథార్థముగా ముదమందునే? మెటో
యల్లిన దేల కాదనఁగ నంచదిమే, లను టొక్కుమెచ్చోకో. ౪౬

ఉ॥ ముంగలివాని యద్దము క్రమమ్మున ముస్నరచించినట్టివే
ముంగలి కీడ్పి పాతమును బొల్పగ నప్పఁగఁజెప్పఁశిష్యపో
లిక్కంగదు ఘాటిగాఁ జదివి కేవల మొక్కుడొ రొక్కటొక్కటో
జం గయింతంబు నెప్పుటు యశస్కరమో? సుకవీంద్ర సత్యమే. ౪౭

ఉ॥ విద్రిదిమూదినంచి నెటు వేలొక వస్తువు లుండు నట్టులే
కొత్తపువారు నంచి నిడుకొందురు వర్ణన లన్ని చేసి, యా

ను పత్రికృతిన్ రచించి తని శుద్ధు లమాయికు లంద్రు మర్మమున్
స్ఫుర ద్వధికుల్ గ్రహింతు రిది చూచిరి పట్టి రనేకు లెల్లెడన్. ౪౮

ఉ॥ గుట్టిది ప్రాఁతఁ బెట్టుటకుఁ గొండవెలింగియు వంశయుంతు రీ
చెట్ట నడంపకున్న నెటు చేటు దొలంగును? సుహాకవిత్వ వి
ద్ఘట్టసుధానధామకవితానవతామరసానసావచః
పట్టణవైభవప్రథితబంధురసౌధవిలాసలక్ష్మికిన్. ౪౯

ఉ॥ జీవనమూడె మాకని వచింతురుగా కొకకొంద ఱట్టి వా
రేపగనైన జీవనము నీవయిఁ జేతురుగాక యైత యే
కావలెనేని మఱొకర్గతి గానఁగరాదె, యమాయి కాత్ములన్
జీవికకై జగం బవహసించునటుల్ గికురింపఁ జెల్లునే. ౫౦

చ॥ ఇటులొక కొంతమంది కడు నెమ్మదపుంగతి దోఁప నాడ న
ప్పటుమతు లాడుపల్కు లలపక్షము వారు సహింప "కేల యీ
కటువులు? కొత్తపుంగవు లఖండులు వారల శక్తి చూడుఁ, డు
త్కట మది, గోరతం బనెడి కావ్యము నం దగుపట్టు నాతుడున్. ౫౧

ఉ॥ అప్పరమేశ్వరీ దయకు నాకరులన్ గదలించి దానిచే
గొప్పను గోరి కర్తమునఁ గూలి యొటో పయి రాఁగఁడంగి యీ
కప్పలరాజముల్ కొలయుఁ గావని లోనఁ దపించి పొర్లుమీ
కొప్పరపుంగవీశులకు గోరతమే హితమెన్ని భంగులన్. ౫౨

చ॥ అనుటయు వారిపక్షపు జనావళి వారలతోడు పూర్తిగా
మనమునఁ బట్టియుంట మఱుమాట వచింపక యూరకుండ వ
చ్చిన జనసంఘమందలి ప్రసిద్ధులు కొందఱు కొప్పరంపువా
రిని గని కొన్ని మాటలను రేఁగగ నేగెవ మంచు నెంచుచున్. ౫౩

క॥ చనుచుండ వారిపక్షమ్మున వా రొకకొందఱాఁగి మొగి నేమేమో
యని మొదలిడ 'మీరెవ్వరు?, చనుఁడా, పొమ్మ'దుగనటుఁ జనవలెననుచున్.

శా॥ కాలిం ద్రొవ్వతి రూరకుండెదరె? సంస్కారుల్ జగమ్మందు వే
వేలున్నా రలవారిఁ గోరికొనుఁ డావిద్వాంసు లేతెంచి మీ
మీలోకమ్ముల నేర్పరించెదరు సామ్రాజ్యశ్రీకై వారికిన్
మీలో తెల్పెద రీసుడిన్ వినఁగ నువ్విళ్లూరెడిన్ లోకముల్. ౫౫

క॥ తిరుపతి యెట్టిదియో? గో, పురమెట్టిదియో కవిత్వఘర మెట్టిదో? సం
స్కారం బెట్టిదియో? ధి, క్కారం బెట్టిదియో? తెల్పఁ గల రత్నాకరల్.

ఉ॥ వరు వెటువంటిదో? చెలుచు బాపయ నెట్టిదో? లేశమేని సం
స్కారణము పూజ్య మయ్యు సరిగంగలనాడుట యెట్టిదో? సమ
స్ఫురణము నానసమ్ము నెడఁ బోరడిధీరత లెట్టివొకో? ప
ష్టరము లొసంగు టెట్టిదియొ సత్కవితా వనితా వినోదముల్. ౫౭

ఉ॥ కోరిక యెట్టిదో? యచటఁ గొం కుదయింపమి యెట్టిదో? పరి
ష్కారము లెట్టివొకో? మమకారము లెట్టివో? యంతఁ బోక ధి
క్కారము లెట్టివో? పయిబికారము లెట్టివో? బారుబారలం
కారము లెట్టివొకో? యధికారము లెట్టిదో? కారమెట్టిదో. ౫౮

ఉ॥ సారము లెట్టివో? పయి నసారము లెట్టివో? కాలుద్రవ్వ ఝం
కారము లెట్టివో? పయిఁ జకారము లెట్టివో? యంతలో దళ
త్కారము లెట్టివో? కులీనికారము లెట్టివో? పిమ్మటం దిర
స్కారము లెట్టివో? పొరిఁ జాకారము లెట్టివో? కారు లెట్టివో. ౫౯

ఉ॥ బీరము లెట్టివో? తిరుగు బేరము లెట్టివొ? పిమ్మట న్నమ
స్కారము లెట్టివో? పయిబ్రకారము లెట్టివో? యాపయిన్ వష
ట్కారము లెట్టివో? పయి నకారము లెట్టివొ? మీదుమీఁద నా
కారము లెట్టివొకో? సుడికారము లెట్టివొ? వైరమెట్టిదో. ౬౦

ఉ॥ హారము లెట్టివొకో? వ్యవహారము లెట్టివియొకో? యాచమ
త్కారము లెట్టివొకో? బయికారము లెట్టివియొకో? పై బహి
ష్కారము లెట్టివొకో? యుపకారము లెట్టివియొకో? యాయహం
కారము లెట్టివొకో? యపకారము లెట్టివొ? నేరమెట్టివో? ౬౧

ఉ॥ పారము లెట్టివొకో? పయివారలశూరత లెట్టివొకో? స్వీ
కారము లెట్టివొకో? గుణకారము లెట్టివొ? చుట్టుసన్న ప్రా
కారము లెట్టివో? పయి లకారము లెట్టివొ? చాటుచాటు స
త్కారము లెట్టివో? తెలుపఁగాఁ గలవారలు పండితుల్ గదా. ౬౨

చ॥ కవి యన నెట్టిఁడో? కవిత గాఁ దగునట్టిది యెట్టిదో? వృథా
రచనము లెట్టివో? కవులరాజము లెట్టివో? నరకవీశ్వరో
త్పన్న చరితము లెట్టివో? బుధత్వ మదెట్టిదో? యేరి కేరికిన్
శివ? శివ? సామ్య మెట్టిదియొ? చెప్పఁ గలారు బుధోత్తముల్ గదా. ౬౩

చ॥ ఎవరును నేరు నొక్కయెడ నెల్లరు నొవ్వఁగఁ గూయుచున్న ను
త్పలునకో! యేరికిం దగదో? యక్కట! శక్తుని పట్టి చూచి "వీ
రక్కవు లలవారలో! కవులు గాఁ దగువార"లటంచుఁ దెల్పఁగా
నెవరితరంబు? పండితకవీంద్రులదక్క జగత్త్రయమ్మునన్. ౬౪

ఉ॥ రా మనిరోక్క! పండితులు, రమ్మని కోరనె లేదొ? సద్యశః
కాములు మీరు వారివయిఁ గా లటు ద్రివ్వి యుపేక్ష సేయఁగా
నేమి! వృథాగ లోకమున కింత పరిశ్రమ మేల పెట్టినా
రీమెయి నూరకుంట తగునే! యని కంకెన మంచుఁ బోవుచో. ౬౫

ఉ॥ ఏమిది! యీజనంబునకు నింతటిపక్షము వారియందుఁ, ద
న్నామము వీరి కింతగ మనస్సున కెక్కఁగ నేల! కావ్రిపు
న్నామము కోపపాత్రముగ నాటగ నేల! స్వదేశవాసు లన్
ప్రేమముగూడఁ గన్పడ దరిప్రకరమ్మును మించి రీవ్రిజల్. ౬౬

చ॥ అని మనమందు నెంచుకొని యవ్వలి పక్షపువా॥ "మీరు వ
చ్చిన పనిచూచిపోవుటకుఁ, జెప్పెడిమాటలు పెద్దమాట, లే
ర్పను లయి మీకుఁ గష్టములు గప్పెద? రింతటి కంఠశోషకుం
బని గనుపట్టు" దంచు నుడువన్ "బని లేనిదె వచ్చినారమా. ౬౭

మ॥ కవితావాద మటన్నఁ జూచుటకునై కష్టించి యీసత్ప్రభా
షువిశేషంబుల నాలకించుటకు నచ్చోనుండి యిచ్చోటికిన్
జవసత్త్వమ్ములు వెచ్చఁ బెట్టుకొని రాఁ జన్నే! వృథావాంకృతి
స్థవిరుల్ పంచినపత్రికల్ గని యథార్థం బంచు నూహించుచున్. ౬౮

మ॥ అదిగా కారక వ్యాఘ్రముం గడుపులా గంతంత మిట్టిక్క నై
ష్ఠ్యదికి నెన్నమ్మది దక్క మీనములపై మాత్సర్యమున్ గ్రక్క సా

గద యంచున్ దల గ్రుక్కి పాలుకవులన్ గన్గొంచు జనన్ రాదోయే
మిది! మీపూనిక యుండు డిందె!' నని పేర్మిన్! బల్కెఁ గాఁ గూడదే ౧౯

చ॥ అడిగెద నేను మీ; మ్మ్రొకుగుఁ డట్టులె మమ్మును మీ, రటన్న వె
న్నడమి యదెట్టిదో? కపటపద్ధతు లుద్ధతు లెట్టివో కదా! యా
గడబిడ లేమి యయ్యెనొకొ? నా లటు ద్రవ్వట నేఁడ కేగెనో!
కుడుపులు ద్రొక్కి మీసమును మట్టున దాపడు లేద దాఁగెనో. ౨౦

ఉ॥ "మీసము,, లంచు మీసములమీఁదికిఁ బోవుటె కాక వారియా
